ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 339, పేజీలు : 10+4 వెల : 8.00

'ఈశాన్య' ఎన్నికల బరిలో బిఆర్ఎస్
పాతబస్తీలో ఆరు చోట్ల సిబిఐ సోదాలు
2వ

## ఇంకా కుంగిపోతున్న జోషిమఠ్!



### 600 కుటుంబాల్ని తరలిస్తున్న చాపర్లు

**డెహ్రాడూన్, జనవరి 7:** ఉత్తరాఖండ్‌లో హిమాలయ పర్వ సానువుల్లో ఉన్న జోషిమఠ్ ప్రాంతం కుంగిపోతోంది. భూమిలో చోటు చేసుకుంటున్న ఆకస్మిక పరిణామాలతో జోషిమఠ్ కొన్ని రోజులుగా కుంగుతోంది. దీంతో అక్కడి ఇళ్ల బీటలు వారుతున్నాయి. ఇవి మరింత కుంగిపోయి ఇళ్లు కూరుకుపోయే జనం మృత్యువాత పడే ప్రమాదం పొంచిఉంది. దీంతో ఉత్తరాఖండ్‌ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడుసమీక్షిస్తోంది. సిఎం పుష్కర్ థామీ శనివారం ≫2

## 25 దేశాల్లో కరోనా ఎక్స్‌బిబి వేరియంట్



**న్యూఢిల్లీ, జనవరి 7:** కరోనా ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్ బిబి.1.5కేసులు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఈ వేరియంట్ ఇప్పటికే 25 దేశాలకుపైగా విస్తరించిందని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితిని తాము నిశితంగా పరిశీలిస్తున్నామని, దీన్ని ముప్పుగురించి తెలుసుకొని పూర్తివివరాలు వెల్లడిస్తామని చెప్పింది. ఎక్స్ బిబి.1.5 వేరియంట్ ప్రపంచానికి కొత్త ముప్పుగా పరిణమించింది. అత్యంత ప్రమాదకరమైన ఈ వేరియంట్ శరవేగంగా విస్తరిస్తోంది. అమెరికాలో గత యేడాది డిసెంబర్‌లో ఈ వేరియంట్‌వల్లే అత్యధికకేసులు వెలుగుచూశాయి. ఇప్పుడు ప్రపంచంలోని ఇతర ≫2

## అన్ని ప్రవేశ పరీక్షలకు కొత్త కన్వీనర్లు




### ఎంసెట్ కన్వీనర్‌గా డీన్ కుమార్

### ఇద్దరు మహిళా ప్రొఫెసర్లకూ బాధ్యతలు

### ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ ఎంసెట్-2023 కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి డీన్ కుమార్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి నిర్ణయం తీసుకున్నారు. ఎంసెట్ కన్వీనర్‌తోపాటు దాదాపు రాష్ట్రంలోని వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే అన్ని ప్రవేశ పరీక్షల కన్వీనర్లను ఈ ఏడాది కొత్త వారిని నియామించారు. ఇద్దరు మహిళా ప్రొఫెసర్లకు రెండు సెట్స్‌ను నిర్వహించే బాధ్యతను కూడా అప్పగించారు. జేఎన్‌టీయూకి రెండు సెట్స్ నిర్వహణను, ఉస్మానియా యూనివర్సిటీకి రెండు సెట్స్ నిర్వహణనకు అప్పగించగా.. కాకతీయ యూనివర్సిటీకి, మహాత్మాగాంధీ యూనివర్సిటీకి, శాతవాహన యూనివర్సిటీకి ఒక్కో సెట్ నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. వివిధ సెట్స్‌కు సంబంధించిన కన్వీనర్లను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శనివారం ప్రకటించారు. సెట్స్‌కు సంబంధించిన పరీక్ష తేదిలు, నోటిఫికేషన్ తేదిల షెడ్యూల్స్‌ను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అందరికీ కొత్తగా బాధ్యతలు ఇచ్చిన నేపథ్యంలో అందరూ కూడా జాగ్రత్తగా వారి బాధ్యతలను నిర్వర్తించేలా చూడాలని లింబాద్రి కొతన కన్వీనర్లకు సూచించారు. ఎంసెట్‌పరీక్షతోపాటు ఇతర ప్రవేశ పరీక్షలను మే నెలలోనే పూర్తి చేయాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. టీసీఎస్ వారితేదిలను బట్టి ఏవైనా జూన్‌లో నిర్వహించే అవకాశం రావచ్చని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. కానీ ప్రవేశపరీక్షలను అన్నింటినీ మేనెలలోనే పూర్తిచేయాలనే ఆలోచనలో ఉన్నత విద్యామండలి ఉన్నట్టుతెలుస్తోంది. ఎక్కువ మంది విద్యార్థులు ఎంసెట్‌కు దరఖాస్తు చేసుకుంటుండగా.. ఆ తరువాత స్థానంలో ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్ పరీక్షలు ఉంటున్నాయి. ≫2



## తెలంగాణకు మరో కేంద్ర మంత్రి పదవి?

### పరిశీలనలో బండి సంజయ్, అర్వింద్ పేర్లు

### జోరుగా సాగుతున్న సామాజిక సమీకరణాలు

**19న హైదరాబాద్‌లో వందేభారత్ రైలు ప్రారంభించనున్న ప్రధాని**

**700 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన**

**రాజధానిలో మోదీ బహిరంగ సభ!**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 7:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న వందే భారత్ రైలు పరుగులు పెట్టడానికి సిద్ధమైంది. వందే భారత్ రైలును ప్రారంభించడానికి ఈనెల 19న ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్‌కు రానున్నారని సమాచారం. కాజీపేట మీదుగా సికింద్రాబాద్ నుంచి విజయవాడకు ఈ వందే భారత్ రైలు నడవనుంది. వీటితో పాటు సికింద్రాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోడీ శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అయితే మోడీ పర్యటనపై పిఎంఒ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. హై టెక్నాలజీ హంగులతో వచ్చిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను దశలవారీగా అన్ని జోన్లలో ప్రవేశపెడుతున్నారు. వందే భారత్ రైలు గంటకు 160 కి.మీ.వేగంతో వెళ్లగలదు. ఈ రైలు ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి విజయవాడ వెళ్లేందుకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి కాజీపేట మీదుగా కాగా, రెండోడి నల్లగొండ మార్గం ద్వారా వెళ్లాల్సి ఉంటుంది. దీంతో పాటు మరికొన్ని ప్రాజెక్టులకూ ప్రధాని శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఎనిర్వహించేందుకు వీలుగా రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది. కాజీపేటలో నిర్మించ తలపెట్టిన పీరియాడికల్ ఓవర్ హాలింగ్ వ్యాగన్ వర్క్‌షాప్ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ పనులను రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ కొద్దిరోజుల క్రితమే ఖరారు చేసింది. ఈ పనులకు ప్రధాని మోడీ శంఖుస్థాపన చేసే అవకాశం ఉంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు సంబంధించిన రూ.700 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు ఇటీవలే ఖరారయ్యాయి. ఈ పనులు ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభించేలా రైల్వే శాఖ ఆలోచన చేస్తుంది. సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ రెండో లైన్ పనులు పూర్తియినందున ప్రధాని మోడీ ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే అవకాశం ఉంది. వందే భారత్ రైలుతో పాటు ఈ మూడు పనులకూ రైల్వే శాఖ శ్రీకారం చుట్టే అవకాశం ఉంది. వీటి ప్రారంభం తర్వాత మోడీ బహిరంగ సభ కూడా ఉంటుందని బిజెపి ≫2



# కూకట్‌పల్లిలో కూలిన నిర్మాణంలో ఉన్న భవనం

**ప్రమాదంలో ఇద్దరు కూలీల మృతి**

**శ్లాబ్ వేస్తున్న సమయంలో కూలిన 4వ అంతస్తు**

**రెండంతస్తులకే ప్రభుత్వ అనుమతులు**

**అక్రమ కట్టడాలపై విజిలెన్స్ నజర్ నిల్**



శనివారం కూకట్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న భవనం పై కప్పు కూలిన దృశ్యం

**హైదరాబాద్ (మూసాపేట), జనవరి 7, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి సర్కిల్ పరిధి లోని కూకట్‌పల్లి గ్రామంలో ఒక నిర్మాణంలో ఉన్న 5 ఫ్లోర్ల భవనం కూలి, ఇద్దరు భవన నిర్మాణ కూలీలు మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కూకట్‌పల్లి ప్రధాన రహదారి ప్రక్కనే బిజెపి పార్టీ ఆఫీసుకు కూతవేటు దూరంలో శుక్రవారం మధ్యాహ్నం దాదాపు 3 గంటల సమయంలో ప్రమాద సంఘటన జరిగింది. విషయం జరిగిన వెంటనే స్థానిక కూకట్‌పల్లి పోలీసులు, జిహెచ్ఎంసి డిఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని కూలిన శిథిలాలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. కూలిన బిల్డింగ్ ఒక ఇరుకు గల్లీలో ఉండడం వలన సహాయక చర్యలు చేపట్టడం కష్టంగా మారింది. 2 ఫ్లోర్ల పర్మిషన్ గల 2 అక్రమ భారీ కట్టడాలు ఇరుకు సందులో కనీస నిభంధనలు పాటించకుండా తక్కువ ఎం.ఎం. గల స్టీల్‌రాడ్‌లు ఉపయోగించి 5 ఫ్లోర్లు వేయడానికి ప్రయత్నించడం వలన సంఘటన జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు. శక్తికి మించిన బరువు ఆపలేకపోవడంతో 4వ ఫ్లోర్లు నిర్మాణం కూలి 3వ ఫ్లోర్‌పైన పడడంతో దానికింద పనులు చేస్తున్న ఇద్దరు కూలీలు దయ శంకర్(24), ఆనంద్ అనే వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందడంతో స్థానికులు విషాదంలో మునిగిపోయారు. జిహెచ్ఎంసిలో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే నిభంధనలు గుర్తొచ్చే అధికారులు రేపు, ఎల్లుండి నిర్మాణంలో కూలిన భవనానికి సంబంధించి పూర్తి విచారణ జరిపి అదనపు ఫ్లోర్లను కూల్చి, ఒకరిద్దరు అధికారులను సస్పెండ్ చేయడం గతం నుంచి జరుగుతున్న తంతేనని, కొత్తగా వచ్చే మార్పు ఏమి ఉండదని స్థానికులు టౌన్ అధికారులను విమర్శిస్తున్నారు.

**హాస్టళ్ళ కోసం అక్రమ కట్టడాలు..**

కూకట్‌పల్లిలో ప్రస్తుతం కూలిన అక్రమ కట్టడం పరిశీలిస్తే హాస్టల్ కోసం నిర్మిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా కెపిహెచ్‌బి, కూకట్‌పల్లి ఏరియాలలో హాస్టళ్ళకు ఎక్కువ గిరాకీ ఉండడంతో ఇలాంటి అక్రమ కట్టడాలు వందల సంఖ్యలో జరుగుతున్నట్లు కనిపిస్తున్నాయి. అలాంటి ఉద్దేశ్యంతోనే ఈ అక్రమ కట్టడం లక్ష్మీరావు అనే వ్యక్తి 5 ఫ్లోర్లు ఆపడానికి ఉపయోగించే స్టీల్‌రాడ్ నిర్మాణానికి ఉపయోగించకుండా రెండు ఫ్లోర్లు ఆపడానికి ఉపయోగించే స్టీల్‌రాడ్‌నే వాడి నిర్మాణం చేపట్టినట్లు కనబడుతుంది. ఈ కట్టడాలన్నీ హాస్టళ్ల కోసమే నిభంధనలు పాటించకుండా అధికారులకు కావలసింది ఇచ్చుకుని నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ వీళ్ళపై చర్యలు తీసుకునే ఉన్నతాధికారులు కానీ ఉన్నతాధికారులపై చర్యలు చేపట్టే విజిలెన్స్ అధికారులు కూడా వాటి కోసమే కక్కుర్తిపడడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకురావడానికి కారణంగా మారుతున్నాయి. ఇదే నిర్మాణం పూర్తయి హాస్టల్‌కు ఇచ్చిన తరువాత జరిగి ఉంటే భారీ ప్రమాదమే జరిగి ఉండేదని ప్రజలు భయాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

**టౌన్ ప్లానింగ్ చట్టాలన్ని లంచాల కోసమే..?**

వాస్తవంగా కొత్తగా వచ్చిన జిహెచ్ఎంసి టిఎస్ బిపాస్ చట్టం ప్రకారం అక్రమ నిర్మాణం జరిగినప్పుడు నోటీసు ఇచ్చిన రెండు వారాలలోపు కట్టడాన్ని కూల్చి, కూల్చిన ఖర్చులు యజమాని నుంచి వసూలు చేయాలి. కూల్చివేయలేని పక్షంలో అక్రమ కట్టడాన్ని సీజ్ చేసి నిర్మాణ 25 రేట్లు పెనాల్టీగా విధించాలి. కానీ వాస్తవంగా చట్ట ప్రకారం ఒక్క కట్టడం కూడా నిర్మాణం జరగకపోగా టౌన్ ప్లానింగ్‌లో చైన్‌మెన్ నుంచి జోనల్ కమీషనర్ దాకా రాజకీయనాయకులలో వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే దాకా వ్యవహారం అంతా అక్రమ కట్టడాల చుట్టే తిరుగుతున్న పక్షంలో ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి తప్ప పూర్తి స్థాయిలో అరికట్టలేరని ఒక్క కట్టడాన్ని నిభంధనల మేరకు జరిగితే తప్పకుండా బిల్డింగ్ కట్టడానికి వెనకాడతారని ప్రజలవాదనగా వినిపిస్తుంది.

## హార్యానా హోంమంత్రి కాన్వాయ్‌కి ప్రమాదం

**చండీగఢ్, జనవరి 7:** హార్యానా హోంమంత్రి అనిల్ విజ్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. శనివారంఆయన కాన్వాయ్‌కుండ్లి..మనేసర్..పాల్వాల్(కెఎంపి) ఎక్స్ ప్రెస్ వేపై గురుగాం వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. వెనక నుంచి వచ్చిన ఓ లారీ మంత్రి కాన్వాయ్‌లోని హైసెక్యూర్టీ సిబ్బంది ఉన్న వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దాంతో ఆ వాహనం ముందు వరుసలో పది అడుగుల దూరం నుంచి వెళ్తున్న అనిల్ విజ్‌కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదం నుంచి తాము సురక్షితంగా బయటపడ్డామని అనిల్‌విజ్ తెలిపారు. అయితే, వాహనాలు మాత్రం తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:07/01/23

| DAY - SINGAM SERIES Dr No:168 | DAY - KUIL SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.100000/- 255483 | 1st Prize Rs.100000/- 736548 |
| 2nd Prize Rs.7000/- 81392 | 2nd Prize Rs.7000/- 87333 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01889 08215 08689 14370 17402 | 39016 39429 39703 39905 44291 |
| 26372 45239 60136 63321 93269 | 51588 54338 62865 70749 98594 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2645 3334 3991 7064 7256 7656 7819 | 0377 0597 2131 2713 3036 3641 3702 |
| 8847 8923 9303 | 5445 5845 8827 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1404 1614 1658 3402 3908 4985 6030 | 0322 1259 3192 3443 3540 3903 4564 |
| 8269 8329 9125 | 7775 9640 9792 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1347 2776 5635 7086 8560 9401 | 0082 1117 2320 3630 5460 7250 9205 |
| 0043 1441 2793 5773 7140 8661 9436 | 0186 1150 2370 3797 5723 7268 9223 |
| 0073 1540 2826 5818 7315 8688 9467 | 0297 1211 2384 3923 5736 7392 9268 |
| 0118 1541 3133 5833 7509 8750 9504 | 0314 1444 2627 4322 5808 7531 9293 |
| 0140 1665 3711 5871 7564 8822 9564 | 0433 1513 2653 4352 6003 7733 9361 |
| 0148 1959 3785 6221 7582 8850 9610 | 0538 1660 2721 4383 6023 7869 9519 |
| 0184 2200 4040 6321 7882 8917 9671 | 0634 1842 2849 4669 6081 8071 9583 |
| 0190 2243 4086 6363 8005 8918 9739 | 0638 1904 2896 4777 6249 8304 9808 |
| 0325 2385 4405 6427 8246 8958 9934 | 0644 1918 2969 4836 6390 8355 9811 |
| 0472 2388 4453 6538 8247 8980 9998 | 0699 1923 3052 4901 6539 8503 9938 |
| 0680 2431 4686 6586 8314 9152 | 0700 2095 3269 4906 6574 8613 |
| 0992 2462 4914 6623 8408 9227 | 0878 2180 3339 4947 6856 8648 |
| 1016 2666 5177 6854 8433 9235 | 0996 2212 3470 5240 7011 8854 |
| 1030 2685 5280 7000 8519 9389 | 1020 2252 3475 5313 7082 9110 |
| 1303 2691 5554 7050 8526 9392 | 1089 2303 3606 5411 7185 9134 |

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:07/01/23

| DAY - ROSA SERIES Dr No:168 | DAY - DEER SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.100000/- 562164 | 1st Prize Rs.100000/- 724692 |
| 2nd Prize Rs.7000/- 33246 | 2nd Prize Rs.7000/- 20956 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21019 43306 47529 54620 61028 | 43588 57439 61305 62796 63168 |
| 67982 75252 78258 84041 97893 | 69004 70613 74619 88575 91636 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0819 2124 2238 2331 4516 5954 5987 | 1687 1987 3315 4429 4917 5044 5961 |
| 6858 9004 9305 | 6560 6607 7780 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0700 2491 3210 3826 4564 4832 5172 | 1640 1842 3408 6194 6360 6375 6551 |
| 5417 6181 8735 | 7409 9001 9594 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1116 2802 4618 5947 7434 8944 | 0013 1656 2788 4443 6868 8295 9276 |
| 0020 1240 3117 4738 6018 7508 8994 | 0249 1668 2854 4608 6963 8363 9292 |
| 0033 1317 3533 4793 6053 7650 9021 | 0276 1859 2990 4954 6996 8386 9320 |
| 0082 1383 3576 4894 6108 7704 9401 | 0282 1875 3077 5233 7093 8416 9441 |
| 0142 1781 3621 4996 6351 7759 9428 | 0293 1907 3157 5361 7187 8421 9468 |
| 0170 1929 3710 5107 6705 7778 9637 | 0333 2158 3160 5439 7450 8456 9476 |
| 0221 1972 3917 5210 6735 8038 9739 | 0620 2173 3210 5586 7521 8617 9498 |
| 0343 2118 3956 5267 6781 8088 9878 | 0636 2279 3397 5632 7617 8704 9799 |
| 0393 2274 4081 5284 6919 8120 9939 | 0923 2299 3495 5683 7625 8761 9887 |
| 0507 2412 4165 5301 7020 8149 9947 | 0943 2394 3656 5791 7629 8832 9975 |
| 0587 2493 4168 5488 7175 8162 | 1082 2434 3837 6283 7723 8910 |
| 0673 2519 4251 5566 7260 8214 | 1229 2542 3838 6348 7864 8956 |
| 0968 2550 4279 5569 7302 8295 | 1401 2552 3971 6351 7869 8967 |
| 0990 2595 4346 5765 7396 8333 | 1413 2564 3980 6424 7900 9122 |
| 1023 2787 4370 5884 7405 8514 | 1434 2665 4163 6589 7975 9171 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:07/01/23

| DAY - THANGAM SERIES Dr No:168 | DAY - VAIRAM SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.100000/- 174446 | 1st Prize Rs.50000/- 469237 |
| 2nd Prize Rs.7000/- 53258 | 2nd Prize Rs.7000/- 22329 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00380 34152 39860 43578 69066 | 18039 22977 41660 50996 51985 |
| 76829 78261 82890 90984 94212 | 56783 70311 75414 90212 95974 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2839 2997 2999 3716 3759 4893 5825 | 2002 2990 4275 4652 4750 5651 8214 |
| 6089 7654 9586 | 8861 9355 9903 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1893 3865 4323 7057 7369 7844 7921 | 0785 1982 2365 2639 5377 5731 6206 |
| 9460 9773 9852 | 6631 9234 9672 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1770 3364 4428 6213 7669 8741 | 0194 2055 3767 4731 5767 7146 8957 |
| 0237 2061 3374 4501 6386 7732 8791 | 0203 2214 3768 4769 5786 7191 8996 |
| 0253 2362 3503 4804 6488 7798 8829 | 0264 2284 3817 4814 5973 7243 9052 |
| 0385 2419 3508 4811 6557 7882 8853 | 0934 2498 3859 4863 6118 7363 9060 |
| 0470 2430 3546 4848 6617 7929 9114 | 1183 2751 3885 4868 6149 7509 9072 |
| 0512 2555 3621 4886 6811 7982 9724 | 1195 2844 4074 4912 6202 7602 9322 |
| 0645 2680 3622 5024 6937 8106 9818 | 1275 3034 4173 4913 6226 7675 9431 |
| 0674 2721 3637 5111 6960 8140 9846 | 1429 3163 4219 4914 6403 7777 9624 |
| 0748 2732 3638 5123 7175 8323 9881 | 1532 3230 4328 5056 6544 7782 9750 |
| 0918 2863 3719 5154 7219 8344 9983 | 1646 3285 4337 5060 6671 7807 9956 |
| 0925 2968 3733 5381 7235 8409 | 1698 3293 4408 5179 6734 7925 |
| 1136 2989 3823 5484 7395 8414 | 1833 3401 4542 5262 6847 8082 |
| 1495 3074 4006 5665 7507 8444 | 1908 3580 4563 5348 7030 8138 |
| 1607 3268 4168 5789 7621 8475 | 1915 3587 4649 5467 7042 8669 |
| 1655 3319 4275 5846 7626 8679 | 1928 3747 4658 5565 7112 8800 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:07/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:168 | DAY - MANI SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.50000/- 635942 | 1st Prize Rs.50000/- 984195 |
| 2nd Prize Rs.7000/- 34509 | 2nd Prize Rs.7000/- 02155 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01688 08774 10521 22670 29968 | 01750 10459 19101 25460 35167 |
| 36826 51526 62563 83851 84309 | 52837 66277 76071 78226 93367 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0575 0902 3370 4652 6217 6711 8143 | 0436 1519 2221 3162 3802 4534 5516 |
| 9040 9702 9971 | 7569 8391 9933 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0071 0617 1696 2025 5204 5374 6570 | 3750 3861 4636 5452 5962 6030 6722 |
| 6782 7366 8075 | 7304 7424 9083 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1690 3260 4540 5783 7158 8983 | 0019 1599 3752 5257 6552 7566 9309 |
| 0186 1743 3288 4585 6088 7214 9124 | 0164 1882 3780 5360 6654 7590 9461 |
| 0305 1875 3301 4748 6125 7364 9185 | 0226 2064 4042 5508 6726 7663 9480 |
| 0370 1969 3413 4749 6186 7404 9306 | 0337 2141 4056 5551 6957 7664 9534 |
| 0406 2089 3659 4819 6207 7551 9412 | 0580 2563 4153 5743 6964 7852 9609 |
| 0518 2126 3697 4869 6360 7639 9479 | 0621 2580 4183 5745 7009 8258 9728 |
| 0587 2406 3858 4902 6657 8133 9749 | 0701 2875 4288 5887 7023 8275 9737 |
| 0789 2414 3859 4917 6718 8249 9774 | 0731 2977 4305 5924 7054 8570 9847 |
| 0831 2701 3909 5158 6739 8284 9914 | 0753 3161 4510 6062 7086 8692 9860 |
| 1052 2735 3946 5245 6813 8387 9915 | 0805 3182 4589 6065 7152 8749 9882 |
| 1132 2956 4058 5362 6840 8448 | 0950 3218 4599 6146 7203 8793 |
| 1304 2980 4106 5504 6903 8454 | 1155 3362 4992 6239 7257 8905 |
| 1486 3026 4314 5541 6967 8665 | 1173 3505 5164 6253 7375 9012 |
| 1540 3066 4428 5653 7039 8784 | 1301 3535 5197 6450 7470 9063 |
| 1615 3173 4502 5776 7083 8786 | 1514 3592 5241 6527 7511 9146 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:07/01/23

| DAY - KUMARAN SERIES Dr No:168 | DAY - VISHNU SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.50000/- 867933 | 1st Prize Rs.50000/- 946732 |
| 2nd Prize Rs.7000/- 52131 | 2nd Prize Rs.7000/- 63801 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13869 21039 36984 37115 55355 | 02285 05458 19170 28733 56256 |
| 84284 86699 89975 91990 91998 | 58875 71972 80340 82351 87843 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1154 2744 3960 4177 5170 6822 7088 | 0104 0865 1881 2553 2745 4173 4987 |
| 7588 7660 8693 | 5579 8173 8568 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0225 2069 3367 4624 5054 5617 5944 | 1968 3634 3712 3979 4229 5851 5938 |
| 8313 8395 8676 | 8945 9625 9996 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1881 3372 4640 5638 6820 9275 | 0038 0937 2475 3964 5669 7096 8943 |
| 0145 1915 3435 4642 5759 6991 9305 | 0166 1033 2492 4066 5752 7162 9093 |
| 0182 2331 3554 4646 5839 7024 9325 | 0255 1120 2696 4078 5884 7749 9125 |
| 0184 2336 3572 4700 5841 7026 9485 | 0262 1167 2755 4294 6059 7756 9295 |
| 0229 2415 3573 4757 5859 7239 9509 | 0304 1212 2800 4409 6079 8061 9315 |
| 0416 2437 3839 4937 6116 7252 9722 | 0386 1242 2835 4483 6109 8094 9411 |
| 0798 2496 3905 4966 6244 7400 9737 | 0390 1439 3007 4696 6131 8166 9707 |
| 0857 2561 3922 5110 6317 7618 9819 | 0463 1440 3129 4896 6138 8208 9834 |
| 0902 2598 4034 5227 6322 7686 9895 | 0480 1555 3148 5129 6153 8216 9913 |
| 0951 2803 4086 5241 6436 8155 9990 | 0581 1767 3281 5175 6298 8374 9954 |
| 1101 2824 4123 5374 6539 8705 | 0815 1774 3412 5422 6573 8435 |
| 1156 2880 4213 5440 6540 8820 | 0866 1900 3441 5454 6702 8506 |
| 1169 3148 4228 5459 6617 8985 | 0889 2193 3797 5511 6760 8797 |
| 1244 3165 4435 5548 6793 9100 | 0901 2334 3906 5629 6796 8886 |
| 1692 3201 4493 5589 6802 9221 | 0918 2407 3953 5634 7017 8898 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:07/01/23

| SWARNALAXMI SERIES Dr No:168 | DAY - LION SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.50000/- 262820 | 1st Prize Rs.50000/- 126754 |
| 2nd Prize Rs.7000/- 73812 | 2nd Prize Rs.7000/- 61185 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16329 27124 38129 38216 49231 | 15572 26305 37340 48467 59742 |
| 51418 62313 73529 84719 95102 | 61858 72830 83400 94146 94777 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1259 1322 4498 4502 5478 6324 6895 | 0259 1345 1808 2910 3787 8119 8347 |
| 7260 7818 8909 | 8881 8920 9304 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0867 0936 1844 2026 5390 6063 6103 | 1142 1641 1944 2235 4659 5640 6902 |
| 7419 9511 9750 | 7793 8116 9203 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1498 2752 4235 6046 7834 9177 | 0058 1806 3024 4046 6497 7732 9295 |
| 0062 1604 2843 4322 6145 7861 9193 | 0132 1964 3042 4123 6708 7794 9341 |
| 0284 1660 3145 4431 6292 8008 9222 | 0208 1998 3048 4196 6775 7827 9362 |
| 0335 1724 3161 4463 6422 8033 9329 | 0240 2038 3285 4485 6794 7834 9439 |
| 0347 1853 3209 4625 6460 8091 9479 | 0486 2068 3318 4664 6844 7875 9522 |
| 0547 1944 3491 4688 6476 8292 9534 | 0655 2143 3387 4749 6944 7946 9677 |
| 0896 2060 3508 4692 6553 8308 9550 | 0670 2272 3402 4901 6975 8235 9772 |
| 0899 2195 3670 4737 6605 8427 9763 | 0694 2428 3571 4903 7017 8315 9889 |
| 0963 2218 3695 4961 6620 8489 9944 | 0714 2457 3622 4916 7402 8351 9906 |
| 1139 2335 3753 4973 6788 8611 9982 | 0800 2477 3672 4977 7405 8391 9995 |
| 1245 2358 3800 5261 6917 8713 | 1017 2484 3759 5042 7495 8452 |
| 1279 2424 3815 5454 7403 8717 | 1135 2530 3767 5473 7500 8512 |
| 1348 2500 3823 5819 7437 8740 | 1219 2670 3803 5867 7509 8739 |
| 1357 2505 4027 5860 7528 8993 | 1564 2690 3944 6447 7511 9002 |
| 1367 2706 4136 5992 7609 9033 | 1565 3002 3948 6463 7585 9086 |

# తెలంగాణకు మరో కేంద్ర మంత్రి పదవి

>> నేతలు భావిస్తున్నారు. సభకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా, త్వరలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ జరగబోతుంది. సంక్రాంతి తర్వాత ప్రధాని నరేంద్రమోదీ ఎలక్షన్ కేబినెట్ సిద్ధం అవుతోంది. అందులో తెలంగాణ నుంచి మరొకరికి ఛాన్స్ దక్కుతుందని, ఇప్పుడున్న కిషన్‌రెడ్డికి తోడు మరొకరు రాబోతున్నట్లుగా బిజెపి వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. తెలంగాణలో బిజెపి ఎంపీలు నలుగురు ఉన్నారు. కిషన్‌రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రి అయ్యారు. మిగిలిన వారిలో ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌లు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు కాగా, మరో ఎంపీ సోయం బాపురావు ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారు. ఇందులో బండి సంజయ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టబెట్టారు. బిజెపిలో జోడు పదవులు ఉండవు కాబట్టి ఆయనకు మంత్రి పదవి ఇస్తారా? లేక అధ్యక్ష పదవిని బలమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఈటలకు అప్పజెప్తారా? అన్నది చర్చనీయాంశమైంది. తెలంగాణలో బిఆర్ఎస్,కాంగ్రెస్‌లకు ఓ వర్గం మద్దతు ఉందన్న ప్రచారం ఉన్న నేపథ్యంలో.... మున్నూరుకాపు వర్గాన్ని పూర్తిగా తమ వైపు తిప్పుకునేందుకు బండి సంజయ్‌ను అధ్యక్షుడిగానే ఉంచి ఎంపీ అరవింద్‌కు అవకాశం ఇస్తారా అన్న చర్చ సాగుతోంది. పైగా ఇదే వర్గం నుంచి యూపీ కోటాలో ఎన్నికైన ఎంపీ(రాజ్యసభ) డాక్టర్ లక్ష్మణ్ కూడా ఉన్నారు. ఆయనకు ఆ ఛాన్స్ ఇచ్చింది తెలంగాణ కోటా కింద అన్న చర్చ కూడా అప్పట్లో జోరుగా సాగింది. తెలంగాణలో రాజకీయ చైతన్యం ఎక్కువ.... సెంటిమెంట్ రాజకీయాల కారణంగా తెలంగాణ రాజకీయాలు కులాల చుట్టూ తిరగవు,కానీ ఇప్పుడు సెంటిమెంట్‌కు విరుగుడుగా కుల రాజకీయాలు ప్రవేశించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఉద్యమ పార్టీగా అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ అయినా, ప్రతిపక్షంలో ఉన్న ఇతర పార్టీలైనా కులాలను పరిగణలోకి తీసుకుంటున్నాయి.ఇప్పుడు ఎన్నికల ఏడాది కావడంతో బిజెపి కూడా అధికారం కోసం లెక్కలు కడుతూ కొత్త వ్యూహాలు సిద్ధం చేసుకుంటోంది. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గంలో ఒకరికి తెలంగాణ కోటా కింద ఛాన్స్ ఇచ్చేందుకు ఆ పార్టీ అధిష్ఠానం సిద్ధమైందని తెలుస్తోంది.

# 'ఈశాన్య' ఎన్నికల బరిలో బిఆర్ఎస్

**త్వరలో నాగాలాండ్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి7:** బిఆర్ఎస్ పార్టీ త్వరలో నాగాలాండ్‌లో కాలుమోపనుంది. ఈ మేరకు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కదలికలు పెను మార్పులు చేసుకుంటున్నాయి. ప్రధానంగా ఆ రాష్ట్రానికి చెందిన ఎన్‌సిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే వై.సులంతుంగ్ హెచ్ లోథా బిఆర్ఎస్ పార్టీని విస్తరించ చేసేందుకు తీవ్ర ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర సాంఘీక,సంక్షేమ శాఖ కొప్పుల ఈశ్వర్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలకు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తోందని మంత్రి కొప్పులకు లోథా వివరించారు. ఈ నేపథ్యంలో అనేక రాష్ట్రాల్లో బిఆర్ఎస్‌లో చేరేందుకు వివిధ పార్టీలకు చెందిన నేతలు తీవ్ర స్థాయిలో ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. నాగాలాండ్ ప్రజల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ పట్ల పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రంలో బిఆర్ఎస్ స్థాపనపై మంత్రి కొప్పులతో లోథా చర్చించినట్లుగా తెలుస్తోంది. వచ్చే నెలలో నాగాలాండ్‌లో జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు పలువురు నేతలు సిద్ధంగా ఉన్నారని మంత్రి కొప్పులకు వివరించారు. కాగా, ఇదే విషయమై బిఆర్ఎస్ అధినేత, సిఎం కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావుతో సమగ్రంగా చర్చిద్దామని ఆయనకు కొప్పుల సూచించారు. త్వరలోనే కెసిఆర్ అపాయింట్ మెంట్‌ను కోరనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీనికి కెసిఆర్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే బిఆర్ఎస్ పక్షాన పోటీ చేస్తున్న తొలి రాష్ట్రంగా నాగాలాండ్ కానుంది. కాగా, లోథా 1980-81 మధ్య కాలంలో కోహిమా స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా కొనసాగారు.తర్వాత ఆల్‌నాగాలాండ్ కాలేజ్ స్టూడెంట్ యూనియన్ వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్నారు. తర్వాత డెమొక్రటిక్ లేబర్ పార్టీ స్థాపించి 1993 సాధారణ ఎన్నికల్లో సానిస్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో ఇమడలేక మహారాష్ట్ర మాజీ సిఎం శరద్ పవార్ స్థాపించిన ఎన్‌సీపీ పార్టీలో చేరారు. ప్రస్తుతం నాగాలాండ్ ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్ష బాధ్యతలతో పాటు నేషనల్ కిసాన్ సెల్ వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

# పాక్‌లో విద్యుత్ సంక్షోభం

**ఇస్లామాబాద్, జనవరి 7:** పాకిస్థాన్‌నిపుడు కరెంట్ కష్టాలు వెంటాడుతున్నాయి. విద్యుత్‌ను ఆదా చేయడం కోసం పాక్ ప్రభుత్వం త్వరగా నిద్రపోవాలి, త్వరగా మేల్కొనాల్లి అనే విధానాన్ని తమ దేశ ప్రజలకు సూచించింది. అందుకు అనుగుణంగానే విద్యుత్ వాడకంపై తీవ్ర ఆంక్షలు విధించింది. సహజంగా లభించే సూర్యరశ్మిపై ఆధారపడి జీవనం సాగించాలని ప్రజలకు సూచిస్తోంది. మంత్రివర్గ సమావేశాల్లోనూ కరెంట్ బల్బు వెలిగించుకోలేని దుస్థితికి ఆ దేశం చేరుకున్నదంటే పరిస్థితిని ఊహించుకోవాల్సిందే.
మార్కెట్లను రాత్రి 8..30 వరకెల్లా, వెడ్డింగ్ హాల్స్‌ను రాత్రి 10 గంటల వరకెల్లా మూసేయ్యాలని పాక్ ప్రభుత్వం ఇటీవలే ఆ దేశ ప్రజలను ఆదేశించింది. ఇలా చేయడం వల్ల రూ.6000 కోట్లు ఆదా అవుతుందని తెలిపింది. అంతేకాదు, ఇన్‌క్యాండెసెంట్ బల్బుల వాడకం వల్ల విద్యుత్ అధికంగా ఖర్చవుతుందని భావించిన ప్రభుత్వం.. వాటి తయారీని ఫిబ్రవరి 1 నుంచి, ఇన్ ఎఫిషియెంట్ ఫ్యాన్ల ఉత్పత్తిని జులై నుంచి నిలిపివేయాలని ఆదేశించింది. దీంతో మరో రూ.2200 కోట్లు ఆదా అవుతుందని పేర్కొంది. తమ దేశ ప్రజలకు ఈ ఆదేశాలు జారీ చేసిన పాక్ రక్షణమంత్రి ఖవాజా అసిఫ్..తాము కూడా స్వీయ నిబంధనలు పాటిస్తున్నామని చెప్పారు. మంత్రివర్గ సమావేశాన్ని సూర్యుని వెలుగులో నిర్వహించామని, విద్యుత్ దీపాలను వెలిగించలేదని ఆయన పేర్కొన్నారు. రాత్రి 8 గంటలకెల్లా మార్కెట్లను మూసేసిన ప్రాంతాల్లో జనాభా పెరుగుదల తక్కువగా ఉన్నదంటూ సరదా కామెంట్లు కూడా చేశారు. ఓవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు స్వయంకృతాపరాధాలే పాక్‌ను ఆ దుస్థితికి నెట్టాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. 23 కోట్ల జనాభా ఉన్న ఆ దేశాన్నిపుడు నిత్యావసరాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ప్రధాన నగరాల్లో గోధుమ పిండి, చక్కెర, నెయ్యి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విదేశీ మారక నిల్వలు అడుగంటడంతో నిత్యావసరాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోలేని దుస్థితికి ఆ దేశం నెట్టబడింది.



శనివారం న్యూఢిల్లీలో డిజిటల్ ఇండియా అవార్డులను అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# రాష్ట్రంలో తాజా కేసులు 3

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి7:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 3 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,404పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4704 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,03,355మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,239మంది కోలుకోగా (99.50శాతం)శనివారం 11మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 54కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఇద్దరికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## అన్ని ప్రవేశ పరీక్షలకు కొత్త కన్వీనర్లు

>> ఎంసెట్‌కు సుమారు 2 లక్షల వరకు దరఖాస్తు చేసుకుంటున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వారిలో ప్రొఫెసర్ ఏ రామకృష్ణ ఒక్కరు మాత్రమే గతంలోనూ ఎడ్‌సెట్ పరీక్ష కన్వీనర్‌గా కొనసాగారు. ఆయన కూడా జులైలో పదవీ విరమణ చేయనున్నారు. మిగిలిన వారిలో ఏ ఒక్కరు కూడా కన్వీనర్‌గా గానీ, కో కన్వీనర్‌గా గానీ పనిచేయలేదు. ఎంసెట్, ఐసెట్, లాసెట్, పీజీలాసెట్, ఈసెట్ అన్ని సెట్స్ కన్వీనర్లు కొత్తవారు. అయితే వారికి వారి సబ్జెక్టుల్లో ఎంతో అనుభవం ఉంది.

| సెట్ | యూనివర్సిటీ | కన్వీనర్ |
|---|---|---|
| ఎంసెట్ | జేఎన్‌టీయూ | ప్రొఫెసర్ బి డీన్‌కుమార్ |
| పీజీఈసెట్ | జేఎన్‌టీయూ | ప్రొఫెసర్ బి రవీంద్రారెడ్డి |
| ఐసెట్ | కాకతీయ | ప్రొఫెసర్ పి వరలక్ష్మి |
| ఈసెట్ | ఉస్మానియా | ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ |
| లాసెట్ | ఉస్మానియా | ప్రొఫెసర్ బి విజయలక్ష్మి |
| ఎడ్‌సెట్ | మహాత్మాగాంధీ | ప్రొఫెసర్ ఏ రామకృష్ణ |
| పీఈసెట్ | శాతవాహన | ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ |

## 25 దేశాల్లో కరోనా ఎక్స్‌బిబి వేరియంట్

>> దేశాల్లోనూ ఈ కేసులు నమోదవుతున్నాయి. మరోవైపు భారత్‌లో మాత్రం కరోనా వేరియంట్ల ప్రభావం కనిపించడం లేదు. గత 24 గంటల్లో కొత్తగా 24 కేసులు మాత్రమే నమోదయ్యాయి. కరోనా పాజిటివిటీ రూటు 0.01గా ఉంది. ప్రస్తుతం 2,509 యాక్టివ్ కేసులున్నాయి. రికవరీ రేటు 98.8 శాతంగా ఉంది.

## ఇంకా కుంగిపోతున్న జోషిమఠ్!

>> మరోసారి జోషిమఠ్‌లో తీసుకోవాల్సిన చర్యల్ని సమీక్షించారు. జోషిమఠ్‌లో ఇళ్లు కుంగిపోతున్న వ్యవహారం జాతీయస్థాయిలో కలకలం రేపుతున్న నేపథ్యంలో కేంద్రం కూడా అక్కడికి భూగర్భ పరిశోధన చేసేందుకు శాస్త్రవేత్తల్ని పంపింది. అలాగే జోషిమఠ్‌లో ఎలాంటి పరిస్థితిని అయినాఎదుర్కొనేందుకు వీలుగా ప్రభుత్వం చాపర్లను రెడీ చేసింది. 600 కుటుంబాల్ని అక్కడి నుంచి తరలించాలని సిఎంపుష్కర్ థామీఆదేశించారు. మిగిలిన కుటుంబాలను కూడా అక్కడి నుంచి తరలించేందుకు చాపర్లు ఎదురుచూస్తున్నాయి. జోషిమఠ్‌లో శుక్రవారం ఓ పురాతన దేవాలయం కూలిపోయింది. అలాగే పలు ఇళ్లు కూడా బీటలు వారాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వం తమను వెంటనే అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో 600 కుటుంబాలను వెంటనే తరలించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. మరోవైపు కేంద్రం పంపిన శాస్త్రవేత్తల బృందం అక్కడ భూగర్భ పరిస్థితులపై అధ్యయనం ప్రారంభించింది.

## వారం - వర్జ్యం

**8-1-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాషాఢ
విదియ పూర్తి: పుష్యమి తె.04-32
వర్జ్యం ఉ.10-46 ల 12-32
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. రోజంతా ఉత్సాహంగా గడుపుతారు. పర్యటనలు వాయిదా.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** శుభ వార్తలు వింటారు. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. వ్యాపారాల్లో ముఖ్యమైన పనులు పూర్తి.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**మకరం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**కుంభం:** స్త్రీలకు సమస్యలుంటాయి. అనుకూలంగా మొండి బకాయిలు వసూలు.

**మీనం:** చిరు వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## తెలంగాణకు గోల్డ్ ఐకాన్ అవార్డు

**-మంత్రి కెటిఆర్ హర్షం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7:** డిజిటల్ ఇండియా అవార్డుల్లో 2022లో రాష్ట్ర ప్రభుత్వం గోల్డ్ ఐకాన్ అవార్డు గెలుచుకుంది. డిజిటల్ ఇనిషియేటివ్స్ విభాగంలో ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ ఆఫ్ సాయిల్ ప్రాజెక్టుకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు కెటిఆర్ ట్విట్టర్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో... తెలంగాణఎప్పుడు ముందంజలో ఉంటుందని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. ఈ అవార్డును ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర అధికారులు అందుకున్నారు. రాష్ట్రంలో కృత్రిమ మేథా,క్లౌడ్ టెక్నాలజీల స్వీకరణ లో ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## పాతబస్తీలో ఆరు చోట్ల సిబిఐ సోదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7:** హైదరాబాద్ పాతబస్తీలో శనివారం ఆరుచోట్ల సిబిఐ అధికారులు తనిఖీలు చేశారు. ఓ ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీకి చెందినఆఫీసుల్లో సోదాలుజరిగాయి. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న సదరు సంస్థ తిరిగి చెల్లించలేదు,దీంతో బ్యాంకుల ఫిర్యాదు మేరకు సిబిఐ గతంలోనే కేసు నమోదు చేసింది.తాజాగా సదరు ఆటోమొబైల్ కంపెనీ కార్యకలాపాలపై దృష్టి సారించిన అధికారులు సోదాలునిర్వహించారు. ఆజంపురాలోని డాక్టర్ అంజుమ్ సుల్తానా ఇంట్లోనూ సిబిఐ తనిఖీలు జరిపింది. ఆమె భర్త ఆటోమొబైల్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. అధికారులు కంపెనీకి సంబంధించిన డాక్యుమెంట్లు,లావాదేవీలకు సంబంధించిన వివరాలను తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు.

## సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపిగా నారాయణ్‌నాయక్ బాధ్యతల స్వీకరణ



సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపిగా బాధ్యతలు చేబట్టిన నారాయణ్ నాయక్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాత వార్త:** సైబరాబాద్ ట్రాఫిక్ జాయిం ట్ పోలీసు కమిషనర్‌గా నియమితులైన నారాయణ్‌నాయక్ శని వారం బాధ్యతలు చేబట్టారు. గచ్చి బౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో ఆయన కొత్త బాధ్యతలు చేబట్టా రు. ఇప్పటివరకు సిఐడిలో ఉన్న నాయక్‌ను ఇటీవలే సర్కారు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీసు కమిషనర్‌గా నియమించడం తెలి సిందే. 2009 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన నాయక్ హైదరాబాద్ వాస్తవ్యుడు. కాగా బాధ్యతలు చేబట్టిన తరువాత సైబరాబాద్ కొత్వాల్ స్టీపెన్‌రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా సైబ రాబాద్ ట్రాఫిక్ జాయింట్‌సిపిగా నాయక్ బాధ్యతలు చేబట్టడంతో ఈ విభాగంలో ఇద్దరు అధికారులు చేరినట్లయ్యింది. ప్రస్తుతం ఇక్కడ డిసిపిగా శ్రీనివాసరావు ఉండగా ఆయనకు తోడుగా జాయింట్ సిపిగా నాయక్ చేరారు.

# రాష్ట్రంలో గూండాల దౌర్జన్యం.. దోపిడీ రాజ్యం!

- నాగం జనార్దన్‌రెడ్డి విమర్శ
- మార్కండేయ రిజర్వాయర్ వద్ద కాంగ్రెస్ నేతలపై బిఆర్‌ఎస్ నాయకుల దాడులు
- పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన గొడవ
- దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

**బిజినేపల్లి, జనవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎక్కడ చూసినా అధికార పార్టీ గూండాల దౌర్జన్యం, దోపిడీ రాజ్యం నడుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి నాగం జనార్దన్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని మమ్మాయిపల్లి శివారులో నిర్మించతలపెట్టిన మార్కండేయ రిజర్వాయర్ పనులను పరిశీలించేందుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం నాగం జనార్దన్‌రెడ్డి వెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆరు నెలల్లో ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ఈ ప్రాంతంలోని రైతులకు తాగు, సాగునీరు ఇస్తారని ఆర్భాటంగా ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసి రెండు సంవత్సరాలు గడిచిన, నేటికి చెంచాడు మట్టి తీయలేదని విమర్శించారు.

అంతేకాకుండా ప్రాజెక్టు రూపకల్పనలో తమ స్వప్రయోజనాల కోసం డిపిఆర్ ప్లాన్‌ను మార్పులుచేసి పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా వారికి ఇష్టం వచ్చినట్లుగా ప్రాజెక్టు రూపకల్పన చేసుకుని ప్రజల బతుకులను ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. అవినీతిపరుల ఆగడాలను ప్రజాకోర్టులో ప్రశ్నిస్తామని హెచ్చరించారు. ప్రాజెక్టు కోసం 30 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించిన ఇప్పటివరకు వారికి నష్టపరిహారం అందించకపోవడంతో రైతులు తీవ్ర మనస్తాపం చెందుతున్నారని అన్నారు.

ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ప్రజాధనాన్ని లూటీ చేయడమే కాకుండా అవినీతిని ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీల నాయకులపై భౌతికదాడులకు దిగడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అవినీతికి తావు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ స్థలంలో పరిశీలనకు వెళ్లిన నాగం జనార్దన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులను, మండల బిఆర్‌ఎస్ నాయకులు అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య మాటమాట పెరిగి భౌతికదాడులకు దిగారు. దీంతో పోలీసులు కలగజేసుకుని గొడవ పెద్దది కాకుండా ఇరువర్గాలను శాంతింపజేసి గొడవను నిలువరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్ష పార్టీ నాయకులుగా బాధ్యతతో ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు వస్తే అధికార పార్టీ నాయకులైన కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి చిన్నారెడ్డి వాల్యానాయక్ అనే గిరిజన దళితుడిపై భౌతికదాడికి పాల్పడడం హేయనీయమైన చర్యని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. వాల్యానాయక్‌పై దాడి చేసిన బిఆర్‌ఎస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి, బిజినేపల్లి ఉపసర్పంచ్ మిద్దె రాములు, సల్కర్‌పేట ఎంపిటిసి ఆంజనేయులు, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి బంగారి పర్వతాలు, వేణుగోపాల్, మ్యాదరి సత్యం, శ్రీశైలం, హారీశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి

## సర్పంచుల నిధులు, విధులు, సమస్యల పరిష్కారానికి 9న ధర్నా

### రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ రాచమల్లు సిద్ధేశ్వర్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ సర్పంచుల నిధులు, విధులు వారి సమస్యల పరిష్కారం కోసం జనవరి 9వ తేదిన ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ధర్నాచౌక్, ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపడుతున్నట్లు రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ రాచమల్ల సిద్ధేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిలు పాల్గొననున్నట్లు తెలిపారు.



## సువాసనలు వెదజల్లే వెండిచీరను ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** నేతన్న కళాకారుల ప్రతిభకు పుట్టినిల్లయిన సిరిసిల్లలో నేత కళాకారుడు నల్లా విజయ్ మరొక అద్భుతమైన కళను ఆవిష్కరిం చారు. ఇప్పటికే తమ నేత ఉత్పత్తులతో దేశం దృష్టిని ఆకర్శిస్తున్న విజయ్ ఈసారి సువాసనలు వెదజల్లే వెండి చీరలను మగ్గంపై నేశారు. నేత కళాకారుల ప్రతిభను వెన్ను తట్టి ప్రోత్సహించే మంత్రి తారక రామారావు చేతుల మీదుగా ఆ వెండి చీరలను ఆవిష్కరింప జేశారు. సుగంధ ద్రవ్యాలు, వెండితో తాను చీరను తయారు చేసినట్టు మంత్రి కెటిఆర్‌కు తెలిపిన విజయ,దాదాపు నెలన్నర రోజుల పాటు ఈ చీరపైనే పనిచేసినట్లు చెప్పారు. ఇప్పటిదాకా విజయ్ నేసిన వస్త్ర ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను కెటిఆర్ అడిగి తెలుసుకున్నారు. నేత కళాకారుడు విజయ్‌తో మాట్లాడిన మంత్రి కెటిఆర్,అతని కళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. తెలంగాణ నేతన్నల అనితర సాధ్యమైన అద్భుతమైన ప్రతిభకు విజయ్ నిదర్శనం అన్నారు. సిరిసిల్లకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అభిలాషించారు. విజయ్‌కు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.

## మధ్యాహ్న భోజనం వంట రేట్లు పెంపు

### ప్రైమరీ స్కూళ్లలో రూ. 5.45.. అప్పర్ ప్రైమరీలో రూ. 8.17

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజనం కుకింగ్ ఛార్జీలనను పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. పెరిగిన రేట్లను అక్టోబర్ 1 నుంచి అమలు చేయనున్నారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో పెంచిన రేట్లను కేంద్రం, రాష్ట్రం 60 నిష్పత్తి 40 ప్రకారం భరించనున్నాయి. అయితే 9, 10 తరగతుల రేట్లను మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలే భరించాల్సి ఉంటుంది. మధ్యాహ్న భోజన పథకంలో కుకింగ్(మెటీరియల్ కాస్ట్) రేట్లను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు బాలవాటిక, ప్రైమరీ స్కూల్స్‌లో ఒక్క విద్యార్థికి రూ. 4.97 చెల్లిస్తుండగా.. దానిని కాస్త రూ. 5.45కి పెంచింది. ఇక అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో ఇప్పటి వరకు విద్యార్థికి ఇస్తున్న రూ. 7.45కి బదులుగా ఇకపై రూ. 8.17గా ఇవ్వనున్నారు. ఇది కోడిగుడ్డు ధరతో సంబంధం లేకుండా ఇస్తారు. ఇక 9, 10 తరగతుల విద్యార్థులకు ఇప్పటి వరకు ఇస్తున్న రూ. 9.95 నుంచి రూ. 10.67గా నిర్ణయించారు. అయితే 8వ తరగతి వరకు కేంద్రం మధ్యాహ్న భోజనం అమలు చేస్తుండగా వాటికి అయ్యే ఖర్చులో కేంద్రం, రాష్ట్రం 60 నిష్పత్తి 40లో ఖర్చు చేయనున్నాయి. ఇక 9, 10 తరగతుల వారికి అయితే రాష్ట్ర ప్రభుత్వాలే మధ్యాహ్న భోజనం ఖర్చును భరించాల్సి ఉంటుంది.

## అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్ష మార్చి 5కి వాయిదా

### నేడు 44 కేంద్రాల్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పరీక్ష

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అసిస్టెంటన ఇంజనీర్ పోస్టుల భర్తీ కోసం ఫిబ్రవరి 12న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఫిబ్రవరి 12న గేట్ పరీక్ష ఉన్నందున అదే రోజు జరగాల్సిన అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో అభ్యర్థుల వినతి మేరకు పరీక్షను ఫిబ్రవరి 12న కాకుండా మార్చి 5న నిర్వహించాలని నిర్ణయించినట్టు కమిషన్ ప్రకటనలో పేర్కొంది. అభ్యర్థులు మార్చి 5న పరీక్షకు సిద్ధం కావాలని సూచించింది.

**నేడు మహిళా శిశు సంక్షేమ శాఖలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్(సూపర్‌వైజర్) గ్రేడ్-1 పరీక్ష**

మహిళా శిశు సంక్షేమ శాఖలోని 181 ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్(సూపర్‌వైజర్) గ్రేడ్-1 పోస్టులకు నేడు(ఆదివారం) పరీక్షను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. పరీక్షను హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 44 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నారు. పేపర్-1ను ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. 181 పోస్టుల కోసం నిర్వహించే పరీక్షకు 26,751 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో శనివారం సాయంత్రం వరకు 20,016 మంది తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు కమిషన్ వర్గాలు ప్రకటించాయి.

## కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులపై కేంద్రం ఉక్కుపాదం

### ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్‌కౌర్

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 7, ప్రభాతవార్త:** రాజ్యాంగం కల్పించిన కార్మికుల హక్కులపై ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నదని, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను ఒక పథకం ప్రకారం ధ్వంసం చేస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నదని ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్‌కౌర్ ధ్వజమెత్తారు. రాజ్యాంగ రక్షణ కోసం, కార్మిక చట్టాల పరిరక్షణ కోసం శ్రామిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. శనివారం ఎఐటియుసి భవన్‌లో 'రాజ్యాంగం-కార్మిక చట్టాల రక్షణకై మిలిటెంట్ పోరాటాల అవశ్యకత' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ప్రసంగించారు. ఈ సదస్సుకు ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసఫ్ అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, జాతీయ నాయకుడు వి.ఎస్.బోస్ తదితరులు పాల్గొన్నారు. అమర్‌జిత్‌కౌర్ మాట్లాడుతూ రాజ్యాంగం కార్మికుల హక్కులకు, చట్టాలకు రక్షణగా ఉండాల్సిన మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని సైతం కాలరాస్తున్నదని, పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికుల భవిష్యత్తును ఉరితాడుగా మార్చి పరిశ్రమల అధిపతులకు, పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చిందన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని రాజ్యాంగంలో పేర్కొనడంతో పాటు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడం లేదన్నారు. ప్రతిష్టాత్మకమైన, కీలకమైన ప్రభుత్వం రంగ సంస్థలను ఒక పథకం ప్రకారం నిర్వీర్యం చేస్తున్నదని కార్పొరేట్, ప్రైవేటు సంస్థలకు దారదత్తం చేస్తున్నదని ఆమె ఆరోపించారు. కేంద్రంలోని వివిధ సంస్థల్లో ఖాళీగా ఉన్న 20 లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## 'రైతుబంధు' సొమ్ము బకాయిలకు జమ చేయొద్దు

### విచారణకు ఆదేశించిన ఆర్థిక మంత్రి హారీశ్‌రావు



**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** వ్యవసాయానికి పెట్టుబడి నిమిత్తం రైతులకు జమ చేస్తున్న రైతు బంధు సొమ్మును బ్యాంకుల్లో పాత బకా యిలకు జమ చేయవద్దని ఆర్థిక మంత్రి టి హారీష్‌రావు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో కొన్ని చోట్ల రైతు బంధు సొమ్మును బ్యాంకులు పాత బకాయిలకు జమ చేసుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వాటిపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాయి బ్యాంకర్ల కమిటీ కార్యదర్శికి సూచించారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని బ్యాంకులకు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ మార్గదర్శకాలను అమలు చేయాలన్నారు. పాత బకాయిలకు జమ చేసుకోవడంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## జూనియర్ కాలేజీలకు 14 నుంచి 16 వరకే సంక్రాంతి సెలవులు

### పాఠశాలలకు 13 నుంచి 17 వరకు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలకు సంక్రాంతి సెలవులను ప్రకటిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది సంక్రాంతికి కేవలం ఒక రోజు మాత్రమే సెలవు ఇచ్చారు. 14 నుంచి 16 వరకు సెలవులు ఇవ్వగా.. అందులో 14 రెండో శనివారం, 15 ఆదివారం కాగా.. 16(సోమవారం) ఒక్కరోజే అధికారికంగా సంక్రాంతి సెలవును ఇచ్చినట్టు అయింది. 17న(మంగళవారం) జూనియర్ కాలేజీలు రీఓపెన్ కానున్నాయి. ఇక రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెల 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులను ఇచ్చారు. తిరిగి పాఠశాలలు ఈ నెల 18న రీఓపెన్ కానున్నాయి.

## నకిలీ వేలిముద్రలతో శానిటరీ సిబ్బంది వేతనాలు స్వాహా

### బల్దియా ఉద్యోగుల అరెస్టు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** బల్దియాలో శానిటరీ ఉద్యోగుల జీతాలను నకిలీ వేలిముద్రల సహాయంతో ఇద్దరు ఉద్యోగులు కాజేస్తున్న వైనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 24 నకిలీ వేలిముద్రల నమూనాలతో పాటు ఒక బయో మెట్రిక్ యంత్రం, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశా రు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. బల్దియాలో శానిటరీ విభాగంలో కిందిస్థాయిలో పనిచే సే వారిలో మెజారిటీ సిబ్బంది కాంట్రాక్ట్ ప్రాతిపదికన అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తుంటారు. వీరంతా ఆయా ప్రాంతాలోని కాంట్రాక్టర్ల అజమాయిషీలో పనిచేస్తుం టారు. అయితే ఇలా పనిచేసే శానిటరీ సిబ్బందిలో నిత్యం కొంత మంది గైర్హాజర్ అవుతుంటారు. ఇదే అదనుగా ఆయా ప్రాంతాలలోని బల్దియా అధికారులు, కాంట్రాక్ట్ పద్ధతిలో వుండే ప్రైవేటు ఉద్యోగులు నకిలీ వేలిముద్రల సహాయంతో గైర్హాజర్ అయిన సిబ్బంది హాజరు అయినట్లు వీరంతా పనిచేసినట్లు హాజరు పట్టిక పుస్తకంలో న మోదు చేస్తుంటారు. ఇదంతా బల్దియా బయో మెట్రిక్ యంత్రంలో రికార్డు అయ్యేలా చూస్తుంటారు. ఇందుకోసం సొంతంగా బయో మెట్రిక్ యంత్రాలను కూడా వాడు తుంటారు. ఇదంతా బల్దియా ప్రధాన కార్యాలయంలో నమోదయ్యేలా చూస్తారుజ. ఈ తరహా గోల్‌మాల్ వ్యవహారాలకు పాల్పడి గతంలో అనేక మంది దొరికిపోగా తా జాగా పశ్చిమ మండల పోలీసులకు ఖైరతాబాద్ సర్కిల్ 12లో బల్దియా అధికారిక ఉద్యోగి ఆ ప్రాంతపు సూపర్‌వైజర్‌గా వున్న రుద్రోజ్ ప్రభాకర్ (60)తో పాటు అదే ప్రాంతంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా వున్న ఎం. రాజేష్ పట్టుబడ్డారు. వీరిద్దరు తమ సర్కిల్‌లో విధులకు హాజరుకాని శానిటరీ సిబ్బంది హాజరైనట్లు నకిలీ వేలిముద్రలతో బ ల్దియాకు రికార్డులు పంపి అక్కడి నుంచి పూర్తి వేతనాలు వచ్చేలా చేస్తున్నారు. అనంతరం సిబ్బందికి వీరు పంపిణీ చేసే జీతాలలో హాజరుకాని రోజులకు వేతనం తగ్గిం చి, వాటిని తమ జేబుల్లో వేసుకుంటున్నారు. దీనిపై పక్కా సమాచారం సేకరించిన పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నేతృత్వంలోని పోలీసు బృం దం ప్రభాకర్, రాజేష్‌లను శుక్రవారం నాడు ఆసిఫ్‌నగర్‌లో అరెస్టు చేసింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 24 నకిలీ వేలిముద్రల నమూనాలతో పాటు ఒక బయో మెట్రిక్ యంత్రం, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. కాగా పట్టుబడ్డ ఇద్దరు నేరగాళ్లను తదుపరి విచారణ నిమిత్తం ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

## ప్రజలను మభ్యపెడుతోన్న సిఎం కెసిఆర్

### మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** గారడీ మాటలతో కెసిఆర్ ప్రజలను మభ్యపెడుతున్నాని, రాజకీయ వ్యభిచార కేంద్రంగా తెలంగాణను మార్చేశాడని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చుతున్న మోడి తరహాలతో కెసిఆర్ చేస్తున్నాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల గమనిస్తున్న తరుణంలో ఎమ్మెల్యేల కొనుగోలు అంశాన్ని తెచ్చాడన్నారు. ఫాంహౌజ్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో కేసులో ఉన్న ముగ్గురు హస్తం గుర్తు మీద గెలిచిన వారే అన్నారు. ఆ కేసును ఏదో తానేపట్టుకున్నట్లు కెసిఆర్ డ్రామాలు అన్నారు. రేవంత్‌రెడ్డి పార్టీ మారినప్పుడు స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా ఇచ్చాడన్నారు. పార్టీ మారిన 12 ఎమ్మెల్యేలపై చర్యల కోసం గవర్నర్‌ను కలుస్తాం. సబితా ఇంద్రరెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. 2014 నుంచి జరిగిన పార్టీ ఫిరాయింపులపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ విచారణ కోరాలన్నారు. కెసిఆర్‌కు, మీ పార్టీని చిత్తశుద్ధి ఉంటే వాళ్లని బహిష్కరించి అనర్హత వేయండి, పార్టీ ఫిరాయింపుల అంశంపై సిబిఐతో పాటు ఆ 12 మంది నియోజకవర్గాల్లో వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తామన్నారు. అధికార పార్టీ నేతల మాటల్లో వారు దొంగలని ఒప్పుకున్నట్లే కదా అన్నారు. వచ్చే వారంలో సిఎస్, గవర్నర్, డిజిపిని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. తెలంగాణ సమస్యలపై బరాబర్ మాట్లాడతామన్నారు.

## కొకైన్ విక్రయిస్తున్న నైజీరియన్ అరెస్టు


- 18 లక్షల విలువైన కొకైన్ స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ పోలీసులు, వృత్తంలో నిందితుడు

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జనవరి 7, ప్రభాతవార్త:** అక్రమంగా కొకైన్ రవాణాచేసి విక్రయిస్తున్న నైజీరియన్ దేశస్థుడుని పట్టుకున్న హాయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు అతని నుంచి రూ. 17.80 లక్షల విలువైన 178 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. హాయత్‌నగర్ ప్రొహిబిషన్ అండ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. వనస్థలిపురం హుడాపార్కు సమీపంలో ఓ విదేశీయుడు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు హాయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులతో కలిసి శుక్రవారం రాత్రి నిందితుడు గాడ్విన్ ఇఫ్యాన్యి అదుపులోకి తీసుకుని అతని వద్ద 20 గ్రాముల కొకైన్‌ను కనుగొన్నారు. అనంతరం సమీపంలోని అతని ఇంటిలో తనిఖీలు నిర్వహించి 158 గ్రాముల కొకైన్‌ను, సెల్‌ఫోన్, 35వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరులో అస్లాం వద్ద కొకైన్‌ను కొనుగోలు చేసి బోర్న్‌విటా డబ్బాలో ఉంచి నగరానికి ట్రావెల్స్ బస్సులో తరలించినట్లు తెలిపారు. కొకైన్‌ను జంట నగరాల్లోని వేరువేరు ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు వివరించారు.

ఒక్కో గ్రాము కొకైన్ ధర 10వేలు ఉంటుందని వారు తెలిపారు. పట్టుబడిర వ్యక్తి ఒరిజినల్ పాస్‌పోర్ట్ నైజీరియాలో ఉండగా... 2015లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు కళాశాలలో బీఫార్మసీలో అడ్మిషన్ తీసుకున్నట్లు వివరించారు. అనంతరం నగరానికి వచ్చి తప్పుడు పత్రాలతో ఘనా దేశానికి చెందిన వాడిగా నకిలీ పాస్‌పోర్టు తీసినట్లు తెలిపారు. ఈ యేడాది మేలో దూల్‌పేట్‌లో కొకైన్ విక్రయిస్తుండగా... అతన్ని పట్టుకుని 48 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకుని జైలుకు పంపించగా... బెయిలుపై బయటకు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. కొకైన్ వినియోగదారుల వివరాలను తెలుసుకుంటున్నామని వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణను డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో విదేశీయులు, అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో వారు ఎక్కడి వారు ఏంచేస్తున్నారనే విషయాలను తెలుసుకోవాలని సూచించారు. సమావేశంలో అధికారులు ప్రణవి, ప్రదీప్‌రావు, శివజ్యోతి, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.



చంచల్‌గూడలోని ఎజాస్‌ఖాన్ నివాసం

## చంచల్‌గూడలో సిబిఐ సోదాలు

**హైదరాబాద్ (మలక్‌పేట), జనవరి 7, ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గం చంచల్‌గూడ, కాలడేరాల్లో సిబిఐ బృందాలు సోదాలు నిర్వహించారు. చంచల్‌గూడలోని ఆటో మొబైల్ వ్యాపారవేత్త ఎజాస్‌ఖాన్ నివాసంలో శనివారం తెల్లవారు జాము నుండి మధ్యాహ్నంబ వరకు ఆరు గంటలపాటు సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించారు. గతంలో నాలుగు ఆటో మొబైల్ షోరూం లపై బ్యాంకు రుణాలు తీసుకున్న ఎజాస్ అతని భార్య పూచికత్తు పెట్టడంపై సిబిఐ అధికారులు ఆరా తీసారని తెలిసింది. ఎజాస్‌ఖాన్ బ్యాంక్ లావాదేవీలు, కంపెనీ వివ రాలకు సంబంధించి పలు డాక్యుమెంట్లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిసింది.

## పోలీసు కొత్త జోన్లతో మారుతున్న భౌగోళిక స్వరూపం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో డిఐజి రేంజిలు ఎట్టకేలకు పెరిగాయి. ఇప్పటివరకు నాలుగు డిఐజి రేంజిలు ఉండగా వాటిని ఏడుకు పెంచుతూ సర్కారు నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో రేంజిల పేర్లను కూడా మార్చారు. అయితే ఐజి రేంజిలను మాత్రం ఇదివరకటిలా రెండుకే పరిమితం చేశారు. ఇంతకుముందు డిఐజి రేంజిలు హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ పేరిట ఉండడం తెలిసిందే. తాజా మార్పుల ప్రకారం హైదరాబాద్ స్థానంలో చార్మినార్ జోన్, కరీంనగర్ జోన్ స్థానంలో కాళేశ్వరం జోన్, నిజామాబాద్ జోన్ స్థానంలో బాసర జోన్‌ను ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో వరంగల్ జోన్ స్థానంలో యాదాద్రి పేరిట కొత్తగా మరో జోన్‌ను ఏర్పాటు చేయగా దీంతోపాటు భద్రాద్రి పేరిట మరో జోన్‌ను, జోగులాంబ గద్వాల్, రాజన్న సిరిసిల్ల పేరిట మరో రెండు జోన్లను ఏర్పాటు చేశారు. మొత్తం మీద ఏడు డిఐజి జోన్లు ఏర్పాటవగా ఇందులో యాదాద్రి జోన్‌ను నల్లగొండ ఎస్పిగా వున్న రెమా రాజేశ్వరిని, జోగులాంబ రేంజికి ఎల్ చౌహాన్‌ను, రాజన్న సిరిసిల్ల జోన్‌కు రమేష్‌నాయుడును సర్కారు నియమించింది. చార్మినార్, బాసర, కాళేశ్వరం, బాసర జోన్లకు ఇంకా ఎవరిని నియచించలేదు. ఇక ఐజి రేంజ్‌ల వరకు వస్తే ఇంతకుముందు ఉత్తర జోన్, పశ్చిమ జోన్‌లు ఉండగా వీటి స్థానంలో మల్టిపుల్ జోన్-1గా, మల్టిపుల్ జోన్-2గా మార్చారు. మల్టిపుల్ జోన్ కింద కాళేశ్వరం, భద్రాద్రి, బాసర, సిరిసిల్ల జోన్లను ఉంచగా మల్టిపుల్-2 జోన్ కింద చార్మినార్, జోగులాంబ, యాదాద్రి జోన్లను ఉంచారు. కాగా మల్టిపుల్ జోన్-1 ఐజిగా చంద్రశేఖర్‌రెడ్డిని, మల్టిపుల్ జోన్-2 ఐజిగా షా నవాజ్ ఖాసింను నియమించగా వారు బాధ్యతలు స్వీకరించారు. కాగా డిఐజి రేంజిల అధికారాలను కూడా సర్కారు కేటాయించింది. చార్మినార్ జోన్ డిఐజి సైబరాబాద్ కమిషనరేట్ రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిధుల్లో పరిపాలన వ్యవహారాలు, పదోన్నతుల అంశాలు చూస్తారు.

యాదాద్రి జోన్ డిఐజి రాచకొండ కమిషనరేట్‌తోపాటు యాదాద్రి, ఉమ్మడి నల్లగొండలోని జిల్లాల పరిధుల్లో పరిపాలన వ్యవహారాలు, పదోన్నతుల అంశాలను చూస్తారు. హైదరాబాద్ కమిషనరేట్‌కు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఇక్కడి కమిషనర్ చూస్తారు. ఇతర రేంజిల డిఐజిలు వారివారి పరిధుల్లోని జిల్లాల పరిధుల్లో పరిపాలన వ్యవహారాలు, పదోన్నతుల అంశాలను చూస్తారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ సంక్షిప్త టెండరు ప్రకటన నెం.EE/R&B/NGKL/A.M.పనులు/08/2022-23, తేది: 06.01.2023. నాగర్‌కర్నూలు జిల్లాలో 10 (పది) పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను 10.01.2023 న రా॥ 11.00 గం॥ల నుండి https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 13.01.2023 న సా॥ 5.00 గం॥లు.
సం/- జిల్లా R&B అధికారి
(ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) నాగర్‌కర్నూలు జిల్లా
DIPR.No.3068-DP/CL/Advt/1/2022-23, తేది: 07.01.2023

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.18/2022-23, తేది: 03.01.2023 ఖమ్మం, (R&B) డివిజను పరిధిలో OR గ్రాంటు క్రింద 11 నెం.ల పనులకు మరియు 2 నెం.ల ప్రాథమిక సర్వే పనులకుగాను ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 17.01.2023న మ॥3.00 గం.లు. తదుపరి వివరములను కార్యాలయం నుండి పొందవచ్చును. ఫోన్ నెం.9440818085.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
(R&B) డివిజను, ఖమ్మం
DIPR.No.3070-DP/CL/Advt/1/2022-23, తేది: 07.01.2023

బిఆర్ఎస్ ఏపిలో కాపులు టార్గెట్‌గా రంగంలో దిగుతోంది. కాపు నాయకులను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలుప్రారంభించింది. ఇందులో భాగంగా తోట చంద్రశేఖర్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇచ్చింది. దీనివల్ల జనసేన మరింత నష్టపోగా అధికారంలో ఉన్న వైసీపీకి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే తెలంగాణలో బిజెపిని బహిరంగంగా తీవ్రస్థాయిలో విమర్శిస్తున్న బిఆర్ఎస్‌కు ఆంధ్రాలో కూడా బిజెపినుంచి వ్యతిరేకత లభిస్తుంది. తెలంగాణలో అంత బలంగా ఆంధ్రాలో బిజెపీ లేకపోయినా సాంప్రదాయ ఓట్లు అధికంగానే ఉన్నాయి. గెలుపోటములు పరిశీలించకుండా ఒకవర్గం ఓట్లు ఆపార్టీ అభ్యర్థులకు పడతాయి. స్థానికంగా కొంత బలమైన అభ్యర్థిని రంగంలో దింపితే బిజెపి తన ప్రభావాన్ని చూపుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశ్యం




తో రంగంలో దిగుతున్న పార్టీలవల్ల వైసీపీకి మరింత ప్రయోజనం కలుగుతోంది. బిఆర్ఎస్ జగన్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్‌ను చేర దీయడంవల్ల వైసీపీకి బిజెపి నుంచి మద్దతు జారిపోయే పరిస్థితి ఉంది. బిఆర్ఎస్, వైసీపీలు ఇద్దరూ ఒకటేనన్న ప్రచారం కాపువర్గాల్లో జోరుగా సాగుతోంది. తమ ఓటు బిఆర్ఎస్‌కు వేస్తే జగన్‌కు ప్రయోజనం కలుగుతుందనికాపు సామాజికవర్గం భావించిన పక్షంలో జనసేనకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముందస్తు ఎన్నికల మాటలేకపోతే సాధారణ ఎన్నికలకు ఇంకా సంవత్సరం పైగా సమయం ఉంది. ఇంతగ్యాప్ ఉన్నప్పటికీ ఆంధ్రాలో రాజకీయవేడి సెగలు రేపుతోంది.

# ఆంధ్రాలో ముందే మొదలైన రాజకీయ అలజడి

**మురళీధర్ శ్రీవాస్తవ**

ఎన్నికలకు ఇంకా సంవత్సరం పైగానే గడువు ఉన్నప్పటికీ ఆంధ్రాలో ఎన్నికల అలజడి ప్రారంభమైంది. అధికార పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార గోదాలో దిగారు. పరస్పర ఆరోపణలు, దూషణలతో పాటు ఒకరిపై మరొకరు ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రకటించినట్లు ముందుకు సాగుతున్నారు. ర్యాలీలు, రోడ్‌షోలు నిషేధిస్తూ తెచ్చిన జీవో ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా ప్రజల ముందుకు వెళ్లేందుకు రోడ్‌షోలు, ర్యాలీలు, లోకేష్ పాదయాత్రలు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చంద్రబాబు సభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావడంతో అధికారపార్టీ అప్రమత్తం అయ్యింది. చంద్రబాబు సభల్లో తొక్కిసలాటలు జరగడం, ప్రజలు మృతి చెందడంతో దీనిని పరిగణనలోకి తీసుకుని రోడ్లపై ర్యాలీలు, రోడ్‌షోలు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా ప్రతిపక్షాలు ప్రజల్లోకి వెళ్లకుండా కట్టడిచేసే ప్రయత్నం చేస్తోంది. కుప్పంలో జరిగే సభను సైతం పోలీసులు ఈ ఉత్తర్వులను చూపించి అడ్డుకున్నారు. చంద్రబాబు ప్రచార రథాన్ని, చివరకు ఆయన చేతిలోని మైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. సుమారు ఆరేడు గంటల పాటు రాష్ట్రసరిహద్దుల్లో హైడ్రామా కొనసాగింది. ఈ ఘటనతో తెలుగుదేశం పార్టీకి విస్తృత ప్రచారం లభించింది. కాని భవిష్యత్తులో సభలు, సమావేశాలు నిర్వహించడం ప్రతిపక్షాలకు ఒక సవాల్‌గా మారింది. ప్రభుత్వం అనుమతి ఇస్తేనే సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించే పరిస్థితి ఏర్పడింది. దీనితో ప్రతి అంశాన్ని ప్రభుత్వ అనుమతితో ముందుకు తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కొంతవరకు ప్రతిపక్షాలకు ఇబ్బందికరంగా పరిణమించే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రతిసారీ ప్రతిపక్షాలు ముందుగానే రోడ్‌షోలు, ర్యాలీలు ప్రకటించడం దానికి ప్రభుత్వం అడ్డు తగిలి నిలిపివేయడం వంటివి ఇకపై ఆంధ్రాలో తరచూ కనిపించే సన్నివేశాలుగా మారనున్నాయి. ఈ సమయంలో ఇలాంటి నిబంధనలను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకుని రోడ్డెక్కి హంగామా చేయడం, అరెస్టులు కావడం వంటివి చేయడం ద్వారా ప్రజల నుంచి సానుభూతిని పొందే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందో వేచిచూడాల్సిన పరిస్థితి ఉంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో లేకపోవడంతో దూకుడుగా వెళుతున్న వైసీపీ ప్రభుత్వానికి ఎదురుచెప్పలేని స్థితిలో ఉంది. తెలుగుదేశం క్యాడర్‌ను, నేతలను పోలీసులు వెతికి



పట్టుకుని మరీ కేసులు నమోదు చేస్తున్నారు. దీనితో కొందరు కేడర్ రోడ్డెక్కేందుకు భయపడుతున్నారు. తాము దాడి చేసినా చేయకపోయినా పోలీసు కేసులు నమోదు కావడంతో కొంత కాలం వేచిచూసే ధోరణిని కొందరు నేతలు అనుసరిస్తున్నారు. ఇక జనసేన పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆంక్షలను ఎదుర్కొంటున్నారు. అంతేకాదు పవన్ కల్యాణ్ నటించిన సినిమాల విడుదల సమయంలో కూడా ఆంక్షలను అమలుచేసి నిర్మాతలకు చుక్కలు చూపిస్తున్నారు. దీనితో పవన్ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పవన్‌కు అభిమానులు అధికసంఖ్యలో ఉండటం, బిజెపికి మిత్రపక్షంగా ఉండటంతో కొంత ఊపిరిపీల్చుకునే అవకాశం కలుగుతోంది. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండటం, ఆ పార్టీతో జగన్ మైత్రీపూర్వక వైఖరిని అనుసరించడంతో కొంతవరకు ఈ పార్టీ నేతలు, క్యాడర్ పోలీసు కేసుల నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఇప్పటికైతే బిజెపీ వైసీపీకి మిత్రపక్షంగా కొనసాగుతోంది. పార్లమెంటులో బిజెపీ ఏ బిల్లు పెట్టినా బేషరతుగా జగన్ వర్గఎంపీలు మద్దతు ఇస్తున్నారు. చివరకు రాష్ట్రపతి ముర్ముకు తెలంగాణలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ మద్దతు తెలపకపోగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమెను కనీసం పట్టించుకోలేదు, తమ నిర్ణయాలకు మద్దతు పలుకుతున్న వైసీపీ పట్ల బిజెపి కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. ముఖ్యంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో వైసీపీ ఎటువంటి అభ్యంతరం తెలపలేకపోయింది. ఈ కారణాలు బిజెపికి కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. అయితే దక్షిణాదిలో పట్టు సాధించాలన్న తాపత్రయంతో ఉన్న బిజెపి వైసీపీతో సఖ్యత కొనసాగించే విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఇక ప్రస్తుతం కొత్తగా బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రాలో కాలు మోపే ప్రయత్నం చేస్తోంది. పవన్ ఈసారి సీరియస్‌గా రాజకీయాల్లో కొనసాగుతున్న తరుణంలో సహజంగానే ఆయన సామాజిక వర్గానికి చెందిన కాపులు ఆయనకు అండగా నిలవాలని భావిస్తున్నారు. జనసేన లెక్కలు వేస్తున్న స్థాయిలో కాపులు ఆ పార్టీకి అండగా నిలిస్తే అధికార పార్టీ వైసీపీకి కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. ఈ తరుణంలో బిఆర్ఎస్ ఏపిలోకాపులు టార్గెట్‌గా రంగంలో దిగుతోంది. కాపు నాయకులను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా తోట చంద్రశేఖర్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇచ్చింది. దీనివల్ల జనసేన మరింత నష్టపోగా అధికారంలో ఉన్న వైసీపీకి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే తెలంగాణలో బిజెపీని బహిరంగంగా తీవ్రస్థాయిలో విమర్శిస్తున్న బిఆర్ఎస్‌కు ఆంధ్రాలో కూడా బిజెపి నుంచి వ్యతిరేకత లభిస్తుంది. తెలంగాణలో అంత బలంగా ఆంధ్రాలో బిజెపీ లేకపోయినా సాంప్రదాయఓట్లు అధికంగానే ఉన్నాయి. గెలుపోటములు పరిశీలించకుండా ఒకవర్గం ఓట్లుఆపార్టీ అభ్యర్థులకు పడతాయి. స్థానికంగా కొంత బలమైన అభ్యర్థిని రంగంలో దింపితే బిజెపి తన ప్రభావాన్ని చూపుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశ్యంతో రంగంలో దిగుతున్న పార్టీలవల్ల వైసీపీకి మరింత ప్రయోజనం కలుగుతోంది. బిఆర్ఎస్ జగన్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్‌ను చేరదీయడంవల్ల వైసీపీకి బిజెపినుంచి మద్దతుజారిపోయేపరిస్థితి ఉంది. బిఆర్ఎస్, వైసీపీలు ఇద్దరూ ఒకటేనన్న ప్రచారం కాపువర్గాల్లో జోరుగాసాగుతోంది. తమ ఓటు బిఆర్ఎస్‌కు వేస్తే జగన్‌కు ప్రయోజనం కలుగుతుందని కాపు సామాజికవర్గం భావించిన పక్షంలో జనసేనకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముందస్తు ఎన్నికల మాటలేకపోతే సాధారణఎన్నికలకు ఇంకాసంవత్సరం పైగా సమయం ఉంది. ఇంతగ్యాప్ ఉన్నప్పటికీ ఆంధ్రాలో రాజకీయవేడి సెగలురేపుతోంది. ఉద్యమాలు, ర్యాలీలు, బహిరంగ సభలతో ఎన్నికల వాతావరణంలోకి వచ్చిన భావన కలుగుతోంది. సాధారణంగా ఎన్నికల ప్రభావం సుమారు ఆరేడు నెలలముందు నుంచి మాత్రమే కనిపిస్తుంది. అయితే అందుకు భిన్నంగా ఏకంగా రాష్ట్రంలో యుద్ధ వాతావరణం నెలకనోడటంతో అభివృద్ధి కుంటుపడే అవకాశాలున్నాయి. అన్ని పార్టీలు సమన్వయంతో వ్యవహరించి ప్రశాంత వాతావరణం నెలకొనే విధంగాఎన్నికల ప్రచారం కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సి ఉంది. ●

# మారుతున్న 'హస్త' రేఖలు!

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

చిన్న విరామం తర్వాత రాహుల్ నడక మళ్లీ మొదలయింది. మధ్యలో కొత్త సంవత్సరం వేడుకలు రావడం, మరో రెండు అవాంతరాలతోతొమ్మిది రోజుల విరామం తర్వాత గత మంగళవారం (3,జనవరి) ఢిల్లీలోని కాశ్మీరీ గేటు వద్ద ఉన్న హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమై ఉత్తర ప్రదేశ్‌లోకి అడుగు పెట్టింది. తర్వాత హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లో సాగి జమ్ము–కాశ్మీర్‌లోకి ప్రవేశిస్తుంది. ఈ నెల 30న జోడోయాత్ర ముగియడానికి ముందు ఇంకా 500 కి.మీ నడక యాత్ర సాగవలసి ఉంది. తమిళనాడులోని కన్యాకుమారిలో గత సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర ఒకటి, రెండు చిన్న విరామాలతో నిర్విఘ్నంగా సాగిందనే చెప్పాలి. యాత్ర 21వ రోజుకు కేరళలో రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న వయనాడ్ నియోజకవర్గంలోకి ప్రవేశించినప్పటి నుంచి కొంతవేగం పుంజుకొంది. వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, కొందరు మాజీ ఉన్నతాధికారులు, సినీనటులు మార్గమధ్యంలో రాహుల్‌ను అనుసరిస్తూ ఆయన యాత్రకు సంఘీభావం ప్రకటించారు. భారత గూఢచార సంస్థ రిసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ మాజీ చీఫ్ అమర్‌జిత్‌సింగ్ దులత్, అంతకుముందు డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్, పూజాభట్, కమల్ హాసన్ వంటి ప్రముఖ నటీనటులు కూడా రాహుల్‌తో కలిసి అడుగులు వేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే, రాహుల్ సోదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిన ప్రియాంక గాంధీ కూడా యాత్రలో అప్పుడప్పుడు పాల్గొనడం మరో ఎత్తు. యుపిలో ప్రవేశించిన యాత్రకు గత మంగళవారం ఆమె స్వయంగా స్వాగతం చెప్పడమేగాక, సోదరునితో కలిసి చాలా దూరం నడిచారు కూడా. యాత్రకు ఇది మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యుపిలో సాగే 120 కి.మీ యాత్రలో ప్రియాంక గాంధీ పాల్గొనడం మీడియాలో కవరేజిని బాగా పెంచింది. రాహుల్ ఇంత విస్తృతమైన పాదయాత్ర చేపట్టడానికి ప్రధాన కారణం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరిగి అధికారాన్ని సంపాదించాలనే తాపత్రయమే. ఆయన యాత్ర సాగుతుండగా జరిగిన ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఒక విశేషం. కానీ అదే సమయంలో గుజరాత్‌లో మరింతగా నష్టపోయింది. కనీసం ప్రతిపక్ష హోదానైనా నిలబెట్టుకోలేక పోయింది. అంటే మిశ్రమ ఫలితాలు లభించాయి గాని కాంగ్రెస్ ఎక్కువగా సంతోషించవలసిందేమీ లేకపోయింది. దేశం మొత్తం మీద కాంగ్రెస్ తన ఓట్ల శాతాన్ని అదనంగా పెంచుకోలేకపోయింది.


రాహుల్, ప్రియాంక

కొద్దిగా పెరిగినా, దానిని ఇంకా యేడాదిపాటు కాంగ్రెస్ కాపాడుకోవలసి ఉంటుంది. ఓ ఐదుశాతం ఓట్లు పెరగవచ్చనుకుంటే, దాని వల్ల సీట్లు 20 నుంచి 35 దాకా పెరగవచ్చు. అంటే ఇప్పుడున్న 53 సీట్లకు అదనంగా మరో పాతిక లేదా 30 వచ్చినా 100కు దిగువనే ఉంటుంది. ఏదైనా ఒక అద్భుతం జరిగితే చెప్పలేం కానీ, ఇప్పుడున్న పరిస్థితి నుంచి చూస్తే పూర్తి మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కష్టమే. మిత్రపక్షాల మద్దతు ఏ మేరకు ఉంటుందనే విషయంలో ఇంకా స్పష్టతలేదు. 15 నెలల లోపునే లోక్‌సభకు ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నా, అవి ఎంతవరకు కాంగ్రెస్‌కు ఉపయోగపడతాయన్నది ఇంకా తేలవలసి ఉంది. జోడో యాత్ర ఉత్తరప్రదేశ్‌లోకి వస్తున్న సందర్భంగా యాత్రలో పాల్గొనవలసిందిగా యుపిలోని పలు రాజకీయ పార్టీల నేతలకు రాహుల్ స్వయంగా ఆహ్వానం పలికారు. రాహుల్ పంపిన ఆహ్వానాలు తమకు అందినట్లుగా సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బిఎస్‌పి అధ్యక్షురాలు మాయావతి కూడా ప్రకటించారు. యాత్ర విజయ వంతం కావాలని వారిద్దరూ ఆకాంక్షించారు గాని, పాల్గొనడానికి మాత్రం ముందుకు రాలేదు. ములాయంసింగ్ అనంతరం ఎస్‌పికి పూర్తి సారథ్యం వహిస్తున్న అఖిలేష్ వైఖరి ఎలా ఉంటుందన్నది దీనితో ప్రశ్నార్థకంగా మారింది. బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా చేయాలంటే ఎస్‌పి, బిఎస్‌పిలు కాంగ్రెస్‌తో కలిసి నడవాల్సి వస్తుంది. ఇతర ప్రతిపక్షాలను ఒక్క తాటిపైకి తేవాలన్నది కూడా జోడోయాత్ర మరో లక్ష్యం. కానీ రాహుల్ దారి పొడవునా కాంగ్రెస్ కార్యకర్తలను తనవెంట నడిపి స్తున్నట్లుగా ఇతర ప్రతిపక్షాల నాయకులను తనవైపు తిప్పుకొనలేకపోతున్నారు. ఇతర రంగాల మాజీ ప్రముఖులు ఎందరు కలిసి నడిచినా అవి మెజారిటీ సీట్లకు కావలసిన ఓట్లశాతాన్ని పెంచ లేవు. అది జరగకపోతే యాత్రవల్ల రాజకీయ ఫలితం తగినంత ఉండదనే చెప్పాలి. కొందరు వామపక్ష నేతలకు కూడా కాంగ్రెస్ నుంచి ఆహ్వానాలు వెళ్లాయిగాని వారి నుంచి కూడా అనుకూల స్పందన ఏదీరాలేదు. జోడోయాత్రలో పెద్దరాష్ట్రాలు ఇప్పటికే పూర్తయ్యాయి. రాహుల్ వాకింగ్, జాగింగ్, రన్నింగ్ వంటి ఫొటోలు మీడియాలో బాగానే కనిపిస్తున్నాయి గాని యాత్ర లక్ష్యానికి అవి తోడ్పడవనే చెప్పాలి. రాహుల్ జనంలోకి వచ్చారనే అభిప్రాయంతో కెమెరాలు ఆయనపై ఫోకస్ చేసినట్లుగా, ఆయన అప్పుడప్పుడు చేసిన ప్రసంగాలపై వారి దృష్టి అంతగా పడలేదనే చెప్పాలి. నడక వ్యూహాన్ని రూపొందించినట్లుగానే, ప్రసంగాల వ్యూహాన్ని కూడా మరికొంచెం పకడ్బందీగా రూపొందించి ఉంటే మెరుగైన ఫలితాలకు అవకాశం లభించేది. ఇంకా మూడు వారాల యాత్ర మిగిలి ఉన్నది గనుక ఆకట్టుకునే ప్రసంగాల వైపు ఆయన దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నించవలసి ఉంది. జోడోయాత్ర వల్ల ఎన్నికల్లో ఫలితం లభించాలంటే తమ పార్టీ కార్యకర్తలనేగాక, ఇతర పార్టీల నాయకులను కూడా ఆయన తనవెంట నడిపించవలసి ఉంటుంది. ●

# అంతర్గతపోరును అధిగమించిన కొత్తస్పీకర్!

అమెరికా

**గన్ని మోహన్**

ప్రపంచదేశాలను తనదైన శైలి, ఆధిపత్య ధోరణులతోశాసిస్తున్న అగ్రరాజ్యంలో ప్రతినిధుల సభకు స్పీకర్ ఎన్నిక అత్యంత అనిశ్చితితో కొనసాగిందంటే విస్తుపోయే పరిస్థితి ఎదురవుతోంది. 12సార్లు ఓటింగ్ జరిగినా అభ్యర్థి ఎన్నిక కాకపోవడం అమెరికా 160 ఏళ్ల చరిత్రలో గత వందేళ్లతో పోలిస్తే మొట్టమొదటిసారి అనిఈ స్పీకర్ ఎన్నిక తిరుగుబాట్లతో నడిచిందని చెప్పాలి. ప్రతినిధుల సభలో తమకు ఉన్న స్వల్ప ఆధిక్యతను కూడా కాపాడుకోడానికి రిపబ్లికన్లు పదవీ దాహంతో తిరుగుబాట్లకు పాల్పడినట్లు ఈ ఎన్నిక స్పష్టం చేసింది. రిపబ్లికన్ల పట్టులో ఉన్న హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రతినిధుల సభ)కు నాన్సీ పెలోసీ తర్వాత జరగాల్సిన ఎన్నిక అనివార్యంగా వాయిదాలు పడుతూ వచ్చింది. ఇందుకు సంబంధించి అధికారంలో ఉన్న డెమొక్రాట్లనుంచి గట్టిపోటీయే ఎదురయింది. మైనార్టీ అభ్యర్థిగా హాకీమ్ జెఫ్రీకి సుమారుగా 212 ఓట్లవరకూ వచ్చాయంటే రిపబ్లికన్లకు గట్టిపోటీ ఎదురయినట్లే. ఎన్నికపరంగా ఎన్నడూలేనట్లు ఈసారి రిపబ్లికన్లలో అంతఃపోరు అభ్యర్థికి సమస్యలు తెచ్చింది. కేవలం రిపబ్లికన్లలో ఉన్న అంతర్గతపోరే స్పీకర్ ఎన్నిక నిర్వహణ వాయిదాపడుతూ వచ్చిందనేది నిర్వివాదాంశం. వాస్తవానికి స్పీకర్ పదవికి జరుగుతున్న ఎన్నికల్లోఅభ్యర్థిగా ప్రకటించిన కెవిన్ మెక్‌కార్తీకి మెజార్టీ వచ్చేదే. అయితే 20మంది సభ్యులు ఆయనపై తిరుగుబాటును ప్రకటించడంతో ఎన్నికలో తాత్సారం కొనసాగుతూ వచ్చింది. 15రౌండ్లపాటు జరిగిన ఓటింగ్‌లో చివరకు మెక్‌కార్తీ ప్రతినిధుల సభకు స్పీకర్‌గా ఎన్నిక కాగలిగారు. రిపబ్లికన్ల పట్టులో ఉన్న ప్రతినిధుల సభలో మెక్‌కార్తీ ముందునుంచీ ఆధిక్యంలోనే కొనసాగుతున్నా ఇతరులెవ్వరూపోటీలో ఆయనకు సరితూగలేదు. దీనితో అంతర్గతపోరు ప్రారంభం అయిందని చెప్పాలి. సభలో ఎన్నికైన రిపబ్లికన్లలో 20 మందికిపైగా మెక్‌కార్తీపై తిరుగుబాటు ప్రకటించడం వల్ల రిపబ్లికన్ పార్టీలో అంతర్గత ముసలం జోరందుకుంది. కాలిఫోర్నియా నుంచి సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న మెక్‌కార్తీ చివరకు తన వ్యూహాత్మక వైఖరితో ముందుకుపోవడంతో ఎన్నికకాగలిగారు అదే సెనేట్‌లో అయితే ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ చీఫ్‌గా వ్యవహరిస్తారు. మెక్‌కార్తీకి ఎన్నికకు ముందు 200 మందివరకూ రిపబ్లికన్లు మద్దతు ప్రకటించినా తర్వాత 20మంది రెబెల్స్‌గా మారడంతో ఆయన ఎన్నికలో తీవ్ర అనిశ్చితి ఏర్పడింది. ప్రతినిధులసభకు స్పీకర్ స్వతహాగానే విపక్షం నుంచి ఎన్నికవుతుండటంతో ఈసారి రిపబ్లికన్ల నుంచి కావాల్సిన ఎన్నిక 14వ రౌండ్‌లో ఎన్నిక జరిగినా మెజార్టీ స్వల్పంగా



మెక్‌కార్తీ

తగ్గుదల కనిపించడంతో ఇక అభ్యర్థి ఎన్నిక కష్టమేనని భావించారు. ఇక మెక్‌కార్తీ తన పార్టీ నాయకత్వం కంటే తానేస్వయంగా రంగంలోకి దిగి తన ఎన్నికకు ముగింపు పలికే లక్ష్యంతో తనవ్యూహాలు అమలు చేసాడు. అలబామా నుంచి మైక్‌రోజర్స్, గేట్జ్, రిచర్డ్ హడ్సన్ వంటివారు ఈ ఎన్నికల్లో బాహాబాహీకి దిగి చివరకు ఒకరినొకరు తోసుకోవడం కూడా జరిగింది. హుందాగా వ్యవహరించడం నేర్చుకోండి అంటూ పెద్ద పెట్టున నినాదాలు కూడా చేసుకున్నారు. ఓటింగ్ ప్రారంభించిన మూడోరోజు స్పీకర్ ఎన్నికలో అభ్యర్థికి తిరుగుబాటు అభ్యర్థుల ఓట్లే తగ్గాయి. 430 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలోస్పీకర్‌గా ఎన్నిక కావాలంటే 218ఓట్లు రావాలి. రిపబ్లికన్లకు సభలో స్వల్ప మెజార్టీ ఉంది. దీనితో కెవిన్ మెక్‌కార్తీ సులువుగానే ఎన్నికవుతారని భావించారు. 20మంది తిరుగుబాటు కారణంగా స్పీకర్ ఎన్నిక మూడురోజులుగా తాత్సారం జరుగుతూ వాయిదాలుపడుతూ వచ్చింది. 12సార్లు ఓటింగ్ జరిగినా మెక్‌కార్తీ గెలవలేకపోయారు. 11వ రౌండ్ ఓటింగ్‌కు ముందు ఆసక్తికర సంఘటనలు అనేకం జరిగాయి. మెక్‌కార్తీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న బృందానికి చెందిన నేత మాట్‌గేట్జ్ స్పీకర్‌పదవికి ట్రంప్‌పేరును నామినేట్ చేసారు. బైడెన్‌కు ముందు అమెరికా అధ్యక్షుడుగా పనిచేసిన డొనాల్డ్‌ట్రంప్ పేరును ప్రకటించడంతో సభలో అందరూ విస్తుపోయారు. తీరా ఎన్నికల్లో చూస్తే ట్రంప్‌కు ఒక్క ఓటుమాత్రమే పడింది. అదికూడా ఆయన్ను బలపరిచిన గేట్జ్ వేసిన ఓటు మాత్రమే కావడంతో సభలో అందరూ ఘొల్లున నవ్వారు. తదనంతరం జరిగిన ఓట్లలెక్కింపులో స్పీకర్ పదవి చివరకు మెక్‌కార్తీని వరించింది. అమెరికా చరిత్రలో ప్రప్రథమంగా మొదటిసారి ఓటింగ్‌తో ఎన్నికకాకుండా పలుదఫాలుగా ఎన్నికలు నిర్వహించుకోవాల్సివచ్చింది. చివరకు మెక్‌కార్తీ 222 ఓట్లుసాధించారు. తన ప్రత్యర్థి మైనార్టీ అభ్యర్థికే 212 ఓట్లు లభించడంతో మెక్‌కార్తీ ఎన్నికయినట్లు ప్రకటించారు. వీటిలో 19 నో ఓట్లు వచ్చాయని యుఎస్ హౌస్‌క్లర్క్‌ప్రకటించింది. మొదటి రెండురౌండ్లలో వచ్చిన 19 నోఓట్లు మూడో విడత వచ్చేసరికి 20కి పెరిగాయి. ఒకదశలో ఎన్నిక కావడం కష్టమేనన్న భావన కూడా వ్యక్తం అయింది. 2015లో కూడా మెక్‌కార్తీ ఇదేవిధంగా అతివాదుల తిరుగుబాటుతో పోటీ నుంచి తప్పుకున్నారు. మళ్లీ ఈసారి కూడా ఆయన అభ్యర్థిత్వానికి వ్యతిరేకత వచ్చినా పోటీలో నిలిచి తన వ్యూహాలకు పదును పెట్టి గెలుపును సాధించారు. గతంలో 1855లో ఒకసారి ప్రతినిధుల సభకు స్పీకర్‌ను ఎన్నుకునేందుకు రెండునెలలపాటు ఓటింగ్ జరిగింది. సుమారుగా 133 రౌండ్లు ఎన్నిక నిర్వహించినట్లు చరిత్ర చెపుతోంది. అదేవిధంగా 1923లో ఒకటికంటే ఎక్కువ రౌండ్లతో స్పీకర్ ఎన్నికను నిర్వహించారు. గడచిన వందేళ్లలో స్పీకర్ ఎన్నిక వాయిదాలు పడుతూ పూర్తి చేయడం అనేది ఇదే మొదటిసారి అని చెప్పకతప్పదు. మొత్తంగా చూస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల తరహాలో ప్రతినిధుల సభకు స్పీకర్ ఎన్నిక జరిగిందని చెప్పాలి. అంతర్గతపోరు రిపబ్లికన్లలో కూడా ఎక్కువేనని మరోసారి ఈ ఎన్నిక రుజువుచేసింది. ●

# ప్రతిపక్షాల బలహీనతే అధికార పక్షాల బలం


డాక్టర్ తిరునాహరి శేషు

మరొక పది మాసాలలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకి మూడవసారి ఎన్నికలు జరగబోతున్నాయి. గత రెండు ఎన్నికలలో అధికా భారత రాష్ట్ర సమితి గెలిచి అధికారంలోకి వచ్చింది 2014, 2018 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌తో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని మహాకూటమితో తలపడి భారత రాష్ట్రసమితి సునాయాసంగానే అధికారంలోకి వచ్చింది. రెండు ఎన్నికలలో అప్పటి టిఆర్ఎస్‌కి ఇప్పటి బిఆర్ఎస్‌కి ప్రతిపక్షాల నుండి పెద్దగా పోటీ ఎదురుకాలేదనే చెప్పాలి. కానీ 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధానరాజకీయ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ జరిగే రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. అలాగే గత రెండు ఎన్నికలలో ప్రధానమైన పోటీ టిఆర్ఎస్ కాంగ్రెస్‌ల మధ్య ఉంటే రాబోయే ఎన్నికలలో మూడోపక్షంగా భారతీయ జనతా పార్టీ కొత్త పార్టీగా షర్మిల నాయకత్వంలోని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఎంఐఎం టిడిపితోపాటు ప్రస్తుత శాసనసభలో ప్రాతినిధ్యం లేని వామపక్షాలు బిఎస్‌పి లాంటి పార్టీలు కూడా బలమైన రాజకీయ వ్యూహంతో శాసనసభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. రెండు పర్యాయాలు విజయం సాధించి రాజకీయంగా బలంగా ఉన్న అధికార బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎంతవరకు ఎదుర్కొని మరొకసారి గెలవకుండా నిలువరిస్తాయి. ఈసారి ఏ పార్టీ తెలంగాణలో గెలిచి అధికారంలోకి రాబోతుంది. మూడోసారి టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధిస్తుందా లేక ఏ పార్టీకి మెజార్టీ రాకపోతే యేయే పార్టీలు పొత్తుపెట్టుకుని సంకీర్ణ సర్కారుని ఏర్పాటు చేస్తాయనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున జరుగుతుంది. 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో అధికార బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థి ఎవరనే చర్చ జరుగుతుంది. గత రెండు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ టిఆర్ఎస్‌ని ఎదుర్కొని ఓడిపోయింది. తెలంగాణలో ప్రధాన రాజకీయ ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ బిజెపి ఎవరు అధికారం బిఆర్ఎస్ పార్టీని బలంగా ఎదుర్కొని ఓడించగలుగుతారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతుంది. 2018 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ రెండోసారి ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జరిగిన ఐదు శాసనసభ ఉపఎన్నికలలో ఏ ఒక్క ఎన్నికలో గెలవకపోగా తన ఓటు బ్యాంకుని గణనీయంగా కోల్పోయింది స్థానికసంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రదర్శన పేలవంగానేఉంది. మూడోసారి జరిగే ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ తన అధ్యక్షుడిని మార్చి కొత్త అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేసినా తీరుమరని కాంగ్రెస్ కలిసికట్టుగా ఐక్యంగా పనిచేయకపోవడం కాంగ్రెస్ నాయకులు తమలో తామే కలహించుకుంటూ మరింత బలహీన పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన తర్వాత జరిగిన హుజురాబాద్ మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ దారుణమైన ఓటమినే మూటగట్టుకుంది. ముఖ్యంగా మునుగోడు తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయినా ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి డిపాజిట్ కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ని ఓడిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకి కల్పించలేకపోతుంది. అంతేకాదు పులిమీద పుట్రాల రాష్ట్రంలోని ఏ రాజకీయ పరిణామం జరిగినా అది ఢిల్లీ లిక్కర్ స్కామ్ అయిన ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారమైనా బిఆర్ఎస్ బిజెపిల మధ్య వ్యవహారంగానే మారిపోవడం వలన కాంగ్రెస్ రాజకీయంగా మరింత బలహీనమై మూడోపక్షంగా చేష్టలు ఉడిగి చూస్తుంది. మరొకవైపు బిజెపి 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో తన ఓటు బ్యాంకుని 7.1 శాతం నుండి 19.4శాతానికి పెంచుకొని నాలుగులోక్‌సభ స్థానాలు గెలవటమే కాదు దుబ్బాక హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికలలో గెలిచి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గణనీయమైన ఫలితాలు సాధించడంలో బిజెపి పార్టీశ్రేణులలో ఆత్మవిశ్వాసం పెరగటం, బిజెపి జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెట్టడంతో బిఆర్ఎస్‌కి బలమైన పోటీదారుగా బిజెపి పార్టీ నిలబడుతుంది. మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపి పార్టీ గెలవక



పోయినా బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థిగా నిలిచి రెండవస్థానంలో నిలవటం రాబోయే శాసనసభ ఎన్నికలు నాటికి మరింత బలం పుంజుకొని తానే బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థులు కాగలమని బిజెపి ఆశిస్తుంది. కానీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్‌కి ఉన్నట్లుగా బలమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం గెలిచే బలమైన అభ్యర్థులు దొరకకపోవడం ఆపార్టీ బలహీనతను తెలియచేస్తుంది. కాంగ్రెస్, బిజెపిలు తమ బలహీనతలను అధిగమించి ఎవరు బిఆర్ఎస్‌ని ఓడించి అధికారంలోకి రాగలుగుతారనేది తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్ణయించబోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో అధికార బిఆర్ఎస్ విజయం సాధించింది కానీ రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడిన ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని బలం పుంజుకుంటున్న ప్రతిపక్షాల నుండి ఎదురవుతున్న పోటీని తట్టుకొని మూడోసారి విజయం సాధించడటం అధికార పక్షానికి అంత సులభం కాదనే అభిప్రాయం రాజకీయవిశ్లేషకుల నుండి వ్యక్తమవుతుంది. సంక్షేమ కార్యక్రమాల అండతో కెసిఆర్ చరిష్మాతో మూడోసారివిజయం సాధించాలని అధికార బిఆర్ఎస్ ప్రయత్నిస్తుంటే అంతర్గత సమస్యలతో కాంగ్రెస్‌సంస్థాగత బలహీనతతో బిజెపి బిఆర్ఎస్‌కి దీటైన ప్రత్యామ్నాయంగా ప్రజలలో ఇప్పటికీ నమ్మకం విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిల రాష్ట్ర నాయకత్వాలు రాజకీయాలలో తలపండిన కెసిఆర్‌ని ఏమేరకు ఎదుర్కొని బిఆర్ఎస్ విజయాన్ని ఆపగలుగుతారనే ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం దొరకటం లేదనే చెప్పాలి. ఇప్పటికీ బిఆర్ఎస్ రాష్ట్రంలో 20నియోజకవర్గాలలో సునాయాసంగా గెలిచే అవకాశాలు స్పష్టంగాకనిపిస్తున్నాయి. 51 నియోజకవర్గాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత బిఆర్ఎస్‌కి అపజయమే ఎదురు కాలేదు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ బలమైన పార్టీగా కనిపిస్తుందనటంలో అతిశయోక్తి లేదు. కానీ మునుగోడు ఉపఎన్నికలో గెలుపు కోసం బిఆర్ఎస్ చెమటోడ్చిన తీరు చూస్తుంటే ఆపార్టీదుర్భేద్యమైన కోట ఏమీకాదు అనే అభిప్రాయం కలగకమానదు. గతంలో కంటే ప్రతిపక్షాలు రాష్ట్రంలో బలం పుంజుకున్నాయని భావిస్తున్న కెసిఆర్ హ్యాట్రిక్ విజయంసాధించి జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పడానికి మూడోసారి గెలవటం కోసం అటు ఎంఐఎం సహకారం, ఇటు వామపక్షాలమద్దతు తీసుకోవాలని భావిస్తున్నారు. 1994 నుండి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం కాంగ్రెస్‌పార్టీలు వరుసగా రెండు పర్యాయాలు గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంటే తెలంగాణరాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కూడా బిఆర్ఎస్ రెండు పర్యాయాలు వరుసగా గెలిచి అధికారం నిలబెట్టుకుంది. అదే సంప్రదాయం పునరావృతం అయితే టిఆర్ఎస్ అధికారానికి దూరంగా జరగాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రంలో ప్రధాన పార్టీలు బలంపుంజుకుంటే ఏపార్టీకి మెజార్టీ రానిపరిస్థితి ఏర్పడి సర్కారు ఏర్పడే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్‌కి 104 మంది ఎమ్మెల్యేలు మిత్రపక్షం ఎంఐఎంకి ఏడుగురు ఎమ్మెల్యేలుంటే రాష్ట్ర శాసనసభలో ఈ రెండుపార్టీల ప్రాతినిధ్యం 93శాతంగా ఉంది. అయితే రాబోయే శాసనసభ ఎన్నికలలో ఎంఐఎం తన పట్టు నిలుపుకునే అవకాశం ఉంది. కానీ బిఆర్ఎస్ అసెంబ్లీలో తన ప్రాతినిధ్యాన్ని ఈ స్థాయిలో నిలుపుకోలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ గత రెండు ఎన్నికలలో గెలిచిన 20అసెంబ్లీ స్థానాలకంటే మెరుగైన ఫలితాలు సాధించినా బిజెపి ప్రస్తుతం తనకున్నముగ్గురు శాసనసభ్యుల బలాన్ని పెంచుకున్నా వైయస్సార్ తెలంగాణ పార్టీ బహుజన సమాజ్ పార్టీ తెలుగుదేశం పార్టీలు బోణికొట్టినా టిఆర్ఎస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అయిన 60 అసెంబ్లీ స్థానాలు గెలవలేని పక్షంలో రాష్ట్రంలో మొదటిసారి సంకీర్ణ సర్కారు ఏర్పడే అవకాశంలేకపోలేదు. టిఆర్ఎస్ గత రెండు ఎన్నికలలో ఏకపక్ష విజయాలు సాధించడం వలన పూర్తిస్థాయి మెజార్టీ సాధించింది. పశ్చిమబెంగాల్ తరహాలో మమతా బెనర్జీ మూడోసారి గెలిచి అధికారంలోకి వచ్చిన విధంగానే బిఆర్ఎస్ కూడా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని కెసిఆర్ నమ్ముతున్నారు. ఎలక్షన్ ఇంజినీరింగ్ సోషల్ ఇంజినీరింగ్‌తో ప్రతికూలతను కూడా అనుకూలంగా మార్చుకొని గుజరాత్‌లో విజయం సాధించిన విధంగానే తెలంగాణలో కూడా పాగా వేయాలని బిజెపి చూస్తుంది. అలాగే ఎలాంటి ప్రయత్నం, కష్టం పోరాటం లేకుండా హిమాచల్‌ప్రదేశ్‌లో విజయం సాధించిన విధంగానే చాపకిందనీరులాగా తెలంగాణలో కూడా విజయం సాధించాలని కాంగ్రెస్ ఆశిస్తుంది. అయితే మరొకసారి బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిస్తే ఆ గెలుపు టిఆర్ఎస్ బలం కంటే ప్రతిపక్షాల బలహీనతగానే భావించాలి. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 212, మృతులు-2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,79,761

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 212 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,761 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,534 మంది కోలుకోగా 2509మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,718కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,780కి చేరగా,79,88,228 మంది వరకు కోలుకున్నారు.1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,28,800కి చేరింది. అందులో 67,55,814మంది కోలుకున్నారు.71,565మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,232 చేరింది.అందులో 40,31,646మంది కోలుకున్నారు.40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,494కి చేరింది.అందులో 35,56,366 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

## రామాలయాన్ని విద్వేష భూమిలో నిర్మిస్తున్నారు

### రామజన్మభూమిపై ఆర్‌జెడి నేత వివాదాస్పద వ్యాఖ్యలు



**పాట్నా, జనవరి 7:** ఆర్‌జెడి బీహార్‌శాఖ అధ్యక్షుడు జగదానంద్‌సింగ్ అయోధ్య లోని రామజన్మభూమిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. విద్వేష భూమిలో రామాలయాన్ని నిర్మిస్తున్నారని జగదానంద్‌సింగ్ అన్నారు. ఆలయాన్ని నిర్మించే స్థలాన్ని ఉద్దేశిస్తూ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాము 'హేరామ్'ను నమ్ముతామని, జై శ్రీరామ్‌ని కాదని ఆయన అన్నారు. కేంద్ర హోంమంత్రి ఇటీవల త్రిపురలో మాట్లాడుతూ రామాలయం వచ్చే ఏడాది జనవరి 1నాటికి సిద్ధమవుతుందని చెప్పిన నేపధ్యంలో జగదానంద్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. రామాలయాన్ని విద్వేష భూమిలో నిర్మిస్తున్నారని, అంతఃపురంలో ఖైదీని చేస్తున్నారని, రాముడు ఇప్పుడు ప్రజల హృదయాలను వదిలేసి ఆల యంలో కూర్చుంటాడా? అని జగదానంద్‌సింగ్ ప్రశ్నించారు. రాముడు దేశం అంతటికీ చెందినవాడు కాదా? భారత దేశ ప్రజల హృదయాల నుంచి రాముడిని ఎవరూ లాక్కోలేరు, రాళ్లతో నిర్మించిన విలాస వంతమైన భవనానికి పరిమితం చేయలేరు, శ్రీరాముడు అయోధ్యలోగానీ, లంకలోగానీ లేడు. శబరి గుడిసెలో ఉన్నాడు అని జగదానంద్‌సింగ్ అన్నారు.

## పార్లమెంట్‌కు వెళ్లేందుకు భయమేస్తోంది

### ప్రధాని మోడీ గతంలో చేసిన ఓ వ్యాఖ్యపై ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ ఛలోక్తి



**పూణె, జనవరి 7:** శరద్ పవార్ నా చేతిని పట్టుకొని రాజకీయాల్లోకి నడిపించారని అంగీకరించడానికి నాకు ఎలాంటి సందేహం లేదు అని 2016లో ఒకరు తన గురించి వ్యాఖ్యానించారని, ఆ మాటలు గుర్తొస్తే తనకు పార్లమెంట్‌కు వెళ్లేందుకు భయమేస్తోందని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ సంచలన ప్రకటన చేశారు. ప్రధాని మోడీ పేరును నేరుగా ప్రస్తావించకుండా, ఆయన అన్న మాటల్ని పరోక్షంగా గుర్తు చేస్తూ పవార్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మహారాష్ట్రలోని పింప్రిలో జరిగిన ప్రముఖ మరాఠీ సదస్సులో పవార్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సదస్సులో పాల్గొన్న కేంద్ర మాజీ హోంమంత్రి సుశీల్‌కుమార్ షిండే మాట్లాడుతూ...తాను పవార్ స్కూల్‌లోనే రాజకీయ పాఠాలు నేర్చుకున్నాన్నారు. పవార్‌కు మరాఠీలంటే ఎంతో ప్రేమ అని, వారి కోసం ఎప్పుడు ఏ వక్తకంతో వస్తారో ఊహించలేక పోయేవాళ్లమని షిండే అన్నారు. షిండే తనను పొగడ్తల్లో ముంచెత్తడంపై ఆ తర్వాత ప్రసంగించిన పవార్ స్పందించారు. నా దగ్గర పాఠాలు నేర్చుకున్నానని షిండే అన్నారు.నాకు భయం వేస్తోంది. ఎందుకంటే..రాజకీయాల్లో ప్రవేశించడానికి నా చేతిని పట్టుకున్నానని ఒకరు గతంలో అన్నారు. అప్పటి నుంచి పార్లమెంట్‌లో అడుగు పెట్టాలంటేనే భయంగా ఉంది అని పవార్ ఛలోక్తి విసిరారు. ప్రధానిమోడీ 2016లో పూణెలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ శరద్‌పవార్ నా చేతిని పట్టుకొని రాజకీయ ప్రవేశంలో నడిపారని అంగీకరించడానికి తనకు ఎలాంటి అనుమానం లేదని అన్నారు.

## కాంగ్రెస్‌నేత కూడా జరిమానా కట్టారు

### బిజెపి నేత అమిత్ మాలవీయ



**న్యూఢిల్లీ, జనవరి 7:** విమానంలో ఓ మహిళపై సహ ప్రయాణికుడొకరు మూత్ర విసర్జన చేసిన ఘటన దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఇప్పుడు బిజెపినేత ఒకరు కాంగ్రెస్‌లో ప్రజాదరణ ఉన్న ఓ నేతనుద్దేశిస్తూ చేసిన విమర్శలు చర్చనీయాంశం మారాయి. కాంగ్రెస్‌లో ప్రజాదరణ ఉన్న నేతల్లో రెండో స్థానంలో కన్నయ్యకుమార్ ఉన్నారని, ఆయన 2015లో జెఎన్‌యులో చదివేటప్పుడు బహిరంగ మూత్ర విసర్జన చేసినందుకు ఆయనపై రూ.3000 జరిమానా కూడా కట్టారని బిజెపి నేత అమిత్ మాలవీయ ఆరోపించారు. 2015, జూన్ 10నతిం సంఘటన జరిగినట్లు చెబుతున్నారు. ఆ సమయంలో కన్నయ్య కుమార్ ఎఐఎస్‌ఎఫ్ అనే విద్యార్థి సంఘం నేతగా ఉన్నారు. ఆ సమయంలో కన్నయ్య యూనివర్సిటీ ప్రాంగణంలో బహిరంగ మూత్ర విసర్జన చేయగా, ఓ విద్యార్థిని గుర్తించి నిలదీశారని, అందుకు ఆమెపై కన్నయ్య ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరించారని మాలవీయ తెలిపారు. జరిగిన ఘటనపై ఆ విద్యార్థిని జెఎన్‌యు అధికారుల దృష్టికి తేగా, జరిమానా విధించారని మాలవీయ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆ సందర్భంగా ఆ విద్యార్థిని కన్నయ్యను నకిలీ విప్లవ కారుడని విమర్శించారని మాలవీయ గుర్తు చేశారు. కాగా, ఈ ఆరోపణలను గతంలో కన్నయ్య ప్రాతినిధ్యం వహించిన ఎఐఎస్‌ఎఫ్ ఖండించింది. కన్నయ్య ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే బిజెపి నేత ఈ ఆరోపణ చేశారని ఆ సంస్థ పేర్కొంది. మరోవైపు కాంగ్రెస్‌లో కన్నయ్యకున్న ప్రజాదరణ గురించిన తన వ్యాఖ్యలపై మాలవీయ వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఓ సందర్భంగా మాట్లాడుతూ తమ పార్టీలో అత్యధిక ప్రజాదరణ ఉన్న నేతల్లో రాహుల్‌గాంధీ మొదటి స్థానంలో ఉండగా, కన్నయ్యది రెండో స్థానమని పేర్కొన్నారని మాలవీయ గుర్తు చేశారు.

## పంజాబ్‌లో కీలక పరిణామం..

## మంత్రి పదవికి ఆప్ నేత ఫౌజా సింగ్ రాజీనామా



**ఛండీగఢ్, జనవరి 7:** పంజాబ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఆహారశుద్ధి, ఉద్యానవన శాఖ మంత్రి ఫౌజా సింగ్ సరారీ తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే వైదొలుగుతున్నట్లు తెలుపుతూ తన రాజీనామా లేఖను సమర్పించారు సరారీ. తాను పార్టీకి నమ్మకమైన సైనికుడినని, పార్టీలోనే కొనసాగుతనని స్పష్టం చేశారు.

అయితే తనపై అవినీతి ఆరోపణలు వచ్చిన కొన్ని నెలల్లోనే రాజీనామా చేయడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. మంత్రి ఫౌజా సింగ్ సరారీపై నాలుగు నెలల క్రితం అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆయన ఓఎస్‌డి తర్సెమ్ లాల్ కపూర్‌తో మాట్లాడిన ఓ ఆడియో వెలుగులోకి రావడం మంత్రిని ఇరుకునపెట్టింది. ఆహారధాన్యాల కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు తీసుకునే విషయంపై ఇరువురు మాట్లాడుత కున్నట్లు ఆ ఆడియోలో బయటపడింది. దీంతో మంత్రితో పాటు ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఫౌజాను మంత్రివర్గం నుంచి తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. అయితే ఆ ఆరోపణలను ఖండించారు ఫౌజా.

# నిరుద్యోగానికి ఛాంపియన్‌గా హర్యానా



**న్యూఢిల్లీ, జనవరి 7:** బిజెపి ప్రభుత్వ పాలనలోని హర్యానాలో నిరుద్యోగం ఛాంపియన్‌గా మారిందని నిరుద్యోగానికి ఛాంపియన్‌గా ఇపుడు హర్యానా నిలుస్తోందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి వంటివే చిన్న, మధ్యతరగతి వ్యాపారులను ఛిన్నాభిన్నం చేసాయన్నారు. హర్యానాలో భారత్‌జోడో యాత్ర సందర్భంగా రాహుల్ అధికార బిజెపి, ఎన్‌డిఎ ప్రభుత్వం మోడీపై విమర్శల దాడిచేసారు. హర్యానాలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వంపై విమర్శలు సంధించిన రాహుల్ నిరుద్యోగం ఛాంపియన్‌గా హర్యానా అందరినీ అధిగమించిందని ఎద్దేవాచేసారు. సోషల్‌సైన్సెస్, టెక్నాలజీ రంగాలకు సంబంధించిన పలువురుప్రముఖులు రాహుల్ జోడో యాత్రలో పాల్గొన్నారు. 2022లో హోల్‌బర్గ్ పురస్కారం పొందిన ప్రొఫెసర్ షీలాసెన్ జాస్నాఫ్, ప్రొఫెసర్ జే హెచ్ జాసనాఫ్, వారణాశి చరిత్ర ప్రొఫెసర్ డా.మహ్మద్ ఆరిఫ్ వంటిప్రముఖులు ఈ యాత్రలో రాహుల్‌గాంధీ వెంట నడిచారు.

### జోడోయాత్రలో రాహుల్ గాంధీ

హర్యానానుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూపీందర్‌సింగ్ హుడా, కుమారి సెల్జా, దీపేందర్‌సింగ్ హుడా, కరణ్‌సింగ్ దలాల్, ఉదయ్‌భాన్, కుల్దీప్‌శర్మ తదితరులు రాహుల్ యాత్రలో కలిసి నడిచారు. వచ్చే మరికొన్నిరోజులపాటు కర్నాల్, కురుక్షేత్ర, అంబాలాజిల్లాల్లోపర్యటించి తదనంతరం పంజాబ్‌లోప్రవేశిస్తుంది. రాహుల్‌భద్రతా ఏర్పాట్లపై లోపాలను కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ ఎత్తిచూపించారు. దీనితో హర్యానా హోంమంత్రి అనిల్‌విజ్ వెంటనే స్పందించి రాహుల్‌యాత్రకు భారీ బందోబస్తుఏర్పాట్లుచేసామని రాష్ట్రం మొత్తం కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసినట్లు తెలి పారు. ఇప్పటివకూ 3122 కిలోమీటర్లు కవర్ చేసినట్లు కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. 108 రోజులపాటు నడిచిన ఈయాత్ర 49జిల్లాలను తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలితప్రాంతాన్ని కవర్ చేసింది. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ హర్యానా మొదటిదశ, ఢిల్లీల్లో పూర్తి చేసుకుంది.

# వారణాసి నుంచి దిబ్రూగఢ్‌కి రివర్ క్రూయిజ్

### 13న ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**లక్నో, జనవరి 7:** ఉత్తరప్రదేశ్‌లోని పుణ్య క్షేత్రం వారణాసి నుంచి బంగ్లాదేశ్ మీదుగా అసోంలోని డిబ్రూగఢ్ వరకు 4వేల కిలోమీటర్ల సుదీర్ఘ రివర్ క్రూయిజ్‌ను జనవరి 13న ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. గంగా విలాస్ క్రూయిజ్ పేరుతో ఈ నౌక వారణాసి నుంచి బంగ్లా మీదుగా అస్సాంలోని దిబ్రూగఢ్‌కు 3200 కిలోమీటర్లు ప్రయాణిస్తోంది. ఈ విలాసవంతమైన నౌకా ప్రయాణాన్ని జనవరి 13న ప్రధాని మోడీ పచ్చ జెండా ఊపి ప్రారంభించనున్నారు. 50 రోజుల పాటు 27 నదులగుండా ఈ లగ్జరీ క్రూయిజ్ సాగనుంది. అంతేకాకుండా ఈ క్రూయిజ్ షిప్ పర్యాటకులకు ప్రపంచ వారసత్వ ప్రదేశాలతో సహా 50 వారసత్వ సంపదలుగా భావించే ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించడానికి అవకాశం కల్పిస్తోంది. దాంతో పాటు అదనంగా సుందర్బన్స్ డెల్టా, కజిరంగా నేషనల్ పార్క్‌తో పాటు జాతీయ పార్కులు, అభయారణ్యాల గుండా కూడా ఈ షిప్ వెళ్లనుంది. గంగా విలాస్ క్రూజ్ గాజీపూర్, బక్సర్, పాట్నా మీదుగా కోల్‌కతా చేరుకుంటుంది. ఈ నౌక గంగ, బ్రహ్మపుత్ర నదులపై సాగుతుంది. సంగీతం, సాంస్కృతం కార్యక్రమాలు, జిమ్, స్పా, అబ్జర్వేటరీ మొదలైనవి ఈ క్రూయిజ్ జర్నీని ఆస్వాదించడానికి అందుబాటులో ఉంచారు. ప్రపంచ వారసత్వ ప్రదేశాలు, వన్యప్రాణులు అభయారణ్యాలు, కాజిరంగా, సందర్బన్ నేషనల్ పార్క్‌లలో కూడా ఓడ ఆగుతుంది. క్రూయిజ్ షిప్‌లో అపార్ట్‌మెంట్‌ను మెటా ఉద్యోగి12యేళ్ల పాటు లీజుకు తీసుకున్నాడు . ఈ నౌక 20వ తేదీన ఫరక్కా, ముర్షిదాబాద్ మీదుగా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశించి 15 రోజుల పాటు బంగ్లాదేశ్‌లో ప్రయాణిస్తుంది. తర్వాత మళ్లీ శివసాగర్ సమీపంఒల భారత సరిహద్దులోకి ప్రవేశిస్తుంది. జనవరి 13న ప్రారంభించనున్న డ్రైవింగ్ కార్యక్రమానికి అన్ని సన్నాహాలు చేసినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.

# జల్లికట్టుకు తమిళనాడు ప్రభుత్వం పచ్చజెండా



**చెన్నై, జనవరి 7:** సంక్రాంతి పండుగ అంటేనే సంస్కృతి, సంప్రాదాయలు, సరదాలు సంబురాలు..దక్షిణాది రాష్ట్రాల్లో సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. తాజాగా తమిళనాడుకు చెందిన సాంప్రదాయ క్రీడ జల్లికట్టుకు స్టాలిన్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జల్లి కట్టు అంటేనే ఎద్దులను మచ్చిన చేసుకోవడం, ఇందుకు ఏ ఆయుధాన్ని ఉపయోగించకుండా తమ నేర్పుతో ఎద్దులను లొంగదీసుకుంటారు. అయితే ఈ సాంప్రదాయ జల్లికట్టుని తమిళనాడుతో పాటు ఎపిలోని చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో కనుమ పండుగ నాడు నిర్వహిస్తారు. వాస్తవానికి ప్రతియేటా జనవరి మొదటి రోజు నుంచే పుదుక్కోటై నుంచి జల్లికట్టు సందడి మొదల వుతుంది. అయితే జల్లికట్టు నిర్వహణకు అధికారుల నుంచి అనుమతులు నిరాకరణ కారణంగా ఇప్పటి వరకూ జల్లికట్టు పోటీలు మొదలు కాలేదు. సుప్రీంకోర్టులో తీర్పు రిజర్వ్‌లో ఉన్న కారణంగా జల్లికట్టు పోటీల నిర్వహణపై ప్రభుత్వం సందిగ్ధంలో ఉంది. జల్లికట్టు కసం రాష్ట్రంలో ఆందోళనలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలతో జల్లికట్టు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. నేటి నుంచి జరుగనున్న జల్లికట్టు పోటీలు జరుగనున్నాయి. పోటీలను వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులకు కొన్ని సూచనలు చేశారు. తప్పనిసరిగా కొవిడ్ వ్యాక్సినేషన్,నెగెటివ్ సర్టిఫికెట్‌లు ఉండాలని పేర్కొంది. అంతేకాకుండా వీక్షకుల సంఖ్యను కూడా పరిమితం చేసింది ప్రభుత్వం మూడు వందలకు మించకుండా ఆంక్షలు విధించింది. జల్లికట్టు పోటీల నిర్వహణకు తప్పనిసరిగా కలెక్టర్ అనుమతి ఉండాలని పేర్కొంది. తమిళనాడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే జల్లికట్టు పోటీలకు ప్రాధాన్యతుంది. జనవరి 15న అన్యాపురం, 16న పాలమేడు, 17న అలంగా నల్లూరులో పోటీలను నిర్వహించడానికి నిర్వాహకులు రెడీ అవుతున్నారు. అయితే ఈ మూడు చోట్ల మరింత జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిది. తొలిసారిగా చెన్నైలో జల్లికట్టు పోటీలకు ప్రయత్నాలు చేస్తున్నారు ప్రముఖ నటుడు రాజకీయ నేత కమల్ హాసన్. ఎంఎంఎం తరపున చెన్నైలో జల్లికట్టు పోటీలు నిర్వహించాలని కమల్ హాజన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వాన్ని అనుమతులు కోరారు.ఒకవేళ స్టాలిన్ ప్రభుత్వం కనుక అనుమతులు ఇస్తే, తొలిసారిగా జల్లికట్టు పోటీలు చెన్నై మహానగరంలో జరుగనున్నాయి.

# జమ్మూకశ్మీర్‌లో ఆజాద్‌కు షాకిచ్చిన కీలక నేతలు



**శ్రీనగర్, జనవరి 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన' భారత్ జోడో యాత్ర' జమ్మూకశ్మీర్‌లో ప్రవేశించే ముంగిట ఆ పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చింది. గతేడాది అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్‌ను వీడి జమ్మూకశ్మీర్‌లో కొత్త పార్టీ పెట్టిన సీనియర్ నేత గులాం నబీ ఆజాద్‌కు షాక్ తగిలింది. ఆజాద్ స్థాపించిన డెమోక్రటిక్ ఆజాద్ పార్టీ (డిఎపి)లో చేరిన ఆయన విధేయులు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. జమ్మూకశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి తారా చంద్, మాజీ మంత్రి పీర్జాదా మొహమ్మద్ సయీద్ సహా 17 మంది కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగొచ్చారు. చాంద్, బల్వాన్ సింగ్ గులాం నజీ ఆజాద్‌కు విధేయులు. ఆజాద్ తోపాటు కాంగ్రెస్‌ను వీడిన వీరు ఆయన నెలకొల్పిన డిఎపిలో చేరారు. అయితే రాష్ట్రంలో డిఏపి సెక్యులర్ ఓట్లను చీల్చే ప్రమాదం ఉందని, దానివల్ల బిజెపి బలోపేతం అవుతుందని భావించిన నేతలు తిరిగి సొంత గూటికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. వీరంతా ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు కేజి వేణుగోపాల్, జైరాం రమేశ్, ఎఐసిసి రాష్ట్ర ఇన్‌ఛార్జ్ రజనీ పాటిల్ సమక్షంలో తిరిగి సొంత గూటికి వచ్చారు. ఆజాద్‌తో స్నేహంవల్లే కాంగ్రెస్‌ను వీడి తాము తప్పు చేశామని నేతలు ఈ సందర్భంగా పేర్కొ న్నారు. భారత్ జోడో యాత్ర మరి కొన్ని రోజుల్లో జమ్మూకశ్మీర్‌లో ప్రవేశిస్తున్న నేప థ్యంలో ఈ పరిణామం కాంగ్రెస్‌కు కొత్త ఉత్సా హాన్ని ఇచ్చింది. నేషనలిస్ట్ కాంగ్రెస్, పిడిపి అధి నేతలు ఫరూక్ అబ్దులా, మెహబూబా ముఫ్తీ, శ్రీనగర్‌లో ఈ యాత్రలో రాహుల్‌తో కలిసి నడుస్తామని ప్రకటిం చారు.దాంతో, జమ్మూకశ్మీర్‌లో రాజకీయ పరిణామాలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారబోతున్నాయి. కొత్త పార్టీతో ముందుకెళ్లాలని చూసిన ఆజాద్‌కు, అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపికి ఇది మింగుడు పడబోదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీహార్‌లో కులాలసర్వే ప్రారంభం

### రెండుదశల్లో కులగణనకు ప్రణాళిక మార్చినాటికి పూర్తి సర్వే నివేదిక



**పాట్నా, జనవరి 7:** బీహార్‌లోని నితీష్‌కుమార్ ప్రభుత్వం కుల గణనను చేపట్టింది. శనివారం నుంచే ప్రారంభించిన ఈసర్వే ఒక చరిత్రాత్మక సర్వే అని డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ అన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అందుతున్న సంక్షేమపథకాలు క్షేత్రస్థాయికి వెళుతున్నదీ లేనిదీ కూడా తెలుస్తుందని ఆయన అన్నారు. బీహార్‌రాష్ట్రం మొత్తం ఈ సర్వే ప్రారంభం అయింది. మహాఘట బంధన్‌ప్రభుత్వం ఆధ్వర్యంలో బీహార్‌చరిత్రలో మొట్టమొదటిసారి కులగణన జరుగుతోంది. ఈ సర్వేద్వారా ప్రభుత్వం మొత్త ంశాస్త్రీయ వివరాలను సేకరిస్తోంది. ప్రజలకు చేపట్టే అభివృద్ధి, సంక్షేమపథకాలు క్షేత్రస్థాయికి వెళుతున్నదీ లేనిదీ కూడా తెలుస్తుందని ఆర్‌జెడి అదినేత చెప్పారు. భారతీయ జనతాపార్టీ పేదల వ్యతిరేకపార్టీ అని నిరంతరం కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చిందని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ చొరవతోనే ఈ సర్వే ప్రారభం అయిందని ఆయన అన్నారు. కులగణనను సత్వరమే చేపట్టాలని కూటమిలోని మిత్రపక్ష పార్టీలు కూడా నితీష్‌కుమార్‌పై ఒత్తిడి తెచ్చాయి. బీహార్‌లో రెండుదశల్లో ఈసర్వే పూర్తిచేస్తారు. మొదటిదశలో అన్ని కుటుంబాలను కూడా సర్వేలో చేరుస్తారు. ఈనెల 21వ తేదీ వరకూ ఈ సర్వే చేస్తారు. రెండోదశ సర్వే మార్చిలో ప్రారంభిస్తారు. అన్ని కులాలు ఉపకులాలసర్వే ఇందులో జరుగుతుంది. ఈసర్వేతో వివిధ వెనుకబడిన తరగతుల ఆర్థికస్థితిగతులు కూడా తెలుస్తాయని చెపుతున్నారు. తొలివిడతగా పాట్నాలోని బ్యాంక్‌రోడ్‌ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగులు సర్వేనిర్వహించారు. మొత్తం పాట్నా జిల్లాలోని 12,696 బ్లాక్‌లలోను ఈసర్వేను పూర్తిచేస్తామని పాట్నా కలెక్టర్ చంద్రశేఖర్‌సింగ్ తెలిపారు. మార్చినాటికే ఈ కులలాల సర్వే పూర్తిచేస్తామని, రాష్ట్రప్రభుత్వం ఈ కసరత్తు కోసం 500 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వంలోని సాధారణపరిపాలనశాఖ ఈ సర్వేను పర్యవేక్షిస్తోంది. నోడల్ ఏజెన్సీగా కూడా వ్యవహరిస్తోంది.

# ఎన్నికల బాండ్లతోనే టిఎంసికి భారీ విరాళాలు!



**కోల్‌కత్తా, జనవరి 7:** తృణమూల్‌కాంగ్రెస్ పార్టీకి వస్తున్న రాబడుల్లో 96 శాతం ఎన్నికల బాండ్లద్వారానే సమకూరింది. పార్టీ ఎన్నికల సంఘానికి ఇచ్చిన వార్షిక ఆడిట్ నివేదికలోనేఈ అంశాన్ని స్పష్టంచేసింది. బాండ్లద్వారా వచ్చిన రాబడులు గత ఏడాది 42 కోట్లుగా ఉంటే 2022లో ఆ మొత్తం 528.14 కోట్లకుపెరిగింది. ఎన్నికల బాండ్లరూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. పార్టీ విడుదలచేసిన ఈ నివేదికప్రకారంచూస్కేత టిఎంసి మొత్తం ఆదాయం గత ఏడాది 545.74 కోట్లరూపాయలుగా చూపించింది. వీటిలో 528.14 కోట్లు ఎన్నికల బాండ్ల ద్వారానే సమకూరింది. 14.36 కోట్లు ఫీజులు, చందాలు, పార్టీ క్రియా శీలక, ప్రాథమిక కార్యకర్తలనుంచి సేకరించిన వసూళ్లనుంచి వచ్చింది. టిఎంసి వరంగా 42కోట్లు ఎన్నికల బాండ్లనుంచి వస్తే ఈ ఏడాది భారీ మొత్తం వచ్చింది. టిఎంసి వ్యయం 132.52 కోట్లుగా ఉంది. ఆ మొత్తం గత ఏడాది 268.33కోట్లుగా ఉంది.



## నిత్యావసరాలపై అధిక ధరల మోత

### ఆందోళనలో పాకిస్తాన్ ప్రజలు

### వార్షిక ధరల పెరుగుదల 30.60 శాతంగా నమోదు

**ఇస్లామాబాద్, జనవరి 7:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌లో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నట్లు తాజా వార్తా కథనాల ద్వారా తెలుస్తోంది. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ లెక్కల ప్రకారం వార్షిక ధరల పెరుగుదల 30.60 శాతంగా నమోదైంది. ఇప్పటికే చికెన్, గోధుమ పిండి ధరలు విపరీతంగా పెరగగా, తాజాగా వంటనూనెలు, నెయ్యి ధరలు అధికమయ్యాయి. మార్చి మూడో వారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుండటంతో ఆ దేశ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆ సమయంలో వంట నూనెలు, నెయ్యికి 25 శాతంమేర అధిక డిమాండ్ ఉంటుంది. ఆలోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశ ఆర్థికనిపుణులు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

ఇప్పటికే వంట నూనెలు, నెయ్యి ధరలు లీటర్‌కు సగటున రూ.26 చొప్పున పెరిగాయి. రానున్న రోజుల్లో మరో రూ.20 వరకూ పెరగవచ్చునని అంచనా. దిమాండ్‌కు తగినంతగా సరఫరా లేకపోవడం వల్లే నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. పాకిస్థాన్ ప్రజలు వినియోగించే వంటనూనెల్లో 90 శాతం దిగుమతులపైనే ఆధారపడ్డారు. ప్రస్తుతం ఆ దేశాన్ని నిధుల కొరత వేధిస్తుండటంతో అవసరానికి సరిపడా దిగుమతి చేసుకోలేకపోతున్నారు. ప్రస్తుతమున్న నిల్వలు మూడు, నాలుగు వారాలకు మాత్రమే సరిపోతాయని సరఫరాదారులు చెబుతున్నారు. ఈలోగా దిగుమతులు రాకపోతే ధరలు మరింత పెరగనున్నట్లు వారు తెలిపారు. పాకిస్థాన్ కస్టమ్స్ గోదాముల్లో 3,58,000 టన్నుల వంటనూనె ఉన్నది.అయితే, దానిని మార్కెట్లోకి విడుదల చేయాలంటే బ్యాంకులు లెటర్ ఆఫ్ క్రెడిట్స్ క్లియర్ చేయాలి. పాకిస్థాన్‌లో ఈ వారం ధరల పెరుగుదలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చికెన్ 16.09శాతం,బాస్మతి బియ్యం 5.16శాతం, గోధుమ పిండి 4.87, అరటిపళ్ల 2.97, ఉల్లిగడ్డలు 2.65, రొట్టెలు1.24, ఉప్పు 1.07 శాతం పెరిగాయి.

## గుజరాత్‌లో చెక్ డ్యామ్‌కు మోడీ తల్లి పేరు



**అమ్మదాబాద్, జనవరి 7:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి హీరాబెన్ మోడీ ఇటీవల కన్నుమూసిన విషయం విదితమే. ఆమెకు నివాళిగా గుజరాత్‌లోని ఓ చెక్ డ్యామ్‌కు ఆమె పేరు పెట్టనున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. దాదాపు రూ.15 లక్షలతో రాజ్‌కోట్-కలావడ్ రోడ్డులోని వాగుదాడ్ గ్రామ సమీపంలో న్యారీ నది వద్ద ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. గిర్ గంగా పరివార్ ట్రస్ట్ ఈ డ్యామ్ నిర్మాణ బాధ్యతలను చూసుకుంటోంది. బుధవారం స్థానిక ఎమ్మెల్యే దర్శితాషా, రాజ్‌కోట్ మేయర్ ప్రదీప్ దావ్ సమక్షంలో భూమి పూజ నిర్వహించారు. ప్రధాని మోడీ తల్లికి నివాళిగా ఈ చెక్ డ్యామ్‌కు హీరాబా స్మృతి సరోవర్ అని నామకరణం చేయనున్నట్లు ప్రకటించారు గిర్‌గంగా పరివార్ ట్రస్ట్ వాళ్లు. తద్వారా అయిన వాళ్లు దూరమైనప్పుడు ఓ మంచి పని చేయాలనే ఆలోచన మరికొందరిలో కలుగుతుదని ఆశిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు ప్రకటించారు. గిర్ గంగా పరివార్ ట్రస్ట్, పూర్తిగా విరాళాల సేకరణతోనే గత నాలుగునెలల్లో 75 చెక్ డ్యామ్‌లు కట్టించింది. ప్రస్తుత డ్యామ్ నాలుగు వందల ఫీట్ల పొడవు, 150ఫీట్ల వెడల్పు ఉంటుందని, ఒక్కసారి డ్యామ్ నిండితే తొమ్మిది నెలల వరకు నీరు ఎండిపోదని, చుట్టుపక్కల గ్రామాలకు నీటి సమస్య తీరనుందని ట్రస్ట్ నిర్వాహకులు ప్రకటించారు.




## అమెరికాలో టీచర్‌పై ఆరేళ్ల విద్యార్థి కాల్పులు

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికాలోని ఓ ఎలిమెంటరీ స్కూల్‌లో దారుణం చోటు చేసుకుంది. ఆరేళ్ల వయసున్న విద్యార్థి ఒకరు గన్‌తో తన టీచర్‌పై కాల్పులు జరిపాడు. దీంతో తీవ్రగాయాలపాలైన టీచర్‌ను మిగతా టీచర్లు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఈ టీచర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వివరించారు. ఈఘటనలో విద్యార్థులు ఎవరికీ ఏమీ కాలేదని టీచర్లు తెలిపారు. వర్జీనియా రాష్ట్రంలోని రిచ్నెక్ ఎలిమెంటరీ స్కూలులో శుక్రవారం నాడు ఈ దారుణం చోటు చేసుకుంది. కాల్పులు జరిపిన కుర్రాడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ప్రాథమిక విచారణలో తేల్చారు. ఆ కుర్రాడి చేతికి గన్ ఎలా వచ్చిందనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై సిటీలోని స్కూళ్ల సూపరింటెండెంట్ జార్జి పార్కర్ స్పందిస్తూ, ఆరేళ్ల బాటు గన్‌తో కాల్పులు జరిపాడన్న వార్త తనను షాక్‌కు గురిచేసిందని అన్నారు. టీనేజ్ పిల్లలకు తుపాకులు అందుబాటులోలేకుండా చూడాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా గతేడాది అమెరికాలో జరిగిన తుపాకీ కాల్పుల ఘటనల్లో 44వేల మంది చనిపోయారని అధికారులు చెప్పారు. ఇందులో దాదాపు సగం హత్యలు, ప్రమాదాలు, ఆత్మరక్షణ కోసం జరిగినవి కాగా, మరో సగం ఆత్మహత్యలని పేర్కొన్నారు.

## 66.81 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

### 67.10 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా,జనవరి 7:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ మహమ్మారిగానే విస్తరిస్తోంది. శనివారం నాటికిమొత్తం 66.81 కోట్లమందికికరోనాసోకినట్లు తేలింది. వారిలో చికిత్స పొందుతూ 67.10 లక్షలమందిచనిపోయారు. మరో 44,684 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.19 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.86లక్షలమంది చనిపోయారు. మరో 7429 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.19 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.82 లక్షల మందిచనిపోయారు. మరో 10,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.66 కోట్లవరకూ ఉన్నాయి. మరో 37.74 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 20.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.15 లక్షలమందిచనిపోయారు. మరో 15,6896 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.44కోట్లకుపైగా ఉంటే మరో 1.30 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనాకేసులు 6.71 కోట్లకుపైగా నమోదుకాగా 13.43 లక్షలమంది చనిపోయారు. మరో 10,335 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,371 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,44,588 మంది ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.37 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,701 మంది చనిపోయారు. రికవరీలు 1.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,56,684 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు అందుతున్నాయి.

బొగ్గు గనుల బిడ్డింగ్ అనుమతులపై

## సిబిఐ ప్రత్యేక కోర్టులో హైదరాబాద్ సంస్థలకు ఎదురుదెబ్బ

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** బొగ్గు గనుల బిడ్డింగ్‌లో అనుమతి పొందే విషయంలో హైదరాబాద్‌కు చెందిన ఏఎంఆర్ ఇండియా, కోస్టల్ ప్రాజెక్ట్స్ కన్సార్టియంకు సిబిఐ ప్రత్యేక కోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ రెండు కంపెనీలు జార్ఖండ్‌లో బొగ్గు గనుల బిడ్డింగ్‌లో అనుమతి పొందడంలో సిబిఐ దర్యాప్తునకు ప్రత్యేక కోర్టు ఆదేశించింది. అర్హతలు లేకపోయినా బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం ఎలా కల్పించారనే వియమై దర్యాప్తు జరపాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. బాధ్యులైన అధికారుల పాత్ర పైనా దర్యాప్తు జరపాలని పేర్కొంది. అసలు సంబంధిత కమిటీలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా ఎలా ప్రవేశించారని సిబిఐ ప్రత్యేక కోర్టు ప్రశ్నించింది. జార్ఖండ్‌లోని కోల్ బ్లాక్స్‌ని ఏఎంఆర్ ఇండియా, కోస్టల్ ప్రాజెక్ట్స్ కన్సార్టియంకు అర్హత లేకున్నా, సంబంధిత కమిటీలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా ఎలా అనుమతించారని నిలదీసింది. బొగ్గు గనుల వేలం బిడ్డింగ్‌లో పాల్గొనడంపై టెక్నికల్ ఎవల్యూయేషన్ కమిటీ అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఈ సంస్థలకు బిడ్డింగ్‌కు అనుమతించడంపై దర్యాప్తు అవసరమని న్యాయస్థానం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే సంబంధిత సంస్థలు, బాధ్యులైన అధికారులపై సిబిఐ దర్యాప్తు జరపాలని సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి అరుణ్ భరద్వాజ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. కాగా జార్ఖండ్‌లోని ఝూరియా బొగ్గు గనులకు 2012 సంవత్సరంలో వేలం నిర్వహించారు. ఈ బొగ్గు గనుల వేలంలో అక్రమాలు జరిగాయనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఇప్పటికే సిబిఐ దర్యాప్తు చేస్తోంది.

## యేడాదిలో నాటిన 52 వేల పామాయిల్ మొక్కలు

వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** యేడాదిలో రాష్ట్రంలో 52 వేల పామాయిల్ మొక్కలు నాటి రికార్డు సృష్టించినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డి జిల్లా బొప్పాస్‌పల్లి విత్తన క్షేత్రంలో ఆయిల్ పామ్ రీసెర్చ్ గార్డెన్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మార్చి లోపు 1.2 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు, మరో 1,502 ఎకరాల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే మూడు నెలల్లో 70 వేల ఎకరాల్లో నాటడం పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. వచ్చే ఆర్థిక సంస్థలో నాటేందుకు అందుబాటులో కోటి మొక్కలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుకు 458 ఎకరాల భూమి సేకరణ జరుగు తోందని తెలిపారు. నిర్మల్, వనపర్తి, మంచిర్యాలలో ఈ మిల్లుల ఏర్పాటుకు సంబంధిత కంపెనీలకు భూమి కేటాయించేకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు. ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటలు వేసుకునేందుకు రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. డిండి, మాల్‌తుమ్మెద విత్తన క్షేత్రంలో మొక్కల క్షేత్రాల ఏర్పాటుకు పరిశీలన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదికలపై అసెంబ్లీలో చర్చించాలి

### సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదికలను శాసనసభ ముందుంచాలని, వాటిపై చర్చ జరగాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అలాగే రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు తెలంగాణలోని పంచాయితీలకు ఒక హక్కుగా నిధులు విడుదల జరగాలని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు శనివారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి ఒక లేఖ రాశారు. కేంద్ర ఆర్థిక సంఘం నివేదికలను పార్లమెంట్‌లో ఉంచి దానిపై చర్చ జరుగుతుందన్నారు. ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పన్నులు, గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ వంటి నిధులను రాష్ట్రాలకు 40 శాతం విడుదల చేస్తుందని చెప్పారు. అలాగే రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ (ఆర్థిక సంఘం) తమ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినా వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అంతేకాకుండా ఫైనాన్స మిషన్ నివేదికలు ఒక్కటి కూడా శాసనసభలో ప్రవేశపెట్టి, వాటిపై చర్చ జరపడం లేదని తెలిపారు. ఈ విషయమై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా వారి నుండి స్పందన రావడం లేదన్నారు. రాష్ట్ర పన్నుల నుండి పంచాయితీలకు 40 శాతం నిధులు ఇవ్వాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చూచించినతో అది పంచాయితీలకు తగినన్ని నిధులు సమకూర్చినట్లవుతుందని పద్మనాభరెడ్డి ఆ లేఖలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.




## హాస్టల్ విద్యార్థుల చార్జీలు పెంచాలి

బిసిల పోరుయాత్రలో జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెరిగిన ధరల ప్రకారం సంక్షేమ హాస్టళ్లు ,గురుకులాల్లో ఉండి చదువుకుంటున్న నాలుగు లక్షలమంది పేద విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను, పెంచాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాలమూరు నుంచి పట్నం వరకు డిసెంబర్ 2న చేపట్టిన బిసిల పోరుయాత్ర శనివారం అంబర్‌పేట్ ఛేనంబర్, బతుకమ్మకుంట, కింగ్‌కోటి ట్రూప్‌బజార్‌లలో కొనసాగింది. ఈసందర్భంగా స్థానిక బిసి మహిళా కళాశాల వసతిగృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి అనంతరం అంబర్‌పేట్ హాస్టల్ విద్యార్థులతో కలిసి అక్కడే నిద్రించారు. ఈసందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కాలేజీ హాస్టళ్లలో ఉండి చదువు కుంటున్న విద్యార్థులకు మెస్‌ఛార్జీలు పెంచకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారని, ఆసరా ఫెన్షన్ దారులకు నెలకు రెండువేల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం, చదువుతూ ఎదిగే విద్యార్థులకు మాత్రం పదిహేను వందలు ఇస్తుందని ఇది ఎంతవరకు సబబో సిఎం కెసిఆర్ ఆలోచించాలన్నారు. నిత్యావసర సరుకులు నింగినంటినా మెస్ ఛార్జీలు మాత్రం ఒక్కరూపాయి కూడా పెంచకపోవడం చాలా దారుణమన్నారు. రాష్ట్రంలో బిసి గురుకులాలు, కాలేజీ హాస్టళ్ల ,ప్రభుత్వ భవనాలు నిర్మించాలి కానీ సచివాలయాలు, కలెక్టరేట్‌లు కాదన్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు దొడ్డు బియ్యంతో నాసిరకం భోజనం పెడుతుంటే ప్రభుత్వం మాత్రం సన్నబియ్యం పెడుతున్నామని సన్నాయి నొక్కులు నొక్కుతుందని అన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఉన్నత విద్య అభ్యసించే బిసి వర్గాల విద్యార్థులకు ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాల రాయితీలతో రాజీపడేది లేదని రాజకీయ అధికారమే అంతిమలక్ష్యంగా తమ పోరాటం సాగుతుందని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, విక్రంగౌడ్, బడేసాబ్, గొడుగు మహేష్‌యాదవ్, జాజుల లింగంగౌడ్, ఇంద్రం రజక, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో గొల్ల, కురుమల ఆత్మగౌరవ భవనాలు ప్రారంభం

### కోకాపేట్‌లోని శ్రీకృష్ణయాదవ్ భవన్‌ను సందర్శించిన మంత్రి తలసాని

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 7, ప్రభాతవార్త :** త్వరలోనే గొల్ల కురుమల ఆత్మ గౌరవ భవనాలను ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులపై ప్రారంభిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేట్‌లో నిర్మితమవుతున్న గొల్ల, కురుమల ఆత్మ గౌరవ భవనాలను రాజ్య సభ సభ్యుడు బి.లింగయ్య యాదవ్, ఫిష్ ఫెడరేషన్ చైర్మన్ డి.బాల్‌రాజ్ యాదవ్, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషంలతో కలిసి మంత్రి పరిశీలించారు. భవన నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిషలు కష్టపడుతున్న ఏకైక సీఎం మన కేసీఆర్ అని పేర్కొన్నారు. గొల్ల, కురుమల సంక్షేమాభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక పతకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 41.కులాలకు ఆత్మ గౌరవ భవనాలకు స్థలాలు ఇచ్చి, నిర్మాణానికి నిధులు ఇచ్చిన ఘనత మన సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం అన్ని సంఘాల భవనాల నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయన్నారు. రాజకీయంగా, సామాజికంగా గొల్ల, కురుమలకు పెద్దపీట వేసిన ఘతన బిఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. 5.ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ, కార్పోరేషన్ చైర్మన్, ఇతర ప్రజా ప్రతినిధులుగా అవకాశం కల్పించి ఆదరిస్తున్నారని తెలిపారు. గొల్ల, కురుమలు ఆర్థికంగా ఎదుగాలన్న ఉద్దేశంతో గొర్రెలు పంపిణీ చేస్తున్నామన్నారు. సామాజికంగా గొల్ల, కురుమలు అత్యధిక జనాభాను కలిగి ఉన్నా, గత ప్రభుత్వాలు పట్టించుకో లేదన్నారు. గొల్ల, కురుమలపై ప్రత్యేక ప్రేమను కనబరుస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో రావుల శ్రీధర్‌రెడ్డి, కుడా చైర్మన సుందర్‌రాజ్, ఎమ్మెల్యే నోముల భగత్, జైపాల్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్, సిఇ అనిల్ కుమార్, యాదవ సంఘం నాయకులు చింతల రవీందర్ యాదవ్, నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, సీనియర్ బిఆర్ఎస్ నేత ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కోకాపేట్‌లోని శ్రీకృష్ణయాదవ్‌భవన్ నిర్మాణ పనులపై ఆరా తీస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.

## ముంబై పోలీసులమంటూ ఫోన్‌లో బెదిరింపులు

**ఆన్‌లైన్ మోసంతో లక్ష రూపాయల టోకరా**

**పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), జనవరి 7, ప్రభాతవార్త:** అక్రమంగా వస్తువులను పార్శిల్ ద్వారా సరఫరా చేస్తున్నట్లు బెదిరింపులకు గురిచేసి తక్షణం రూ.లు. 50 వేలను పంపించాలని బెదిరించి, అనంతరం మరో రూ.50వేలను పంపించాలని డిమాండ్‌చేసి ఆన్‌లైన్‌ద్వారా మొత్తం లక్ష రూపాలను వసూలుచేసి నెంబరును బ్లాక్‌చేసిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌లో చేసుకుంది. మొత్తం డబ్బులు పంపించిన తరువాత సదరు నెంబర్లు బ్లాక్‌కావడంలో అనుమానం వచ్చి విచారించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ గ్రామపరిధిలోని వెంకటేశ్వర నగర్‌కు చెందిన పిడకల సౌమ్య (31) ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తున్నది. శనివారం ఉదయం ఆమెకు ముంబయ్ నుండి ఫోన్‌చేస్తున్నామంటూ 9615775102 నెంబరు నుండి ఫోన్‌చేసిన అగంతకులు సౌమ్య పేరుపై అక్రమ వ్యాపారానికి చెందిన పార్శిల్‌వచ్చిందంటూ మిమ్మల్ని విచారించాలంటూ ఆమె వాదనను వినకుండా తీవ్రస్థాయిలో బెదిరింపులకు గురిచేసి మీ ఫోన్‌వాయిస్ రికార్డుచేసి ముంబాయ్‌లో కేసు నమోదుచేసి అరెస్టుచేయడానికి వస్తున్నట్లు బెదిరించి ఫైనాన్స్ ఎంక్వైరీ చేస్తున్నాము డబ్బులు పంపించండి అంటూ ఆమె వద్దనుండి ఆన్‌లైన్ విధానంద్వారా రూ.56,482లు పంపించిందది. కొద్దిసేపు తరువాత ముంబాయ్ పోలీసు వేష ధారణలో ఉన్న మరికొన్ని ఫోటోలు ఆన్‌లైన్‌లో పెట్టి తిరిగి మరిన్ని డబ్బులు పంపించండంటూ బెదిరించ టంతో పోలీసుల ఫోటోలను చూపి భయపడ్డ సౌమ్య తిరిగి ఆదే ఫోన్‌నెంబరుకు రూ.49,999 పంపించింది. డబ్బులు పంపిన వెంటనే నెంబరు సదరు ఆమె డబ్బులు పంపిన నెంబరు బ్లాక్‌కావడంతో అనుమానంవచ్చి విచారించగా తాను మోసమోయినట్లు గుర్తించి జీడిమెట్ల పోలీసులను ఆశ్రయిచింది. ఈమేరకు జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

## కోల్‌మైన్స్ ఆఫీసర్స్ జాతీయ ఎన్నికల్లో సింగరేణికి ప్రాతినిధ్యం

- సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఎవి రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్‌గా రాజీవ్ ఎన్నిక

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి ఎన్నికల్లో సింగరేణికి ప్రాతినిధ్యం దక్కింది. మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగిన ఈ ఎన్నికల్లో అసోసియేషన్ జాతీయ అధ్యక్షులుగా డిఎన్ సింగ్, జనరల్ సెక్రటరీగా సర్వేష్‌సింగ్‌ను ఎన్నుకోగా, అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌గా సింగరేణి అధికారుల సంఘం నేతలు ఏవీ రెడ్డి, పి రాజీవ్‌కుమార్ కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు. ఈ విధంగా ఇద్దరు నాయకులు ఒకేసారి ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీలో స్థానం దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఈ జాతీయ స్థాయి ఎన్నికల్లో కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేణి బ్రాంచ్ కీలక పాత్ర పోషించింది. ఈ నేపథ్యంలోనే సింగరేణి బ్రాంచ్ ప్రతినిధులు బలపరిచిన బ్లాక్ డైమండ్ పానెల్ సంపూర్ణ విజయం సాధించింది. సింగరేణి నుండి ఎన్నికైన ఏవీ రెడ్డి, రాజీవ్‌కుమార్‌లను కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేణి బ్రాంచ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జక్కం రమేష్, ఎస్‌వి రాజశేఖర్‌రావులు అభినందనలు తెలియచేశారు. కాగా బొగ్గు పరిశ్రమలో పనిచేసే అధికారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో కోలిండియా అనుబంధ 8 కంపెనీలకు చెందిన 16 వేల మంది అధికారులతో పాటు, సింగరేణి సంస్థలో పనిచేసే 2,000 మంది అధికారులు సభ్యులుగా ఉన్నారు. అధికారుల జీతభత్యాలు, పదోన్నతులు వంటి సమస్యలను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తోంది.

# సంక్షేమ హాస్టళ్లల్లో చన్నీటి స్నానాలే గతి

### పగిలిన కిటికీలు, తలుపులు

### చలితో విద్యార్థుల గజగజ

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చలి పంజాతో సంక్షేమ హాస్టళ్లు వణుకు తున్నాయి. చల్లని చన్నీటి స్నానాలు, పాడైన కిటికీలు, తలుపులు, అంతంత మాత్రంగా ఉన్న బ్లాంకెట్లతో హాస్టళ్ల విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. వేడి నీళ్ల సదుపాయం, చలి గాలుల నుండి రక్షణ లేక గజ గజ మంటున్నారు. కప్పుకునేందుకు దుప్పట్లు, చలి నుండి రక్షించేందుకు స్వెట్టర్లు లేకపోవడంతో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా తయారైంది. చలి కాలంలో అందాల్సిన వసతి సదుపాయలు ఏవీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అంద లేదని సంబంధత విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో వేలాది మంది సంక్షేమ విద్యార్థులు ఎముకలు కొరికే చలిలో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోని నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం, ఆదిలాబాద్, కొత్తగూడెం, నిర్మల్ తదితర జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించిన పలు బాలుర, బాలికల హాస్టళ్లలో చలి పంజాతో విద్యార్థులు చిగురుటాకులా వణికిపోతున్నారు. చలి కాలంలో హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీళ్ల కోసం గీజర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఇది అంతంత మాత్రంగానే అమలు జరుగుతోంది. మరికొన్ని హాస్టళ్లలో గీజర్లు ఉన్నా పనిచేయడం లేదు. ఇంకొన్ని చోట్ల కరెంటు బిల్లుల భారంతో గీజర్లను వినియోగించడం లేదు. వివిధ హాస్టళ్లలో సోలార్ హీటర్లు ఉన్నా అవి పని చేయడం లేదు. దీంతో గత్యంతరం లేక చిన్నారులు చన్నీళ్ల స్నానాలు చేయక తప్పడం లేదు. చలిలో ట్యాంకుల్లో నిల్వ ఉన్న కూల్ వాటర్‌తో స్నానం చేయాలంటే వణికిపోతున్నారు. ఫలితంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. బాలురు అయితే ఆరు బయట స్నానాలు ముగిస్తున్నారు. అలాగే పలు కిటికీలు, తలుపులు సవ్యంగా లేకపోవడంతో చల్లని శీతల గాలులు గదుల్లోకి వీస్తున్నాయి. చాలా చోట్ల కిటికీ తలుపులు పగిలిపోయి మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. కొన్నింటికి గదిలో కిటికీ రెక్కలు సైతం లేకపోవడంతో బయట నుండి విపరీతమైన చల్లటి గాలి వస్తుండడంతో విధ్యార్థుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. హాస్టళ్ల కిటికీలు, తలుపులు ఉన్నా పాడయి వాటికి మరమ్మతులు చేయకపోగా, విద్యార్థుల ఇబ్బందులను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హాస్టళ్లలో బెడ్‌షీట్స్ వచ్చినా దుప్పట్లు అందలేదు. ఇంకొన్ని చోట్ల సరఫరా చేసిన బెడ్‌షీట్లు సైతం నాణ్యతలేక పలుచగా ఉండటంతో వాటితోనే కాలం గడుపుతున్నారు. హాస్టల్ విద్యార్థులకు మూడేళ్లుగా స్వెట్టర్లు ఇవ్వ లేదు. మంచాలు ఉన్నా కొన్ని చోట్ల లేకపోవడంతో చలిలోనూ నేల మీదనే పడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. వివిధ హాస్టళ్లలో డైనింగ్ హాలు లేక పోవడంతో విద్యార్థులు ఆరుబయటనే చలిలో కూర్చొని భోజనం చేస్తున్నారు. డార్మేటరీ లేక తరగతి గదుల్లోనే విద్యార్థులు నిద్రపోతున్నారు. చలి తీవ్రతకు ప్రధానంగా జలుబు, జ్వరాలు, గొంతునొప్పి, శ్వాసకోస వ్యాధులతో వివిధ ప్రాంతాల్లోని పలు సంక్షేమ హాస్టళకు చెందిన విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న చెన్నమనేని శ్రీనివాస్, గుగ్గిళ్ల రవిగౌడ్ తదితరులు

## ప్రవాసీ దివస్‌లో గల్ఫ్ కార్మికుల సమస్యలు చర్చించాలి

సిఎస్ఆర్ ఫౌండేషన్, రాష్ట్ర గల్ఫ్ కార్మికుల జెఎసి డిమాండ్

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** జనవరి 8నుంచి 10వరకు మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌లో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న 17వ ప్రవాసి భారతీయ దివస్ వేడుకల ఎజెండాలో గల్ఫ్ కార్మికుల సమస్యలకు చోటు దక్కపోవడం బాధాకరమని సిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన "మజ్దూర్ ప్రవాసి దివస్"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రవాసి దివస్‌ను సంపన్న ఎన్నారైల జాతరగా మార్చేస్తున్నారని ,గరీబ్ గల్ఫ్ కార్మికులను విస్మరించడం సరికాదన్నారు. ఇండోర్‌లో జరిగే ప్రవాసి దివస్‌లో గల్ఫ్ కార్మికుల సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ దేశాలల్లో 88లక్షల మంది భారత ప్రవాసులు పంపే విదేశీ మారక ద్రవ్యాన్ని వినియోగించుకున్న కేంద్రప్రభుత్వం వారి సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపిలు ఈవిషయంపై లేవనెత్తి ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను విస్మరించినందున ..వారి గొంతు వినిపించడానికి హైదరాబాద్‌లో ప్రవాసి సంఘాల ఆధ్వర్యంలో మజ్దూర్ ప్రవాసి దివస్‌ను నిర్వహిస్తున్నామని తెలంగాణ గల్ఫ్ కార్మికుల జేఏసీ చైర్మన్ గుగ్గిళ్ల రవిగౌడ్ అన్నారు. ఇప్పటికైనా గల్ఫ్ వలసలు, గల్ఫ్ కార్మికుల సమస్యలపై కేంద్రం స్పందించి ప్రత్యేక గల్ఫ్ ప్లీనరీ సెషన్‌ను నిర్వహించాలని, అలాగే హైదరాబాద్‌లో గల్ఫ్ దేశాల కాన్సులేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరిపండ్ల, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మందభీంరెడ్డి, గల్ఫ్ జేఏసీ కార్యదర్శి గంగుల మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో సాయి సిల్క్స్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో అగ్రగామి సంస్థలో ఒకటైన, ఎథ్నిక్ వస్త్రాలు ముఖ్యంగా చీరల విక్రయాల్లో తనకంటూ ప్రత్యేకతను నిలుపుకొన్న సాయి సిల్క్స్ లిమిటెడ్ తన 53వ స్టోర్‌ను హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడ రోడ్ ఖాజానా వద్ద ప్రారంభించింది. ఈ మేరకు సంస్థ యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. ఈ నూతన ఎస్ఎస్‌కెఎల్ స్టోర్‌ను మందిర్ బ్రాండ్ తో నిర్వహించనున్నారు. నూతనంగా ప్రారంభించిన మందిర్ స్టోర్ హైదరాబాద్‌లో ఈ తరహా స్టోర్‌లలో నాల్గవది. ఇతర స్టోర్లు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ప్యాట్నీ సెంటర్లలో ఉన్నాయి. ఈ స్టోర్‌లో అల్ట్రా ప్రీమియం ఉత్పత్తులు ప్రదర్శించనున్నారు. వీటిలో విభిన్నమైన డిజైనర్ చీరలు అయిన బనారసి, పటోలా, ఇకత్, కాంచిపురం, పైథానీ, ఆర్గాంజా, కుప్పడం చీరలు ఉన్నాయి. మందిర్ ఫార్మాట్ స్టోర్స్‌లో దాదాపు 6 వేల రూపాయల నుండి 3.50 లక్షల రూపాయల ఖరీదైన వస్త్రాలపై అధికంగా దృష్టిసారిస్తారు. ఈ సందర్భంగా సాయి సిల్క్స్ (కళామందిర్) ఎండి చలవాడ నాగకనకదుర్గా ప్రసాద్ మాట్లాడుతూ అల్ట్రా ప్రీమియం, ప్రీమియం చీరలు సహా తమ విభిన్నమైన ఆఫరింగ్‌తో ఎథ్నిక్ ఫ్యాషన్‌లకు సంబంధించి ఓ అధీకృత సంస్థగా సాయి సిల్క్స్ గుర్తింపు పొందిందని చెప్పారు. తమ వినియోగదారులకు అత్యున్నత విలువ కలిగిన అనుభవాలను అందించడంలో మా శక్తిని ఇది ప్రదర్శిస్తుందన్నారు. కస్టర్ ఆధారిత నమూనాతో వినియోగదారుల కొనుగోలు శక్తిని వృద్ధి చేయడం, అదే నగరంలో మరిన్ని స్టోర్‌లను తెరవడం,వాటిని సమర్థవంతంగా నిర్వహించడం చేయాలనేదే తమ వినూత్న అనుభవాలని వెల్లడించారు.

## మత్స్యకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు

ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** గ్రామగ్రామన మత్స్యకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరయ్యారు. మూడు నెలల్లో సమస్య పరిష్కారం కాకపోతే జిల్లాలో మంత్రి తిరగకుండా అడ్డుకుంటామని ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టుసాయికుమార్ హెచ్చరించారు. గ్రామగ్రామన మత్స్యకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు, జిల్లా మత్స్యకార అధికారులకు సమస్యలపై వినతిపత్రాల ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఆరోగ్యకర, ప్రజాస్వామిక సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలి

- సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాహిత్య పాఠశాల కార్యక్రమం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 7, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన, ప్రజాస్వామిక సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. విప్లవ రచయితల సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే 23వ సాహిత్య పాఠశాల కార్యక్రమం శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభమైంది. విరసం అధ్యక్షుడు అరసవెల్లి కృష్ణ ప్రారంభోపన్యాసం చేశారు. సభలో ప్రముఖ సాహితీవేత్త కె.శివారెడ్డి, ప్రొఫెసర్ హం`గోపాల్, రత్నమాల, నల్లూరి రుక్మిణి, అరసవిల్లి కృష్ణ, రివేరా, హిమాంశు కుమార్ ఆకార్ పటేల్, సీమా ఆజాద్, భూపతి వెంకటేశ్వర్లు, రాపోలు సుదర్శన్, దివికుమార్, గాయనీ అరుణోదయ విమల, డాక్టర్ కాసుల లింగారెడ్డి, రమాసుందరి, ఎస్.ఎ.డేవిడ్, మెట్టు రవీందర్, బి.అనురాధ, ఎన్.వేణుగోపాల్, బిట్టు, యాకూబ్, స్కైబాబా, జిలుకర శ్రీనివాస్, ఎండ్లూరి మానస, సంగిశెట్టి శ్రీనివాస్, ఖాదర్ మొహియుద్దీన్, సాంబశివరావు, టి.రమేశ్, జి.కళ్యాణ్‌రావు, గత ఏడాది నుంచి ఈ ఏడాది వరక ముగురు ప్రముఖులను విరసం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఫాసిజం-సాంస్కృతిక ప్రతివ్యూహం, ప్రజాస్వామ్యాన్ని, పీడిత అస్థిత్వాల విముక్తిని, విప్లవాన్ని సాధిద్దాం నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. మనుధర్మశాస్త్రం రూపంలో ఈ దేశంలో ఫాసీజం వచ్చిందా అని చర్చ కోసమైనా మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇన్ని వైవిధ్యాలుననన భారత సమూజంలో ఫాసీజం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఫాసీజం ఎలా తన పగడను విస్తరిస్తుందో దాని వల్ల పీడితులైన సమూహాల రచనలు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. మహమూద్, ఇబ్రహీం, నిర్గున్‌లు రెండు తెలుగురాష్ట్రాల నుంచి ఇద్దరు ముసినం కవులు రాస్తున్న పుస్తకాలు ఆవిష్కరించడం ఫాసిజానికి మా జవాబు అని అన్నారు. ఫాసీజాన్ని ఎదుర్కొనే సాంస్కృతిక వ్యూహాన్ని చర్చించుకోబోతున్నామన్నారు. ఆంధ్రప్రదేశంలో రెండు పార్టీలమధ్య ఆధిపతయపోరులో భాగంగా ఎక్కడా బహిరంగ సభలు జరగకూడదని ఎక్కుపాదం మోపారని, ఎలాంటి నిరసన కార్యక్రమం చేయకూడదని, ఆ జీవో ప్రతులను దగ్ధం చేసినందుకు ప్రజాసంఘాలపై కేసులునమోదైనాయన్నారు. తెలంగాణలో కూడా ఇదే విధంగా ఉందని అన్నారు. దేశమంతా కూడాప్రజల ఆరాట పోరాటాలపై తమభావప్రకటనా స్వేచ్ఛపై నిర్బంధం అమలవుతోం దన్నారు. తొలిసారిగా ఫాసీజాన్ని ఓడిద్దామని దేశంలో నినాదం వచ్చిందని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దంతేవాడకు వెళ్లామో అక్కడి నుంచి ఆదివాసులపై హింస దాడులను ఖండించడం మొదలుపెట్టామో అప్పటి నుంచి ప్రభుత్వ వ్యతిరేకులమైనారన్నారు. సమాజంలో అసమానతలు శ్రమ పెట్టుబడి ప్రజల చేతిలో లేనంతకాలం ఉంటాయని, వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలు ఉంటాయని, అందువల్ల సమాజంలో ప్రజలవైపు ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు.



సమావేశంలో పాల్గొన్న విరసం ప్రతినిధులు

# డైరెక్టర్ రోహిత్ శెట్టికి గాయాలు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జనవరి 7 ప్రభాతవార్త:** బాలివుడ్ స్టార్ డైరెక్టర్ రోహిత్‌శెట్టి నగరంలో జరుగుతున్న ఓ షూటింగ్‌లో గాయపడడంతో చేతికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నగరంలోని రామోజీ ఫిల్మ్‌సిటిలో రోహిత్‌శెట్టి దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్ర లీడ్ రోల్‌లో ఇండియన్ పోలీస్ ఫోర్స్ అనే వెబ్ సిరిస్‌ను రూపొందిస్తున్నారు. ఈ వెబ్ సిరిస్ కోసం రామోజీ ఫిల్మ్‌సిటిలో భారీ సెట్ నిర్మించారు. కాగా శనివారం ఉదయం ఈ సిరిస్ కోసం కార్ ఛేజింగ్‌లతో పాటు భారీ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేస్తుండగా రోహిత్‌శెట్టి ప్రమదానికి గురై చేతికి గాయాలయ్యాయి, వెంటనే నిర్వాహకులు ఆయన్ని ఎల్‌బినగర్‌లోని కామానేని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. వెంటనే వైద్యులు ఆయన చేతికి చికిత్స అందించారు. ఆయన ఆరోగ్యాంగా ఉన్నట్లు ఎలాంటి భయాలు అవసరం లేదని వైద్యులు తెలిపారు. అనంతరం ఆయన శనివారం మద్యహ్నాం ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయినట్లు సమాచారం.

# హైదరాబాద్‌లో రెచ్చిపోయిన స్నాచర్లు

## ఉదయం వేళ రెండు గంటల్లో ఏడుచోట్ల స్నాచింగ్‌లు

## 25 తులాల ఏడు బంగారు గొలుసుల దోపిడి

## రైల్లో పారిపోతుండగా ఖాజీపేటలో వెంటాడి పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో శనివారం స్నాచర్లు రెచ్చిపోయారు. ఉదయం ఆరు గంటల 20 నిమిషాల నుంచి ఎనిమిది గంటల 15 నిమిషాల గంటల మధ్య ఏకంగా ఏడు చోట్ల స్నాచింగ్‌లకు పాల్పడి ఆయా ప్రాంతాలలో కలకలం రేపారు. చోరీకి పాల్పడిన ద్విచక్ర వాహనం (పల్సర్)పై మొదట ఉప్పల్‌లోని కల్యాణ్‌పురిలో ఒంటరి మహిళపై దాడిచేసి రెండున్నర తులాల బంగారు గొలుసును లాక్కుని పారిపోయిన నేరగాళ్లు నిమిషాల వ్యవధి లోనే అదే ప్రాంతంలో గల రాజ్‌నగర్ కాలనీలో మరో మహిళపై దాడిచేసి మూడు తులాల బంగారు గొలుసుకు దొంగిలించారు. దీని తరువాత నాచారంలోని నాగేంద్రనగర్‌లో మరో మహిళపై దాడిచేసి ఆమె మెడలోని ఐదు తులాల బంగారు గొలుసును లాక్కున్నారు. అనంతరం ఉస్మానియా యూనివర్శిటీలోని రవీంద్ర నగర్‌లో ఇంకో మహిళపై దాడిచేసి రెండున్నర తులాల బంగారు గొలుసును లాక్కున్నారు. దీని తరువాత చిలకలగూడలోని సీతాఫల్‌మండిలో ఇంటి వద్ద వున్న మహిళపై దాడిచేసి రెండున్నర తులాల బంగారు గొలుసును లాక్కున నేరగాళ్లు దీని తరువాత పక్కనేగల మైలార్‌గడ్డ వద్ద ఇంటి బయట వున్న వృద్ధురాలిని చిరునామా అడిగే నెపంతో దాడిచేసి ఏడు తులాల బంగారు గొలుసును దోచుకున్నారు. దీని తరువాత రాంగోపాల్‌పేట్‌లో వద్ద గల జేమ్స్ స్ట్రీట్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఇంకో మహిళపై దాడిచేసి ఆమె మెడలోని రెండున్నర తు లాల బంగారు గొలుసును దోచుకున్నారు. మొత్తం మీద హైదరాబాద్, రాచకొండ పరిధుల్లో పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు నేరగాళ్లు రెండు గంటల వ్యవధిలోనే 25తులాల బంగారు గొలుసులను దోచుకున్నారు. కాగా స్నాచింగ్‌లకు పాల్పడిన తరువాత ఇద్దరు నేరగాళ్లు తాము వాడిన పల్సర్ వాహనాన్ని ప్యారడైజ్ వద్ద వదిలేసి పారిపో యారు. కాగా స్నాచింగ్‌లకు పాల్పడ్డ నేరగాళ్లు ఢిల్లీకి చెందిన వారుగా ప్రాథమిక ఆధారాల ద్వారా తేలింది.

**నాటకీయ పక్కీలో ఖాజీపేటలో పట్టివేత:** కాగా జంటనగరాలలో శనివారం ఉదయం రెండు గంటల వ్యవధిలో ఏడుచోట్ల స్నాచింగ్‌లకు పాల్పడ్డ నేరగాళ్లు పోలీసులకు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుని నేరాల స మయంలో తాము వాడిన పల్సర్ వాహనాన్ని ప్యారడైజ్ వద్ద వదిలేశారు. అనంతరం తెలివిగా ఎవరికి అనుమానం రాకుండా ఆటోలో కాచిగూడ రైల్వే స్టేషన్‌కు చేరు కుని అక్కడి నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. దీని తరువాత ఢిల్లీకి వెళుతున్న రైల్లో వీరు ప్రయాణిస్తుండగా వీరిని అంతకు ముందునుంచే వెంటాడుతున్న పోలీసులు అదే రైల్లో ప్రయాణించారు. అయితే స్నాచింగ్‌లకు పాల్పడ్డ నేరగాళ్లు ఎవరన్నదానిపై పోలీసులు పక్కా సమాచారం అందుకుని, రైల్లోని ఇతర ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా వుండేందుకు రైల్లో ఖాజీపేట్ వరకు ప్రయాణించి, అక్కడ ఇద్దరు నేరగాళ్లను పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి మొత్తం చోరీ సొత్తును జ ప్తు చేశారని తెలిసింది. అనంతరం స్నాచర్లను హైదరాబాద్‌కు తరలించి రహస్య ప్రాంతంలో విచారించసాగారు. స్నాచర్లను సైబరాబాద్ ఎస్‌ఓటి పోలీసులు పట్టుకున్నార ని సమాచారం. అయితే నేరగాళ్ల పట్టివేతపై పోలీసులు మౌనం వహించారు. ఆదివారం నాడు స్నాచర్ల అరెస్టుపై మీడియాకు పూర్తి సమాచారం వెల్లడించే వీలుంది.

# 160 చైనా బొమ్మలకంపెనీలపై కేంద్రం వేటు!

**న్యూఢిల్లీ, జనవరి 7**: క్వాలిటీ సర్టిఫికెట్ లేకుండా భారత్‌లో బొమ్మలు విక్రయిస్తున్న 160 చైనా కంపెనీలకు ఇక్కడి ప్రభుత్వం షాకిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం డేటాను విడుదల చేసింది. భారతదేశంలో బొమ్మలు విక్రయించడానికి సుమారు 160 చైనా కంపెనీలకు తప్పనిసరి నాణ్యత ధృవీకరణ పత్రం జారీచేయలేదు. కొవిడ్ 19 కారణంగా ఆలస్యం జరిగిందని పేర్కొంది. జనవరి 2021 నుండి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నుండి ఐఎస్ఐ నాణ్యతా ధృవీకరణ గుర్తును పొందడం కోసం దేశంలో బొమ్మల విక్రయానికి భారత్ తప్పనిసరి చేసింది. గత రెండేళ్లలో దాదాపు 160 చైనా కంపెనీలు బిఐఎస్ క్వాలిటీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాయని బిఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్‌కుమార్ తివారీ తెలిపారు. కొవిడ్ 19 మహమ్మారి దృష్ట్యా వాటిని ఇంకా విడుదల చేయలేదని తెలిపారు. సాధారణంగా బిఐఎస్ క్వాలిటీ సర్టిఫికెట్ ఫ్యాక్టరీలను తనిఖీ చేసిన తర్వాత జారీ చేస్తారు. కొవిడ్ ఆంక్షలు, ఆరోగ్య సమస్యల కారణంగా బిఐఎస్ అధికారులు చైనాను సందర్శించలేకపోయారని ఆయన అన్నారు. అలాగే తనిఖీకి అనుమతించలేదని, వైరస్ కారణంగా చైనాకు వెళ్లలేమని తివారీ చెప్పారు. గత రెండేళ్లలో బిఐఎస్ 29 విదేశీ బొమ్మల తయారీదారులకు నాణ్యతా ధృవీకరణ పత్రాలను అందించిందని, అందులో 14 మంది వియత్నాంకు చెందినవారని తివారీ చెప్పారు. ఇదే కాలంలో బిఐఎస్ 982 భారతీయ బొమ్మల తయారీదారులకు నాణ్యతా ధృవీకరణ పత్రాలను కూడా జారీ చేసిందని ఆయన చెప్పారు. టాయ్ క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌లను ఉల్లంఘించినందుకు దేశవ్యాప్తంగా ప్రధాన విమానాశ్రయాలు, మాల్స్‌లో బిఐఎస్ గత కొన్ని రోజులుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు నిర్వహిస్తోంది. దేశంలో మేడ్ ఇన్‌చైనా బొమ్మల విక్రయం పట్ల విరుద్ధమైన వినియోగదారులు తప్పక ఫిర్యాదు చేయవచ్చని తివారీ చెప్పారు.

# బిజెపి డైరెక్షన్‌లోనే పిఎస్‌లో ఫిర్యాదు చేసిన రేవంత్

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆరోపణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి7:** కాంగ్రెస్ పార్టీ బిజెపి బీ టీమ్‌గా మారిందని ఎల్బీనగర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. బిజెపి డైరెక్షన్‌లోనే రేవంత్‌రెడ్డి మాపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఆరోపించారు. శనివారం బిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కోర్టులో నడుస్తున్న కేసునే మళ్లీ కొత్తగా పిఎస్‌లో ఫిర్యాదు చేయడం ఏంటని ప్రశ్నించారు. షెడ్యూల్ 10 ప్రకారమే తాము నాడు టిఆర్‌ఎస్‌లో విలీనం చేశామని తెలిపారు. రాజస్థాన్‌లో బిఎస్పీ ఎమ్మెల్యేలు సోనియాగాంధీ సమక్షంలో చేరలేదా? గోవాలో కాంగ్రెస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తే రేవంత్‌రెడ్డికి తప్పుగా కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఆనాడు టిడిపి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన లేఖను స్పీకర్‌కు ఇవ్వకుండా... చంద్రబాబుకు ఎందుకు ఇచ్చావో చెప్పాలి? అని డిమాండ్ చేశారు.

# కామారెడ్డి మున్సిపాలిటీయేకాని కార్పొరేషన్ కాదు

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:** కామారెడ్డి మున్సిపాలిటీయే కానీ కార్పొరేషన్ కాదు, మాస్టర్ ప్లాన్ వేసేంత పెద్ద మున్సిపాలిటీ కాదని ఆది కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కామారెడ్డి జిల్లాలో రైతాంగం పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందుధర్నా చేశారు. ఈ మధ్య కాలంలో మోడీ తెచ్చిన నల్ల చట్టాలను సంవత్సరం పాటు జరిగిందన్నారు. మళ్లీ తెలంగాణలో కామారెడ్డిలో రైతుల ధర్నా జరిగిందన్నారు. పోలీసులు ఎంత ఇబ్బంది పెట్టిన నిరసన తెలియజేశారు. ఆ ధర్నాలో రాజకీయ పార్టీల అతీతంగా పూర్తిగా రైతులే పాల్గొన్నారన్నారు. కేసీఆర్ సిఎం అయ్యాక మొదటి సారిగా రైతులు ఇంత పెద్ద ధర్నాలు చేశారన్నారు. ప్రభుత్వానికి అంతర్గతంగా ఉద్దేశంతో కామారెడ్డి ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కోసం 1200 ఎకరాలు వ్యాపార వేత్తలకు అప్పగించాలని చూస్తున్నారన్నారు. కామారెడ్డికి బిజెపిలాగా హంగామా చేయడానికి వెళ్లలేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రాములు కుటుంబాన్ని పరామర్శించామన్నారు. రైతుల ఆందోళన వర్ధిల్లాలని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ నుంచి ఒక బృందం కామారెడ్డికి వస్తుందని అని బరోసా ఇచ్చామన్నారు. కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ రైతు రాములు ఆత్మహత్య అనంతరం పోస్టుమార్టం కోసం వెళితే రైతులను అని పోలీసులు విచారణ చేస్తున్నారన్నారు. నెల రోజుల నుంచి రైతులు నిరసన చేస్తున్నా ప్రభుత్వం స్పందించలేదన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలంటే

# బూత్‌కమిటీల పాత్రే కీలకం: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ఫోటో రైట్-ఫైల్‌నేమ్-జికె)-ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, చిత్రంలో డాక్టర్ గౌతమ్‌రావు ఉన్నారు

**హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి బూత్ కమిటీలే ప్రధాన భూమిక పోషిస్తుందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బిబిపి పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం అంబర్‌పేట నియోజకవర్గంలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, అసెంబ్లీ ఇంచార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి, అసెంబ్లీ పాలక్ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు వై.అమృత, పద్మా వెంకటరెడ్డి, ఉమా రమేశ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు నందకిషోర్ యాదవ్, అంబర్‌పేట నియోజకవర్గం శక్తి కేంద్రం ఇంచార్జ్‌లు, బూత్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బూత్‌కమిటీలు పటిష్టంగాలేకపోతే వచ్చే ఎన్నికలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావని అన్నారు. అందుకనే బిజెపిమరింత బలోపేతం కావాలంటే ఈ కమిటీలు దృష్టిపెట్టాల న్నారు. అంబర్‌పేట నియోజకవర్గం బిజెపికి కంచుకోట అని, ఎలాగైనా ఇక్కడ కమలం వికసించే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని కోరిరు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వర్చువల్‌గా 119 నియోజకవర్గాలకు చెందిన బూత్ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ మరింత కష్టపడి రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా కృషి చేయాలని కోరారు. కార్యకర్తలే పార్టీ పట్టుకొమ్మలని, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బూత్‌స్థాయి కార్యకర్తలపని వల్లే దేశంలో తాము అధికారంలో ఉన్నామని స్పష్టం చేశారని అన్నారు.

# రెండో విడత కంటివెలుగును విజయవంతం చేయాలి: మంత్రి జగదీశ్‌రెడ్డి

**నల్లగొండ ప్రతినిధి,7జనవరి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి సమస్యలతో, అంధత్వంతో బాధపడుతున్న ప్రజలకు కంటివెలుగు ద్వారా కార్యక్రమం ద్వారా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందిండం ముఖ్య ఉద్దేశంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు రూపకల్పన చేశారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో నల్లగొండ, యాదాద్రి, భువనగిరిసూర్యాపేట జిల్లాల ప్రజా ప్రతినిధులు, అధికారులతో జగదీశ్‌రెడ్డి కంటివెలుగు నిర్వహణపై అవగాహనసదస్సు నిర్వహించారు. మొదటి విడత కంటివెలుగు కార్యక్రమం మంచి ఫలితాలు వచ్చాయని, ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హైద్రాబాద్ నుండి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. వంద రోజుల్లో కార్యక్రమం పూర్తి చేసి అవసరమైనవారికి కళ్లద్దాలు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ చరిత్రలోనే కంటివెలుగు కార్యక్రమం అద్బుతమని వెల్లడించారు. ప్రజా శాసనసభ్యులు,ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంఎల్‌సిలు,తదితర ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వయంతో ఈకార్యక్రమం నిర్వహణ చేపట్టి ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని, కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అనంతరం కంటివెలుగు కార్యక్రమ షెడ్యూల్ ప్రజా ప్రతినిధులకు అందజేశారు. షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించిన అనంతరం అయింట్‌మెంట్,ఐ డ్రాప్స్,మందులు అందించడం జరుగుతుందని, ప్రస్తుతం 30వేల కళ్లద్దాలు జిల్లాకు వచ్చాయని, ఇంకా వస్తాయని తెలిపారు. గ్రామాలలో , మండలాలలో ఫెక్సీలు ఏర్పాటు చేసి కంటివెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వైద్యరంగంపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ,పిహెచ్‌సిలలో ఓపి, నార్మల్ డెలివరీలు పెరిగాయని అన్నారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు. అదేవిదంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ముఖ్యమంత్రి కెసిఆర్ తన పరిపాలనా దక్షతతో రాష్ట్రం అనేక రంగాలలో ప్రగతి సాధించిందని, ఉచిత విద్యుతు, మిషన్ భగీరథ, చెరువుల పూడిక,తదితర అమలు చేస్తుందన్నారు. ఈ సదస్సులో భువనగిరి,నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కలెక్టర్‌లు టి.వినయ్ కృష్ణారెడ్డి, పమేలా సత్పతి, హేమంత్ కేశవ్,అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,ట్రైకార్ చైర్మన్ రామచంద్ర నాయక్, భువనగిరి,నల్లగొండ, సూర్యాపేట జిల్లాల జెడ్‌పి చైర్మన్‌లు ఎలిమినేటి సందీప్‌రెడి, బండ నరేందర్‌రెడ్డి, గుజ్జ దీపిక ,శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, బాస్కర్‌రావు, గాదరి కిషోర్,రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఖుష్బుగుప్తా, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ చైర్మన్‌లు , కమిషనర్‌లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శనివారం అధికారులతో కంటివెలుగుపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

# హామీలపై బిఆర్‌ఎస్‌ను నిలదీద్దాం

## హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హుజూరాబాద్, ప్రభాతవార్త:** ఉప ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల ఏమయ్యాయో చెప్పాలని బిఆర్‌ఎస్‌ను నిలదీయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కార్యకర్తలకు సూచించారు. శనివారం స్థానిక మధువని గార్డెన్స్‌లో బిజెపి బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే సంచలనాలకు మారుపేరుగా నిలిచిందని, ఈ ప్రాంత నాయకులు ఇతర ప్రాంతాల నాయకులకు మార్గదర్శకులు అయ్యారని అన్నారు. సమస్యల పట్ల బిజెపి నాయకులు స్పందించి బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులు రాబోయే ఎన్నికల్లో విజయానికి ప్రతీకలుగా నిలవాలని అన్నారు. ఏ రాజకీయ పార్టీకి లేనటువంటి సంస్థాగత నిర్మాణం బిజెపి ఉందని అన్నారు. గ్రామాల్లో ఇప్పటికి భూసమస్యలు తీరడం లేదని ధరణి వల్ల ఇంకా జటిలమయ్యాయని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల ఆడబిడ్డల అర్తనాదాలు పెరిగిపోయాయని, డబుల్ బెడ్ రూములు ఇవ్వక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేవలం ప్రచారం చేసుకుంటూ వెళ్తే విజయం రాదని ప్రజా సమస్యలపై పోరాడితేనే విజయం లభిస్తుందని, ఆ దిశలో కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు జరగడం లేదని, కౌలు రైతుల సమస్యలపై ఇప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కేవలం రైతుబంధు ఇచ్చి మిగితా పనులు అన్ని నిలిపివేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన రాష్ట్రంలో అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కక్ష కట్టిందని అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా మహిళలకు ఇవాల్సిన వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. దళిత బంధు పథకం కింద ఉద్యోగస్తులకు, లక్షలాది రూపాయలు సంపాదించే వారికి ఇవ్వడం ఏమిటని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో దళిత బంధు ఇవ్వాలంటే 40 సంవత్సరాలు అవుతుందని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జిల్లా కార్యదర్శులు బింగి కరుణాకర్, నరసింహారాజు, జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడ్గుల ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధులు మాసాడి ముత్యంరావు, జెల్ల సుధాకర్, తుమ్మ శోభన్, అసెంబ్లీ కో-కన్వీనర్ మాట్ల రమేష్, హుజూరాబాద్ బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, రాముల కుమార్, జీడి మల్లేష్, సంపెల్లి సంపత్‌రావు, రామిడి ఆదిరెడ్డి, కట్కూరి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

# తెలంగాణ బ్యాంకులు భేష్

## రాష్ట్ర స్థాయి బ్యాంకర్లతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి7:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో తెలంగాణలో బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టాక బ్యాంకుల ప్రాధాన్యం బాగా పెరిగిందని, పేద ప్రజలకు,బడుగులకు ఆత్మ విశ్వాసం కలిగించేలా మోడీ జన్‌ధన్ ఖాతాలు తెరిపించారని ఆయన గుర్తు చేశారు. జన్ ధన్ ఖాతాల ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య దళారీ దోపిడీ లేకుండా సంక్షేమ కార్యక్రమాలు నేరుగా అమలు చేస్తున్నాయని తెలిపారు. శనివారం కోఠిలోని ఎస్‌బిఐ బ్యాంకులో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్లతో ఆయన సమావేశమయ్యారు. కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలకు బ్యాంకులు లోన్లు ఎలా మంజూరు చేస్తున్నాయనే దానిపై ఆయన సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయని, వాటి పనితీరు మెరుగుపడటానికి మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే కారణమని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పంట రుణాలు 2020-21లో రూ.40.718 కోట్ల మంజూరు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 58.43 శాతం రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. కరోనా సమయంలో బ్యాంకులు బాగా పనిచేయడంతో సామాన్యులకు ఇబ్బందులు రాలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని బ్యాంకుల్లో మొత్తం రూ.6,32,834 కోట్ల డిపాజిట్లు ఉంటే... అదే స్థాయిలో వివిధ బ్యాంకుల ద్వారా రూ.7,25,568 కోట్లు రుణాలు ఇవ్వడం విశేషమని తెలిపారు. ఇలా ఏ రాష్ట్రంలో ఇవ్వలేదని, తెలంగాణలో బ్యాంకులకు వచ్చిన డిపాజిట్ల కంటే ఎక్కువగా అప్పులు ఇచ్చాయన్నారు. అందుకే క్రెడిట్ డిపాజిట్ రేషియో దేశంలోనే ఎక్కువగా 114.65 శాతం ఉందన్నారు. ఇది బ్యాంకుల పనితీరుకు అద్దం పడుతున్నదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి రెండు త్రైమాసికాల్లో రాష్ట్రంలోని అన్ని బ్యాంకులు ఆయా ప్రాధాన్య రంగాల కింద రూ. 84,143 కోట్ల రుణాలు ఇచ్చాయని, ఇందులో సూక్ష్మ,చిన్న మధ్య తరహా పరిశ్రమలకు రూ.38,737 కోట్లు మంజూరు చేశాయన్నారు. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకంలో భాగంగా నిర్దేశిత వార్షిక లక్ష్యం రూ.8909.83 కోట్లకు గాను,26,8,853 మంది లబ్దిదారులకు మొదటి రెండు త్రైమాసికాల్లో రూ.4,484 కోట్ల రుణాలు మంజూరు చేశాయని ఆయన వివరించారు. స్టాండప్ ఇండియా పథకం కింద బ్యాంకులు రాష్ట్రంలో రూ.2,277 కోట్లతో 9.044 యూనిట్లకు ఆర్థిక సహకారం అందించాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంటన జనరేషన్ ప్రోగ్రామ్(పిఎంఈజీపీ) కింద 3302 యూనిట్ల వార్షిక లక్ష్యానికిగాను బ్యాంకులు ఇప్పటి వరకు 1165 యూనిట్లకు ఆర్థిక సహకారం అందించాయని తెలిపారు. పిఎం స్వనిధి పథకంలో భాగంగా బ్యాంకులు 5,21,862 వీధి వ్యాపారులకు లోన్లు మంజూరు చేయగా అందులో 4,54,956 మందికి లోన్ల కింద ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేనంతగా వీది వ్యాపారాలకు ఇంత పెద్ద ఎత్తున కేంద్రం సాయం అందిస్తున్నదన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద పథకం కింద బ్యాంకులు 62,516 గృహ నిర్మాణాలకు లోన్లు మంజూరు అయ్యాయని, అందులో అబ్దిదారులు రూ.142.72 కోట్ల సబ్సిడీ పొందారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాన్,జిఎం దెబాశిష్ మిత్రా, డిప్యూటీ జిఎం పికె. మోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.




# స్పీకర్ పదవికి మాజీ అధ్యక్షుడు ట్రంప్ పోటీ

## వచ్చింది ఒకే ఒక్క ఓటు!



**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభ నూతన స్పీకర్ ఎన్నికపై అనిశ్చితి కొనసాగుతోంది. ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి కెవిన్ మెక్‌కార్తీని మూడోరోజు కూడా అదృష్టం పలకరించలేదు. స్పీకర్‌ను ఎన్నుకోవడానికి ఆ పార్టీ నేతలు మూడు రోజులుగా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలోనే అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ తెరపైకి వచ్చి నవ్వులపాలయ్యారు. స్పీకర్ పదవిపోటీకి ఆయన పేరును నావమినేట్ చేయగా కేవలం ఒకే ఒక్క ఓటు రావడం గమనార్హం. మొత్తం 430 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలో ఒక్కటే ఓటు వచ్చినట్లు ప్రకటించగా సభలోని సభ్యులంతా పగలబడి నవ్వారు. స్పీకర్‌గా సేవలందించాలనుకునే వ్యక్తులను సభ ఎన్నుకుంటుంది. కాంగ్రెస్‌లో సభ్యులు కాకపోయినా పోటీ పడొచ్చు. ఈ నిబంధన నేపథ్యంలో మెక్‌కార్తీని ప్రత్యర్థి వర్గం డొనాల్డ్ ట్రంప్ పేరును నామినేట్ చేసింది. అయితే ఆయనకు ఒకే ఓటు వచ్చింది. ఆ ఒక్క ఓటు సైతం ఫ్లోరిడాకు చెందిన రిపబ్లికన్ సభ్యుడు మాట్‌గేట్జ్ వేశారు. ఆయన మెక్‌కార్తీని మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్నారు. 11వ రౌండ్ ఓటింగ్ నిర్వహించే క్రమంలో ట్రంప్ పేరును ఆయన నావమినేట్ చేశారు. ప్రతినిధుల సభకు ట్రంప్‌ను స్పీకర్‌ని చేయాలన్న కోరికకన్నా మెక్‌కార్తీని స్పీకర్ కాకుండా చేయాలన్న లక్ష్యమే ఇందులో ఎక్కువగా కనిపిస్తోందని సభ్యులుఅనుకున్నారు. అయితే ఈ సంఘటనను తనకు అనువుగా మలుచుకునే ప్రయత్నం చేశారు ట్రంప్. అధ్యక్షుడు జో బైడెన్‌ను వెనుక నుంచి వెక్కిరిస్తున్నట్లు ఉన్న ఓ ఫొటోను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు అమెరికాలో తొలి ఓటింగ్‌లోనే స్పీకర్ ఎన్నిక ఖరారు కాకపోవడమనేది 100 ఏళ్లలో ఇదే మొదటిసారి. 1923లో మసాచుసెట్స్‌కు చెందిన రిపబ్లికన్ నేత ఫెడరిక్ గిల్లెట్ 9 రౌండ్ల తర్వాత స్పీకర్‌గా ఎన్నికయ్యారు.

# అమెరికా పార్లమెంట్ నూతన స్పీకర్‌గా రిపబ్లికన్ అభ్యర్థి కెవిన్ మెక్‌కార్తీ



**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభ నూతన స్పీకర్‌గా రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి కెవిన్ మెక్‌కార్తీని ఎన్నికయ్యారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న అనిశ్చితికి ముగింపు పలుకుతూ మెక్‌కార్తీకి నేతలు మద్దతు తెలిపారు. రిపబ్లికన్ పార్టీ నేత మధ్య అంతర్గత కలహాలతో 15 రౌండ్ల హైడ్రామా తర్వాత స్పీకర్‌ను ఎన్నుకున్నారు. ప్రతినిధుల సభ స్పీకర్‌గా ఎన్నికయ్యేందుకు ఈ 57 ఏళ్ల కాలిఫోర్నియన్ నేత మెక్‌కార్తీకి మొదటి రౌండ్లోనే సులభంగా మెజారిటీ రావాల్సింది. కానీ పార్టీలో అంతర్గతంగా నెలకొన్న విభేదాల కారణంగా కొంత మంది నేతలు ఆయనను వ్యతిరేకిస్తూ వచ్చారు. అమెరికా కాంగ్రెస్ 160 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యంత సుదీర్ఘ కాలం సాగిన స్పీకర్ ఎన్నికగా నిలిచింది. మెక్‌కార్తీని స్పీకర్‌గా ఎన్నుకునేందుకు రిపబ్లికన్ నేతలు 15 రౌండ్ల ఓటింగ్ వరకు తీసుకెళ్లారు.

# 80 యేళ్లలో 80 శాతం హిమనీనదాలు మాయం!



**వాషింగ్టన్, జనవరి 7:** భూగోళానికి పెను ముప్పు అనుకున్న దానికంటే ముందుగానే ముంచుకొస్తుంది. హిమానీ నదాలపై తాజా అధ్యయనం ఫలితాలు చూస్తుంటే అవుననే అనిపిస్తుంది. ఈ శతాబ్దాంతానికి భూమిపై ఉన్న ప్రతి అయిదు హిమానీ నదాల్లో నాలుగు, అంటే ఏకంగా 80 శాతం నామరూపాల్లేకుండా పోతాయని సదరు అధ్యయనం తేల్చింది. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాలు బాగా ఫలించినా 2100 కల్లా కనీసం 25 నుంచి 41 శాతం హిమానీ సంపద హరించుకుపోతుందని అంచనా వేసింది. సగటు ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీలు పెరిగే పక్షంలో మధ్య యూరప్, పశ్చిమకెనడా, అమెరికాల్లోని చిన్నపాటి హిమానీనదాలు తీవ్ర ప్రభావానికి లోనవుతాయి. 3డిగ్రీలు పెరిగితే మొత్తానికే మటుమాయమవుతాయి అని అధ్యయనానికి సారథ్యం వహించిన అమెరికాలోని కార్నెగీ మెలన్ వర్సిటీ సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డేవిడ్ రౌన్స్ చెప్పారు. కర్బన ఉద్గారాలకు ఇప్పటికిప్పుడు పూర్తిగా అడ్డుకట్ట వేయగలిగినా పెద్దగా లాభముండదు. ఇప్పటిదాకా వెలువడ్డఉద్గారాలు తదితరాలు హిమానీ నదాలపై చూపే దుష్ప్రభావాన్ని అడ్డుకోలేం. ఇది నిజంగా ఆందోళనకరమన్నారు.

# హార్లేడేవిడ్‌సన్‌పై పాల అమ్మకం!



**అమృత్‌సర్, జనవరి 7:** ప్రతిరోజు మనం చూస్తూనే ఉంటాం. పాలు అమ్మేవాళ్లు ఏదో ఒక చిన్న బైక్ లేదా సైకిపై వచ్చి పాలు పోసి వెళుతుంటారు. దాదాపు చాలా మంది చిన్న బైకులనే ఉపయోగించి పాలు అమ్ముతుంటారు. కానీ ఓ వ్యక్తి మాత్రం పాలు అమ్మేందుకు ఏకంగా లక్షలు విలువ చేసే హార్లే డేవిడ్‌సన్ బైక్‌ను ఉపయోగించాడు. ఆ బైక్‌కు రెండు వైపులా పాల క్యాన్‌లను తగిలించుకుని పాలు పోసేందుకు వీధుల్లోకి వెళ్లి వారికి పాలను అందిస్తున్నాడు. కాగా ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అమిత్ బదనా అనే వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేయగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ పాలు అమ్మేందుకు రూ.11 లక్షలకు పైనే విలువ చేసే బైక్‌ను వాడుతున్నావా అంటై సెటైరికల్ కామెంట్స్ చేశాడు.

# టిఆర్‌ఎస్‌కు అమ్ముడుపోయిన దొంగ ఎమ్మెల్యేలా మాట్లాడేది?

## కాంగ్రెస్ సీనియర్ నేత మల్‌రెడ్డి రాంరెడ్డి

**హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో గెలిచి టిఆర్‌ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన దొంగ ఎమ్మెల్యేలా మాట్లాడేది అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత మల్‌రెడ్డి రాంరెడ్డి ప్రశ్నించారు. రెండవసారి అమ్ముడుపోవాల్సి వస్తే పోలీసులు పట్టుకున్నారన్నారు. 12 మంది దొంగలలో ఒకరైన సుధీర్‌రెడ్డి నీతి మాటలు చెబుతున్నారన్నారు. చెరువుల కబ్జా పెట్టిన వ్యక్తి ఇవ్వాలా మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ బిజెపి బీ టీం అని చెబుతుంటే ప్రజలు నవ్వుతున్నారన్నారు. గెలిచే సత్తా ఉంటే సుధీర్‌రెడ్డి రాజీనామా చేసి గెలువాలన్నారు. జిహెచ్‌ఎంపి ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ 12 మంది ఫిరాయింపు దారులకు హెడ్ సుధీర్‌రెడ్డి అన్నారు. స్వార్థ కోసం పార్టీని కష్ట సమయంలో వదిలి వెళ్లారన్నారు. ఎన్నికల మీ తరుపున ప్రచారం కోసం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు నిలబడిని నువ్వు కాదా అన్నారు. బిజెపి పుట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పోరాటం చేస్తూనే ఉందని టిపిసిసి అధికార ప్రతినిది సంకేపల్లి సుధీకర్‌రెడ్డి అన్నారు. ఎల్‌బినగర్‌లో ఒక్క కార్పోరేటర్‌ని గెలిపించాలని సుధీర్‌రెడ్డి మాట్లాడుతున్నారన్నారు.

**మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి మోస్ ఎవైటెడ్ మూవీ 'వాల్తేరు వీరయ్య'..ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గానటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన పాటలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి.. జనవరి 13న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలోదర్శకుడు కొల్లి బాబీతో ఇంటర్వ్యూ విశేషాలుఈ ఆదివారంమీకోసం..**

# ఇది నా అదృష్టం:

**సంక్రాంతికి భారీ పోటీ ఉంది కదా.. ఒత్తిడి అన్పిస్తుందా?**
అదేం లేదండి.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో.. ఒకే నిర్మాతలు కాబట్టి రెండు ఫలితాలు బావుండాలని పాజిటివ్‌గా ఎదురుచూస్తున్నాం.

**'వాల్తేరు వీరయ్య' బ్యాక్ స్టోరీ చెప్పండి?**
ఈచిత్రం బ్యాక్ స్టోరీచెప్పాలంటే ముందు నా బ్యాక్‌స్టోరీ చెప్పాలి.. చిరంజీవి గారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా జర్నీమొదలైంది.. చిరంజీవి గారి సినిమాలో పనిచేయాలనే ఒక కల ఉండేది.. ఇపుడు 2023లో ఆయనని డైరెక్టు చేసినసినిమా విడుదలవుతోంది.. నా జీవితంలో మర్చిపోలేని స్పెషల్ మూమెంట్ ఇది..



**స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజ వంటి స్టార్లతో వర్క్‌చేయటం ఎంత కిక్ ఇచ్చింది?**
చిరంజీవి,రవితేజగార్లు ఎలా అయితే ఎవరి సపోర్ట్ లేకుండా వచ్చారో.. నేను కూడ ఏ సపోర్ట్‌లేకుండా వచ్చాను.. వాళ్లిద్దరితో సినిమా చేయటం నాఅదృష్టం.. మాస్ ఆడియెన్స్‌కు ఏం కావాలో అనే దానిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి డిజైన్ చేయటం జరిగింది.

**చిరంజీవి సినిమాఅనే సరికి కచ్చితంగా హిట్టు కొట్టాలనే ఒత్తిడి ఉందా?**
లేదండీ.. మెగాస్టార్‌గారు ఎన్నో విజయాలు బ్లాక్‌బస్టర్లు అలాగే కొన్ని అపజయాలు కూడ చూసుంటారు. ఆయనకి ఉన్నంత బాలెన్స్ ఎవరికీ ఉండదని కూడ చెప్పొచ్చు.. అలాగే రవితేజగారు కూడ అంతే.. ఒక సినిమాకి చేయాల్సిన న్యాయం కష్టం సర్వస్వం పెడతారు.. ఫలితం మాత్రం ప్రేక్షకులచేతిలో ఉంటుందని బలంగా నమ్ముతారు.

**ఈచిత్రం కోసం అందరూ ఫ్యాన్స్‌లా పనిచేశాం అన్నారు. ఇలా ఫ్యాన్ సెంట్రిక్ అవటం వలన రెగ్యులర్ ఆడియెన్స్‌ను మర్చిపోతున్నామనే భావన కలుగుతుంది కదా.?**
నిజానికి ఈ కథ లాక్‌డౌన్‌కు ముందు ఒక ఫ్యాన్‌బాయ్‌గానే చెప్పాను.. అయితే లాక్‌డౌన్‌లో పరిస్థితులు మారిపోయాయి.. అన్నివర్గాల ప్రేక్షకులు ఓటీటీకి అలవాటుపడ్డారు. డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటుపడ్డారు.. ఈ క్రమంలో అందరినీ అలరించే కథ చెప్పాలని దృష్టిపెట్టాం.. దాంట్లో నుంచి వచ్చిన క్యారెక్టరే రవితేజగారిది.. ఒక ఫ్యాన్ బాయ్‌గా మొదలుపెట్టి ఒక డైరెక్టర్‌గా ఇద్దరిపాత్రలను బ్యాలెన్స్ డిజైన్ చేశాను.. ఇందులోచివరి వరకూ కథే గొప్పగా కన్పిస్తుంది. బిసి సెంటర్‌ఆడియెన్స్‌తోపాటు మల్టీ ఫ్లెక్స్ ప్రేక్షకులనుకూడ అలరించే అన్ని గుణాలు వాల్తేరు వీరయ్యలో కన్పిస్తాయి.

**చిరంజీవి, రవితేజ కాంబినేషన్‌ఎలా ఉండబోతుంది? ఈచిత్రం కథ ఏంటి?**
ప్రతీసీన్‌లో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. అలాగే అద్భుతమైన ఎమోషన్ ఉంటాయి.. పండక్కి రాబోతున్న కలర్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు బ్యూటిఫుల్‌ఎమోషన్స్ ఉన్నచిత్రమిది.

**'వాల్తేరు వీరయ్య' టైటిల్ పెట్టటానికి కారణం?**
వెంకీ మామ, షూటింగ్ సమయంలో యాగంటిలో జరుగుతుననపుడు నాజర్‌గారు ఒక పుస్తకం ఇచ్చారు.. అందులో వీరయ్య అనే పేరు ఆకుట్టకుంది. ఈ టైటిల్‌తో సినిమాచేయాలని అపుడే మా టీంకు చెప్పాను.. అలాగే చిరంజీవిగారు ఇండస్ట్రీకి రాకముందు బాపట్లలో ఉన్నపుడు చిరంజీవిగారి నాన్నగారు దగ్గర పనిచేస్తున్న ఓ హెడ్‌కానిస్టేబుల్ ఐదు పదులు ఇచ్చి ఫొటోషూట్ చేయించారు.. ఆ ఫొటోల వలనే మద్రాసు వచ్చానని చిరంజీవిగారు చెప్పారు.. ఆ కానిస్టేబుల్ పేరుకూడ వీరయ్య. ఇది చాలా నోస్టాలిజిక్‌గా అన్పించింది.. ఇందులో చిరంజీవి పాత్రకు వీరయ్యపేరు అయితే బాగుంటుందని అన్పించింది.. ఇది చిరంజీవిగారికి కూడ నచ్చింది. అలా వాల్తేరు వీరయ్యను లాక్ చేశాం..

**ఇందులో రవితేజది క్యామిమో రోలా?**
అది ఇపుడు చెప్పను.. మీరు 13న చూడాలి.. రవితేజ లేకుండా వాల్తేరు వీరయ్య సినిమాలేదని మాత్రం చెప్పగలను.

**మీరు గోపీచంద్ మలినేని కలిసి పనిచేశారు కదా.. ఇపుడు ఒకేసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎలా అన్పిస్తోంది?**
నేను రైటర్‌గా గోపీ డైరెక్టర్‌గా చాలా కాలం జర్నీచేశాం.. మేమిద్దం బ్రో అని పిలుచుకుంటాం.. ఒకే బ్యానర్‌లో ఇపుడు రెండు చిత్రాలతో రావటం చాలా ఆనందంగాఉంది.. పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్‌లోకలిశాం. ఆల్‌ది బెస్ట్‌చెప్పుకున్నాం.. ఇద్దరి సినిమాలు ప్రేక్షకులను బలంగా ఆకట్టుకుంటాయని నమ్మకగా ఉనానం.

**రవితేజ చాయిస్ ఎవరిది?**
రవితేజ గారి ఛాయిస్ నాదే.. రవితేజ గారిని తీసుకోవాలనే ఆలోచన రావటం, చిరంజీవిగారికిచెప్పటం. ఆయన మరో ఆలోచన లేకుండా ఒకే అనటం చిరంజీవిగారిపై ఉన్న ప్రేమ అభిమానం, నాపై ఉన్న నమ్మక ంతో రవితేజగారు ఒప్పుకోవటం జరిగింది.

**ఈచిత్రంలో కామెడీ గురించి చెప్పండి?**
చిరంజీవిగారి డ్యాన్స్‌తో పాటు ఫన్ టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటాం.. ఫన్ టైమింగ్‌లో ఆయన మాస్టర్.. మనం ఫన్ ఇవ్వగలిగితే దాన్ని స్కై లెవల్‌కి తీసుకెళ్లిపోతా రాయన... ఆ మ్యాజిక్ అంతాచూస్తూ పెరిగాను.. ఈఎనర్జీ అంతా ఆయన నుంచితీసుకోవటం జరిగింది.

> **చిరంజీవిగారు నేను చేసిన సినిమా చూస్తున్నారంటే నాకు రెండు రాత్రుల నిద్రలేదు.. ఆయన జడ్జిమెంట్ చాలా పక్కాగా ఉంటుంది.. వాల్తేరు వీరయ్య మొత్తం చూసి వాల్తేరు వీరయ్యతో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం బాబీ.. అన్నారు.. ఆ రోజు నేను గర్వంగా ఫీలయ్యాను..**

**పూనకాలు లోడింగ్ గురించిచెప్పండి?**
ఇపుడు ప్రతిసినిమాకు హ్యాష్‌ట్యాగ్‌లు పెడుతున్నారు. కొత్తగా ఉండాలి మాస్‌కి తెలిసుండాలి.. అలాంటి టాగ్ గురించి ఆలోచిస్తున్నపుడు పూనకాలు లోడింగ్‌అనే టాగ్‌అయితే బాగుంటుందని అనుకున్నాం.. ఈ టాగ్‌ను అందరూ రిఫరెన్స్‌గా తీసుకోవాలని అనుకున్నాం.. మేం అనుకున్నట్టే ఇపుడు అందరూ లోడింగ్ అనే మాటను పాజిటివ్ వైబ్‌గా వాడుతున్నారు. ఈ విషయంలో మేం సక్సెస్ అయినట్టే..

**'వాల్తేరు వీరయ్య' ఫస్ట్ కాపీ మీరు చూశారు.. ఎలా అన్పించింది?**
నేను చూడటం కంటే 153 సినిమాలు చేసిన చిరంజీవిగారు నేను చేసిన సినిమా చూస్తున్నారంటే నాకు రెండు రాత్రుల నిద్రలేదు.. ఆయన జడ్జిమెంట్ చాలా పక్కాగా ఉంటుంది.. వాల్తేరు వీరయ్య మొత్తం చూసి వాల్తేరు వీరయ్యతో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం బాబీ.. అన్నారు.. ఆ రోజు నేను గర్వంగా ఫీలయ్యాను.. ఆయన నన్ను ఓ తమ్ముడిగా దగ్గరకు తీసుకున్న ఆత్మీయత నా జీవితంలో మర్చిపోలేను.. చిరంజీవి గారి లాంటి మాస్ మూలవిరాట్ నన్ను కౌగిలించుకుని ముద్దుపెట్టుకోవటం సర్రియల్ మూమెంట్ . ఆ ఫొటోని ఫ్రేమ్ కట్టించుకున్నా..

**దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ గురించి?**
చిరంజీవి గారిది దేవిశ్రీ ది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వాల్తేరు వీరయ్య అల్బమ్ బ్లాక్‌బస్టర్ అయ్యింది.. సినిమా థియేటర్‌కి వచ్చే ముందు మొదట గెలిచేది ఆడియోపరంగా అలా మమ్మలిన గెలిపించిన దేవిశ్రీప్రసాద్ గారికి మా టీం అందరి తరపున కృతజ్ఞతలు

**మైత్రీ మూవీ మేకర్స్ గురించి?**
మైత్రీ మూవీమేకర్స్‌తోకలిసి పనిచేయాలని ఎప్పటి నుంచో ఉండేది..ఇలాంటి సమయంలో నవీన్‌గారు సినిమాచేద్దామని అడిగారు. తర్వాత జర్నీ మైదలైంది.. అద్భుతమైన నిర్మాతలు.సినిమా అంటే ప్యాషన్ ..సినిమాకి ఏం కావాలో ఎక్కడా రాజీపడకుండా సమకూరుస్తారు.

**ఈచిత్రానికి సీక్వెల్ ఉంటుందా?**
ఇప్పటికైతే లేదండీ..సినిమా విడుదలైన తర్వాత ప్రేక్షకులు కోరిక బట్టి ఆ దిశగా ఆలోచిస్తాం.

**ఈచిత్రం హిందీ రిలీజ్ ఎపుడు?**
చిరంజీవిగారికి , రవితేజగారికి హిందీలోమంచి మార్కెట్ ఉంది. ఈ ఇద్దరు హీరోలు అక్కడి ఆడియెన్స్‌కి చాలా ఇష్టం.. వాల్తేరు వీరయ్య తెలుగుతోపాటు హిందీలో ఒకేసారి విడుదల చేస్తున్నారు నిర్మాతలు.



# ప్రీరిలీజ్ వేడుకకు సర్వం సిద్ధం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యువ దర్శకుడు బాబీ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం వాల్తేరు వీరయ్య.. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి ప్రీరిలీజ్ ఈవెంట్ విషయాలనుమేకర్స్ వెల్లడించారు.. ఈ వేడుక వైజాగ్‌లో జరగనుంది.. మొదట అక్కడి ఆర్కేబీచ్‌లోఈవెంట్ నిర్వహించాలని అనుకున్నారు. ఆ తర్వాత ప్రభుత్వ అనుమతితో ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో పర్మిషన్ లభించింది.. ఈమేరకు శనివారం రాత్రి మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు.. ఇవాళ ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి జరగనున్న ప్రీరిలీజ్ వేడుకకు భారీస్థాయిలో ప్రేక్షకులు, అభిమానుల,పలువురుసినీ ప్రముఖులు హాజరుకానున్నారు.



# అందాల వడ్డన!

కుర్రకారు కలల రాణి రకుల్‌ప్రీత్‌సింగ్.. సంచలనాలకు ఆమె మారుపేరుగానిలిచింది.. ఎప్పటి కపుడు హాట్‌హాట్ ఫొటో షూట్‌లతోఅభిమానులకు నిత్యం టచ్‌లోనే ఉంటుంది..తాజాగా ఈ భామ గ్రీన్ కలర్ డిజైన్డ్ దుస్తుల్లో మెరిసిపోతూ ఇచ్చిన ఘాటైన ఫోజులు ఇపుడు నెట్టింట హాట్‌టాపిక్‌గామారాయి.. ఈ భామ హాట్‌ఫొటోలకు కుర్రకారు పులకించిపోయింది.. కెరీర్ విషయానికొస్తే తాజాగా ఆమె బాలీవుడ్‌కు వెళ్లాక రకుల్ రేంజ్ ఒకింత మారింది.. అంతేకాదు వివిధ సందర్భాల్లో మీడియాల్లో ఇంటర్వ్యూల్లో కూడ ఎంతో బ్యాలెన్స్‌గా మాట్లాడుతూ వస్తోంది..

# 'కళ్యాణం కమనీయం' లిరికల్ సాంగ్

యువ హీరోసంతోష్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం.. ఈచిత్రంలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నాయిలకగా నటిస్తోంది.. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది. పెళ్లి నేపథ్యంతోసాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల రూపొందిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.తాజాగా ఈచిత్రం నుంచి అయ్యో ఏంటోనాకు. .అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించారు ఈచిత్రంనుంచి ఒక్కొక్కటిగా వస్తున్న పాటలు మ్యూజిక్‌లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి..మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# ఆసక్తి రేపుతున్న జీ5 'ఏటీఎం'

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు ఓటీటీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఉస్తాద్ భగత్‌సింగ్ డైరెక్టర్ . హరీష్ శంకర్ రాసిన కథతో తెరకెక్కింది ఏటిఎం వెబ్‌సిరీస్. బిగ్‌బాస్ తెలుగు 5 టైటిల్ విన్నర్ వీజే సన్నీ కూడ ఈసిరీస్‌తో ఓటీటీలోకి ప్రవేశిస్తున్నారు. ఏటిఎం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్ ఆవిష్కరించారు. సి. చంద్రమోహన్ దర్శకత్వం వహిస్తున్న వెబ్‌సిరీస్ ఇది.. గబ్బర్‌సింగ్, డీజే చిత్రాల ఫేమ్ హరీశ్‌శంకర్ స్టార్




షోరన్నర్ జీ5 ఈ వెబ్‌సిరీస్‌ను తీసుకుంది.. దోపిడీ నేపథ్యంలోసాగే క్రైమ్ థ్రిల్లర్‌ఇది. జనవరి 20 నుంచి జీ5లో ప్రసారమవుతుంది.. ఈసందర్భంగా హరీశ్‌శంకర్ మాట్లాడారు.. దోపిడీ జోనర్‌లో రాసేకథలో చాలా పొటెన్షియల్ ఉంటుందన్నారు. సెట్టింగ్ రియలిస్టిక్‌గా ఉంటుందన్నారు. ఈసిరీస లోదొంగలు రొటీన్‌గా ఉండరని, వాళ్లల్లో ఒప్రత్యేకత ఉంటుందన్నారు. వీజే సన్నీ కీరోల్ చేశారని అన్నారు. స్లమ్ లైఫ్ మీద అతనికున్న ఫ్రస్టేషన్ కన్పిస్తుందన్నారు. నవాబ్ తరహాలో జీవితాన్ని కోరుకున్న అతను ఏంచేశాడనేది ఆసక్తికరం అన్నారు. సిరీస్ గురించి ఇంతకు మించి చెప్పదలచుకోలేదని అన్నారు. పిల్లీ , ఎలుకా గేమ్‌లా ఉంటుందన్నారు.ఓవైపు నవ్విస్తూనే ఉంటుందని చాలా కొత్తప్రయత్నం చేశామని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత హర్షత్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

# 'రైటర్ పద్మభూషణ్' రిలీజ్ డేట్

టాలీవుడ్‌లోని అత్యంత ప్రతిభావంతులైన నటుల్లో ఒకరైన సుహాస్ తనసినిమాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు. హిలేరియస్ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న తన తాజా చిత్రం రైటర్ పద్మభూషణ్‌లో స్ట్రగులింగ్ రైటర్‌గా కన్పించనున్నారు. తాజాగా ఈచిత్రాన్ని చూసిన ప్రముఖ



నిర్మాత అల్లుఅరవింద్‌కు చెందిన గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్స్ సంస్థ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారరు.. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ తెలుగులో విడుదల చేసిన కాంతారా చిత్రం ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈచిత్రాన్ని ఈఏడాది ఫిబ్రవరి 3న థియేటర్లలో విడుదల చేస్తున్నారు.. విజయవాడ నేపథ్యంలోసాగే ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. లహరి ఫిల్మ్స్‌తోకలిసి చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నాయి.. ఈచిత్రానికి నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. అనురాగ్, శరత్, చంద్రు మనోహర్ నిర్మి స్తున్న ఈచిత్రానికి మనోహర్ గోవిందస్వామి సమర్పిస్తున్నారు. శేఖర్‌చంద్ర సంగీతం అందిస్తున్నారు..

# 'అష్టదిగ్బంధనం' ఫస్ట్‌లుక్ పోస్టర్

ఎంకెఎకెఎ ఫిల్మ్ ప్రొడక్షన్స్ పతాకంపై మనోజ్‌కుమార్ అగార్వల్‌నిర్మాతగా బాబా పిఆర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నచిత్రం అష్టదిగ్బంధనం.. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విడుదల చేశారు.. ఈచిత్రం టైటిల్ చాలా బాగుందని, సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈసినిమా ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వబోతున్నామన్నారు. డైరెక్టర్ ఎనర్జిటిక్ అని



, తను సినిమా మీద ఫుల్‌ఫోకస్ పెట్టి, ఒక ప్యాషన్‌తోఈసినిమాను చేశారని అన్నారు.. మలయాళంలో బాస్లక్ బస్టర్ ట్రాన్స్ సినిమాకు సంగీతం అందించిన జాక్సన్ విజయన్ మాసినిమాలో భాగమయ్యారని అన్నారు. సైమా అవార్డు గ్రహీత సూర్యభరత్ చంద్ర ఈసినిమాలో నటిస్తున్నారని అన్నారు..దర్శకుడు బాబా పిఆర్ మాట్లాడుతూ ఈసినిమా హైదరాబాద్ నేపథ్యంగా సాగే హై ఓల్టేజ్ మూవీ అన్నారు. యాక్షన్, క్రైమ్, థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు. ప్రేక్షకులకు కచ్చితంగా ఆకట్టుకుంటుందన్నారు.. లీడ్ రోల్ పోషించిన సూర్య భగత్ చంద్ర మాట్లాడుతూ సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. ఇప్పటికే 80శాతం కంప్లీట్ అయ్యిందన్నారు. మంచినటనకు స్కోప్ ఉన్న పాత్ర దక్కిందని, నాపై నమ్మకం ఉంచి సినిమాలో అవకాశం కల్పించిన మేకర్స్ ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రిషికా తదితరులు మాట్లాడారు.

# ఎఫ్‌ఎం 2 డబుల్ మస్తీ..

గుల్లు దాదా, తబర్, ప్రియ ప్రధానపాత్రల్లో నటించిన హైదరాబాద్ సినిమా ఎఫ్‌ఎం 2 డబుల్ మస్తీ.. షాన్స్ ఫిలిమ్స్ బ్యానర్‌పైమహ్మద్ మిను ఖాన్ దర్శకత్వంలో మహమ్మద్ షాహిద్ ఆలీ సిద్ధిక్ నిర్మించారు.. ఒలి మహమ్మద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా ఈనెల6న రిలీజ్ అయి అన్ని కేంద్రాల్లో హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా నిర్మాత మహమ్మద్‌షాహిద్ ఆలీ సిద్ధిక్ మాట్లాడారు.. నూతన సంవత్సరం కానుకగాఈనెల6న విడుదలైన మాచిత్రాన్ని ఆదరిస్తున్న్ర పేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. హైదరాబాద్ సినిమాగా అన్ని ఏరియాల్లో రిలీజ్ అయిన ఈసినిమా మంచి హౌస్‌ఫుల్‌కలెక్షన్స్‌తో రన్ అవుతోందన్నారు. గుల్లు దాదా, తమర్ ప్రియల నటనకు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మ్యాజిక్ స్క్రీన్‌ప్లేతో అద్భుతంగా దర్శకుడు తెరకెక్కించారన్నారు.



# ముఖ్యమంత్రికే వీరు భద్రతా సిబ్బంది



చుట్టూ కోట్లమంది అభిమానులు.. వాళ్లు పంచే ప్రేమ! ప్రజానాయకులు ఎదురైనప్పుడు అదే చూస్తాం. గమనిస్తాం! ఆ అభిమానం మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని పసికట్టే డేగకళ్లు కూడా ఉంటాయి. అదే భద్రతావలయం. సాధారణంగా ఈ విధుల్లో మగవాళ్లే కనిపిస్తారు. కానీ 'మేమూ వాళ్లతో సమానమే' అని నిరూపించుకున్నారు తమిళనాడు ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందిలో ఉన్న మహిళా అధికారిణులు..

ముఖ్యమంత్రికి వ్యక్తిగత భద్రత అంటే సాధారణ విషయం కాదు. చూపులు.. బుల్లెట్ కన్నా వేగంగా దూసుకుపోవాలి. ఆపదలను స్కానర్ల కన్నా ముందే పసిగట్టాలి. రెప్పపాటులో అప్రమత్తం కావాలి. ప్రాణాలివ్వడానికైనా సిద్ధపడాలి. అంతటి తెగువ, సాహసం, గుండె ధైర్యం ఉన్న వాళ్లే ఈ పనికి అర్హులు 'ఇవన్నీ ఆడవాళ్లు చేయగలరా?' అని అంతా సంశయించిన సమయంలోనే వాళ్ల అనుమానాల్ని పటాపంచలు చేస్తూ విజయవంతంగా రాణిస్తున్నారీ మహిళలు. వారే.. ఎస్ఐ ధనుష్ కన్నగి, హెడ్‌కానిస్టేబుల్ దిల్షాన్ బేగం, కానిస్టేబుళ్లు పవిత్ర, మోనిషా, విద్య, కాళీశ్వరి, సుమతి, కౌసల్య, రామిలు. 10 నెలలుగా ముఖ్యమంత్రి భద్రతా విధులు నిర్వర్తిస్తూ శభాష్ అనిపించుకున్నారు.

**సామాన్యులకు చోటు...**
ముఖ్యమంత్రి భద్రతలోనూ మహిళలకు స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఏడాది తమిళనాడు ప్రభుత్వం. మహిళా పోలీసుల నుంచి దరఖాస్తుల్ని ఆహ్వా నించింది. రాష్ట్రవ్యాప్తంగా 80 మంది దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రికి రక్షణ కల్పించే సత్తా తమలో ఉందని, అందుకు మానసికంగా సిద్ధంగా ఉన్నామని, ఎలాంటి పరిస్థితులకైనా తట్టుకుంటామని ధ్రువపత్రాలు సమర్పించారు. అనేక వడపోతలు, కఠిన శిక్షణ తర్వాత వీరిల తొమ్మిది మందిని ఎంపిక చేశారు. ఈ ఏడాది మహిళా దినోత్సవం రోజు నుంచీ వారికి సిఎం భద్రతా బృందంలో స్థానం కల్పించారు.

ఏ స్థాయి భద్రతా విధులైనా నిర్వహించగలమని బలంగా నమ్మాం. సిఎం కోర్ ప్రొటెక్షన్ టీంలో అవకాశం రావడం మాకో పెద్ద సవాల్. పనితీరుతో నిరూపించుకుంటున్నాం' అని చెప్పారు ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్న ధనుష్ కన్నగి. సిఎం కాన్వాయ్‌లో వీరికి ప్రత్యేక వాహనాన్నీ కేటాయించారు.

**కఠిన శిక్షణ....** కమాండో ఫోర్స్ ట్రైనింగ్ స్కూల్‌లో కఠినమైన శిక్షణ తీసుకున్న తర్వాతే వీరంతా ఈ స్థాయికి చేరుకున్నారు. 'తెల్లవారుజాము నుంచే మైదానంలో పరుగులు పెడుతూ, వేగంగా పుషప్స్ చేస్తూ దినచర్యను మొదలు పెట్టే వాళ్లం. అత్యాధునిక ఆయుధాల వాడకంలో తర్ఫీదు పొందాం. ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ ఇలా. పలు రకాల తుపాకుల ఫైరింగ్‌లో ప్రతిభ కనబరిచాం. బాంబుల్ని గుర్తించడం, రద్దీని చాకచక్యంగా నియంత్రించడం, కారు, మోటారుబైక్‌ల్ని వేగంగా నడపడం, చేతిలో ఆయుధం లేకున్నా ఏకకాలంలో కనీసం అయిదుగురితో పోరాడటం వంటివి మా శిక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలు. మార్షల్ ఆర్ట్స్ కూడా నేర్చుకున్నాం. అన్నింటికీ మించి ఒత్తిడిని జయించడం, ప్రమాదాల్ని అత్యంత వేగంగా గుర్తించడంలోనూ శిక్షణ ఇచ్చారని అంటున్నారీ బృంద సభ్యులు.

**చేతుల్లో ఎక్స్-95........** ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రస్తుతం.. జెడ్‌ప్లస్ కేటగిరీ భద్రతలో ఉన్నారు. ఆయనకు దగ్గరగా ఉండే కీలక బృంద సభ్యులే వీరంతా. సిఎంను ఎవరు కలవాలన్నా వీరి అనుమతి పొందాల్సిందే. నిమిషానికి 750 నుంచి 950 రౌండ్లు కాల్చే ఎక్స్-95 సబ్‌మెషిన్ గన్లు వీరి చేతుల్లో ఉంటాయి. ఎకె-47, 9ఎంఎం పిస్టల్ లాంటి ప్రత్యేక ఆయుధాలూ ధరిస్తారు. సిఎం పర్యటనల్లో ఉన్నప్పుడు సఫారీ దుస్తుల్లో ఉంటూ రద్దీని చాకచాక్యంగా నియంత్రిస్తారు. వీరి పని తీరుకు మెచ్చిన ముఖ్యమంత్రి అన్ని షిప్టుల్లోనూ, అన్ని రకాల పర్యటనల్లోనూ వీరికి అవకాశం కల్పిస్తున్నారు. 'మహిళలమైనా ఈ విధులు మాకేమీ ఇబ్బందిగా అనిపించడంలేదు. మా స్ఫూర్తిని అందుకుని మరికొంతమంది యువతులు పోలీసు, రక్షణ రంగాల్లో సంక్లిష్ట బాధ్యతల్లోకి వస్తారని ఆశిస్తున్నాం' అంటున్నారీ మహిళలు. ❑

# 23వ పాశురం

మారి మలై ముళంగల్ మన్నిక్కిడ న్దుఅంగుమ్
శీరియశింగమఱివిత్తు త్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్ పేర్‌న్దుదఱి
మూరి నిమిర్‌న్దు ముళంగి ప్పఱప్పట్టు
పోదరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్
కోయిల్ నిన్ఱింగనే పోందరుళి, కోప్పుడైయ
శీరియ శింగాననత్తిరున్దు, యామ్‌వన్ద
కారియ మారాయ్ న్దరుళే లో రెమ్బావాయ్॥



## తిరుప్పావై

**ఇరవై మూడవ పాట**

కొండ గుహాయందు నిదురించు కొదమసింగం
రుద్రరూపము దాల్చి వడలు విరచి
భీకరంబుగ అఱచి కేశములు నిగడపొడిచి
నిద్రమేల్కొంచి గుహవిడిచి వెడలినట్లు
ఠీవి, దర్పము, శౌర్యము పొంగునట్లు
లేచి రావలె శౌరి! నీవారాజసింగమట్లు
వచ్చి, జయము నిచ్చెడు
రత్న సింహాసనమున చేరి
అడగవలయును మా మంచి చెడ్డలన్ని
నీలిదేహము నిగనిగా మెరయుచుండ
మేము నోచిన మానోము పంట పండ

**భావం:** శౌర్యము గల సింహం పర్వత గుహలో నిదురించుచున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళము గల వెంట్రుకలను నిగుడుగా దులుపుకొంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్ఠమైన మనోహరమైన సింహాసనముపై కూర్చొ. మేము వచ్చిన పనిని తెలుసుకో. మాపై దయచూపు.

**ఫలం:** అధికార ప్రాప్తి. ❑

## ఫోన్‌కు దూరంగా ..

కొద్దిసేపు అనుకుంటూ ఏదో వీడియో చూస్తూ కూర్చుంటాం. సమయం ఎలా గడిచిందో కూడా గమనించం. నిద్ర సరిగా లేక మరుసటి రోజు అలసిన ముఖం. పిల్లలను ఫోన్‌కు దూరంగా ఉంచడానికి ఎన్ని తిప్పలు పడతాం. కనిపించకుండ ఎక్కడో దాస్తుంటాం కూడా. ఇలాంటప్పుడు కొన్ని ముఖ్యమైన కాల్స్ మిస్ అవుతుంటాయి. పిల్లల్ని కోప్పడి హోంవర్క్ చేయిస్తుంటాం. మనమేమో ఫోన్ చేతిలో పట్టుకొని ఉంటాం. వాళ్ల దృష్టి మాత్రం చేసే వర్క్ మీద ఎందుకుంటుంది? 'స్వీయ నియంత్రణ' ఉండట్లేదు అనుకున్నవాళ్ల కోసమే వచ్చాయి 'ఫోన్‌లాక్ బాక్స్'లు పెట్టెలాంటి దాంట్లో ఫోన్‌ను పెట్టి ఎంతసేపు దూరంగా ఉండాలనుకుంటున్నారో టైమ్ సెట్ చేసుకుంటే సరిపోతుంది. మరి ఫోన్ వస్తే ఎలగంటారా? ఫోన్ చేసు కోవడానికీ,



వచ్చినదాన్ని మాట్లాడటానికీ వీలుగా తయారు చేశారు. 'సెల్ఫ్ కంట్రోల్ టైమర్ లాకర్'గానూ పిలిచే దీని అవసరం మీకూ ఉందనిపిస్తోందా? అయితే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. ❑

## గర్భసంచి జారకుండా..

కొందరికి గర్భసంచి ఉండాల్సిన చోట ఉండకుండా కిందికి జారుతుంది. నడుము, పొత్తికడుపు కండరాలు బలహీనమవడం లాంటి కారణాలతో అలా జరిగే అవకాశముంది. సేతుబంధాసనం లేదా బ్రిడ్జిపోజ్‌తో ఆ సమస్యను నివారించవచ్చు.



**ఎలా చేయాలంటే..** ఈ భంగిమ వంతెనను తలపిస్తుంది. కనుక సేతుబంధాసనం అన్నారు. వెల్లకిలా పడుకుని చేతులను పక్కనే నిటారుగా జాపి ఉంచాలి మోకాళ్లను వంచి పాదాలను నేల మీద ఆనించాలి. వెన్ను భాగాన్ని లేపగలిగినంత పైకి లేపాలి. ఇప్పుడు చేతులతో కాలి మడమలను పట్టుకోవాలి. కాళ్లూ, చేతులూ, భుజాల సాయంతో మీ బరువును నిలపండి. నడుమును పైకి లేపే క్రమంలో శ్వాస తీసుకుంటూ పిరుదులను గట్టిగా బిగించాలి. శ్వాసను కొంతసేపు ఆపి ఉంచితే మంచిది. లేదంటే ఆపగలిగినన్ని క్షణాలు ఆపి, ఆనక మెల్లగా వదులుతూ నడుమును కిందికి దించాలి. ఇలా కనీసం ఒక పదిసార్లు చేయాలి. గర్భసంచి, పొత్తికడుపు కండరాలు దృఢత్వాన్ని సంతరించు కుంటాయి. దీనివల్ల కిందికి జారిన గర్భసంచి కాస్తపైకి జరుగుతుంది. భవిష్యత్తులో కూడా స్థిరంగా ఉంటుంది. ❑

# సంక్రాంతి జంతికల రుచులు





సంక్రాంతికి ముంగిట్లో ముగ్గులు వేస్తారు. కానీ మీరు మాత్రం కాస్త ప్రత్యేకంగా నూనెలో అందమైన మెలికల ముగ్గులు వేసుకోవాలనుకుంటున్నారా. అయితే ఈ రకరకాల జంతికలు మీ కోసమే. వెంటనే ప్రయత్నించి రుచులను ఆస్వాదించండి మరి...

### కొబ్బరిపాలతో..

**కావాల్సినవి :** బియ్యప్పిండి-రెండు కప్పులు, చిక్కని కొబ్బరిపాలు-కప్పు, మినప్పిండి-పావుకప్పు-నువ్వులు, జీలకర్ర-టీస్పూన్ చొప్పున, ఇంగువ-చిటికెడు, వెన్న-టేబుల్‌స్పూన్, ఉప్పు-తగినంత.

**తయారీ :** వెడల్పాటి గిన్నెలో బియ్యప్పిండి, మినప్పిండి, వెన్న, మిగిలిన పదార్థాలన్నీ వేయాలి. దీంట్లో కొబ్బరిపాలు పోస్తూ బాగా కలపాలి. అవసరమైతే కొన్ని నీళ్లు కూడా పోయాలి. కడాయిలో నూనె పోసి వేడిచేయాలి. జంతికల గొట్టంలో పిండి మిశ్రమాన్ని పెట్టి జంతికలను నూనెలోకి ఒత్తుకోవాలి. నేరుగా నూనెలోకి వేయడం ఇబ్బందిగా ఉంటే. గరిటె మీద వేసుకుని నూనెలోకి వదలొచ్చు. మధ్యస్థంగా ఉండే మంట మీద జంతికలను రెండు వైపులా వేయించి తీయాలి.

### అటుకులతో..

**కావాల్సినవి :** బియ్యప్పిండి, అటుకులు-కప్పు చొప్పున, కారం-టీస్పూన్, నువ్వులు-రెండు టీస్పూన్లు, వాము-టీస్పూను, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత.

**తయారీ :** అటుకుల్లో నీళ్లు పోసి కాసేపు నానబెట్టి నీటిని వంచేయాలి. తర్వాత వీటిని మెత్తని పేస్టులా చేయాలి. గిన్నెలో బియ్యప్పిండి. అటుకుల పేస్టు, మిగతా పదార్థాలన్నీ వేయాలి. కొద్దిగా నీళ్లు పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కాస్త నూనె రాసి, పిండి మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి. కొన్ని జంతికలను సన్నగా, మరికొన్నింటిని కాస్త లావుగానూ వేసుకోవచ్చు.



### మసాలా జంతికలు..

**కావాల్సినవి :** బియ్యప్పిండి-రెండు కప్పులు, సెనగపిండి, ముప్పావు కప్పు, వెన్న-పావు కప్పువాము, నువ్వులపొడి-రెండు టీస్పూన్లు, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, కారం- టీస్పూన్, గరంమసాలా పొడి-టీస్పూన్,



చాట్‌మసాలా పొడి - అర టీస్పూన్.

**తయారీ :** వెడల్పాటి పాత్రలో బియ్యప్పిండి, సెనగపిండి మిగతా పదార్థాలన్నీ వేసుకోవలి. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండిని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కొద్దిగా నూనెరాసి కొంచెం మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి మరిగించి జంతికలు వేయాలి. మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి.

### మిక్స్‌డ్‌దాల్‌తో..

**కావాల్సినవి :** బియ్యప్పిండి-రెండు కప్పులు-మినపప్పు-రెండు టేబుల్‌స్పూన్లు, సెనగపప్పు, పెసరపప్పు, కందిపప్పు-టేబుల్‌స్పూన్ చొప్పున, కారం- టేబుల్‌స్పూన్, ఇంగువ- చిటికెడు, ఉప్పు-తగినంత.

**తయారీ :** మినప, సెనగ, పెసర, కందిపప్పులను వేయించి పొడి చేసుకోవాలి. వెడల్పాటి ప్లాలో బియ్య ప్పిండి, ఈ పొడి వేయాలి. దీంట్లోనే మిగతా పదార్థాలు వేసి బాగా కలపాలి. కొంచెం కొంచెంగా నీళ్లు పోస్తూ పిండి ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కొద్దిగా నూనె రాసి కొంచెం పిండిని అందులో పెట్టాలి. కడాయిలో నూనె పోసి మరిగించి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి.



### మనోహరం....

**కావాల్సినవి:** సెనగపిండి-కప్పు, బియ్యప్పిండి-అరకప్పు, వెన్న-టేబుల్‌స్పూన్, ఉప్పు-చిటికెడు, బెల్లంపాకం కోసం. బెల్లం తురుము-ఒకటిన్నర కప్పు, యాలకుల పొడి-అర టీస్పూన్.

**తయారీ :** పాత్రలో సెనగపిండి, బియ్యప్పింపిండి, మిగతా పదార్థాలు వేసుకోవాలి. కొంచెం నీళ్లు పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టం లోపల కొద్దిగా నూనె రాయాలి. కడాయిలో నూనె పోసం వేడిచేసి జంతికలు వేయాలి. మధ్యస్థంగా ఉండే మంట మీద వీటిని రెండు వైపులా వేయించాలి. వీటిని చల్లార్చి గాలి తగలకుండా భద్రపరచాలి. ఇప్పుడు వెడల్పాటి పాత్రలో బెల్లంపాకాన్ని వేసి దానితో ఉండచుట్టాలి. ఉండలా చుట్టుకుంటే పాకం సిద్ధమైనట్టే. దీంట్లో యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ పాకంలో ముందుగా చేసి పెట్టుకున్న మురుకలు వేసి కాసేపు ఉంచి తీసి ప్లేటులో వేసి బాగా చల్లారిన తర్వాత తీసి దాచాలి.



## వయసుకు మించి మాట్లాడుతుంటే..

టివిలూ, సినిమాల ప్రభావం కొంత, ఇంట్లో పరిస్థితులు ఇంకొంత... కొందరు చిన్నారులు వయసుకు మించి మాట్లాడేస్తుంటారు. ఈ మాటలు మొదట్లో ముద్దుముద్దుగా అనిపించినా.. కొన్నాళ్ల తర్వాత అసహనం కలిగిస్తాయి. నలుగురిలో పిల్లల ప్రవర్తన ఇబ్బంది కలిగించవచ్చు. దీన్ని నియంత్రిం చాలంటే.. ఈ సూచనలు పాటించి చూడండి. పిల్లల్ని కూర్చో బెట్టి ఆటలు ఆడించడం, కథలు చెప్పడం తగ్గించేశాం. దాంతో కాస్త ఖాళీ దొరికినా టివికి అతుక్కుపోతున్నారు. టివిలో వినిపించే మాటలే వాళ్లు ఒంట పట్టించుకుంటున్నారు. దాంతో ఎక్కువగా మాట్లాడేస్తుంటారు. అతిగా ప్రవర్తిస్తుంటారు. పిల్లల ప్రవర్తనను గమనించాల్సి బాధ్యత పెద్దలదే నియమిత సమయంలోనే టివి చూసేలా కట్టడి చేయాలి. వారికి సరైన వ్యాపకం ఉండేలా చూసుకోవాలి. పుస్తకాలు చదివిండం, నీతి కథలు చెప్పడం, మెదడుకు పదును పెట్టే పిజిల్స్ చేయించడం.. ఇవన్నీ చిన్నా రుల్లో మార్పు నకు దోహదం చేస్తాయి. వయసుకిమించిన మాటలు పిల్లల్లో మేధస్సు కు గుర్తింపేదుకోవొచ్చు.



కానీ, అవి సున్ని తంగా, సానుకూలంగా ఉంటేనే మేలు. అన్నీ తెలుసు అన్నట్లుగా ప్రవర్తించినా, అనవసర మైన పేచీలకు దిగినా.. వారి చురుకుతనం దారి తప్పుతోందని గుర్తించండి. మొదటి నుంచే వాస్తవి కతకు, ఊహకు మధ్య తేడాలను పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. అప్పుడు వారి ప్రవర్తన వాస్తవికతకు దగ్గరకు ఉంటుంది. పిల్లలు మాట్లాడేటప్పుడు తప్పొప్పులను ఎప్పటికప్పుడు సరిచేయడం మంచిది. అలానే పెద్దల మాటలను పిల్లలు అనుకరించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే వారి ముందు అనవసర పదప్రయోగాలు, వ్యాఖ్యలు చేయొద్దు. ❑


**చెలి చిట్కా**

పులిహోర కోసం అన్నం వండుతున్నపుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది.



## ముత్యాల ముగ్గు

15 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి
5 వరకు






వసంత
సీతారంబాగ్
హైద్రాబాద్



జి.పద్మావతి
విశాఖపట్నం



17 చుక్కలు
1 వరకు
అటు ఇటు వదిలి

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

# టి20 సిరీస్ భారత్ కైవసం




## సూర్యకుమార్ యాదవ్ సెంచరీ

## 91పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్

**రాజ్‌కోట్:** టి20 సిరీస్ నెగ్గాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మూడో టి20 మ్యాచ్‌లోభారత జట్టు అధ్భుతంగా రాణించింది. బ్యాటింగ్,బౌలింగ్ విభాగాల్లో మంచి ప్రదర్శనచేసిన టీమిండియా శ్రీలంకపై ఘనవిజయం సాధించింది. నిర్ణయాత్మక మూడో టి20 టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా శ్రీలంకకు 229 పరుగుల భారీ లక్ష్యం నిర్దేశించింది. అనంతరం లంక జట్టును 137 పరుగులకు ఆలౌట్‌చేసింది. 91 పరుగులతేడాతో ఘనవిజయం సాధించింది. మూడు టి20ల సిరీస్‌ను 2:1తేడాతో కైవసంచేసుకుంది. అద్భుత శతకంతో కదంతొక్కిన సూర్యకుమార్‌యాదవ్ ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 112 పరుగులుచేసాడు. 51 బంతుల్లో తొమ్మిది సిక్స్‌లు, ఏడుఫోర్లుసాధించాడు. ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా వచ్చాడు. 360 డిగ్రీస్ ఆటతీరుతో మైదానం నలువైపులా బంతిని తరలించిన సూర్యకుమార్ టి20ల్లో మూడో సెంచరీ నమోదుచేసాడు. 2023లో తొలిసెంచరీచేసిన రికార్డుకూడా పట్టేసాడు.

ఈ మూడు శతకాలు వేగంగా చేసినవే కావడం విశేషం. కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా తొలిసిరీస్‌ను గెలవడం మరోరికార్డు. రెండో టి20లో నోబాల్స్‌తో విమర్శలపాలయిన పేసర్ అర్ష్‌దీప్‌సింగ్ ఈమ్యాచ్‌తో గాడినపడి మూడు వికెట్లు తీసాడు. శ్రీలంక జట్టులో కెప్టెన్ దాసున్ శనక 23పరుగులుచేసాడు. 17 బంతుల్లో రెండు సిక్స్‌లుసాధించాడు. కుశాల్ మెండిస్ 23 పరుగులుచేసాడు. 15 బంతుల్లో రెండు ఫోర్లు రెండు సిక్స్‌లుచేసినవే అత్యధిక పరుగులు కావడం గమనార్హం. భారీ లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో ఆదినుంచే భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నించిన లంకజట్టు క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోయింది. ధనుంజయ డిసిల్వా 22 చరిత్ అసలంక 19 నిస్సాంక 15 పరుగులుచేసాడు. మిగిలినవారంతా సింగిల్‌డిజిట్‌కేపరిమితం అయ్యారు.మధ్యలో కెప్టెన్ షనక మినహా ఇతర బ్యాటర్లు ఇన్నింగ్స్‌లో అంతాగా మెరుపులు ఏమీ చూపించలేకపోయారు. భారత పేసర్లు శ్రీలంక జట్టు ఓటమిని శాసించారు. అర్ష్‌దీప్‌సింగ్‌మూడు వికెట్లు తీయగా సారథి హార్ధిక్‌పాండ్యా రెండువికెట్లు ఉమ్రాన్‌మాలిక్ రెండు వికెట్లు, యుజ్వేంద్ర చాహల్‌రెండు వికెట్లు తీసారు. అక్షర్‌పటేల్ ఒక వికెట్‌తీసాడు.

155 కిలోమీటర్ల స్పీడ్‌తో అబ్బురపరిచిన యువబౌలర్ జమ్ముతావి ఎక్స్‌ప్రెస్ ఉమ్రాన్ మాలిక్ ఈమ్యాచ్‌లో 148 కిలోమీటర్ల స్పీడ్‌తో అద్భుతమైన యార్కర్ సంధించాడు. బుల్లెట్లలాంటి బంతులతో పేసర్లు శ్రీలంక బ్యాటర్లను ఇబ్బంది పెట్టగా అటు అక్షర్‌పటేల్, యుజువేంద్రచాహల్ కూడా కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసి ఆకట్టుకున్నారు.

## సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మళ్లీ చేతన్‌శర్మ



**న్యూఢిల్లీ:** బిసిసిఐ సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా చేతన్‌శర్మ మరో సారి నియమితుడయ్యాడు. బిసిసిఐ ఈ ఎంపికను శనివారం అధికారికంగా ప్రకటించింది. చేతన్‌తోపాటు కమిటీలో శివ్ సుందర్‌దాస్, సుబ్రతో బెనర్జీ, సలీల్ అంకోలా, శ్రీధరన్ శరత్‌కు చోటుదక్కింది కాగా టి20 ప్రపంచకప్ 2022లో రోహిత్‌సేన దారుణ వైఫల్యం నేపథ్యంలో సెలక్షన్‌కమిటీని బిసిసిఐ రద్దుచేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో చేతన్‌శర్మ ఛైర్మన్‌గా ఉన్న కమిటీని రద్దుచేసి ఖాళీస్థానాల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఇదేక్రమంలో మరోసారి చేతన్‌వైపే మొగ్గుచూపించిన బిసిసిఐ ఆతడిని దరఖాస్తుచేసుకోవాల్సిందిగా సూచించారని గతంలో వార్తలువచ్చాయి ఈనేపథ్యంలో ఎంఎస్ సులక్షణనాయక్, అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతోకూడిన క్రికెట్ అడ్వయిజరీ కమిటీ ఆలిండియా మెన్‌సెలక్షన్‌కమిటీని ఖరారుచేసింది. నవంబరు 18న ఐదుపోస్టులకోసం దరఖాస్తులుకోరితే మొత్తం 600 మందివరకూ దరఖాస్తులు వచ్చాయని వెల్లడించింది .వీరిలో 11 మందిని షార్ట్‌లిస్ట్‌చేసి చివరిగా కావాల్సిన ఐదుగురిని ఎంపికచేసారు. ఈ కమిటీకి చేతన్‌శర్మ ఛైర్మన్‌గా ఉంటాడని ప్రకటించింది.




## వుమన్ ఐపిఎల్ వేలానికి

# బిసిసిఐ కసరత్తులు

## రిజిస్ట్రేషన్‌కు ఈనెల 26 డెడ్‌లైన్

## ఐదు కేటగిరీల్లో క్రికెటర్ల ధరలు ఫిక్స్

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహిళల ఇండియన్ ప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌కు రంగం సిద్ధం అయింది. ఈ ఏడాదే ఐదు ఫ్రాంచైజీలతో మహిళల ఐపిఎల్‌నిర్వహిస్తామని ఇప్పటికే బిసిసిఐ ప్రకటించింది. పురుషుల ఐపిఎల్‌ప్రారంభానికి ముందే ఈ లీగ్‌ను పూర్తిచేయాలని భావిస్తున్న బిసిసిఐ ఆదిశగా కసరత్తులుప్రారంభించింది. ఇప్పటికే మీడియా హక్కులకోసం టెండర్లను ఆహ్వానించిన బోర్డు జట్ల ఎంపిక ఆటగాళ్ల వేలం ప్రక్రియపై ఫోకస్‌పెట్టింది. పురుషుల మాదిరి వేలంద్వారానే ఆటగాళ్లను ఎంపికచేస్తామని ప్రకటించిన బిసిసిఐ ప్లేయర్ల రిజిస్ట్రేషన కోసం జనవరి 26ను తుదిగడువుగా విధించింది. ఆటగాళ్ల కనీస ధరలను ఐదు కేటగిరీలుగాచేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసిన అమ్మాయిలు, సెంట్రల్ కాంట్రాక్టుల్లో ఉన్నవారురూ.30, రూ.40, రూ.50 లక్షల కనీసధరల్లో పేర్లు నమోదుచేసుకోవచ్చు అరంగేట్రంచేయని క్రికెటర్లు రూ.10, రూ,.20 లక్షల విబాగాల్లో పేర్లునమోదుచేసుకోవాలి. మహిళల ఐపిఎల్‌లో స్థానిక క్రికెటర్లు ఎక్కువ పాల్గొనేలాచూడాలని రాష్ట్రసంఘాలను బిసిసిఐ ఆదేశించింది. విదేశీ క్రికెటర్లకు కూడా ఐదువిభాగాలే ఉంటాయని చెప్పింది., కనీసధరలగురించి బిసిసిఐ అధికారికప్రకటన రావాలి. క్రికెటర్ల వేలం తేదీలు ఇంకా ఖరారుకాలేదు. ఫిబ్రవరి 11న వేలం నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## భర్త సెంచరీని చూసి భార్య హార్షాతిరేకం!

## స్టేడియంలోనే ఏడ్చేసిన సర్ఫరాజ్ సతీమణి



**కరాచి:** సుదీర్ఘకాలం తర్వాత జట్టులోకి వచ్చినభర్త స్టేడియంలోసెంచరీ కొట్టి విజయసంకేతాలిస్తే ఆ దృశ్యం చూసిన ఆతడి భార్య సంతోషం పట్టలేక స్టేడియం లోనే ఏడ్చేసింది. ఆ క్రికెటర్ ఎవరోకాదు మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ సెంచరీపై ఆతనిభార్య స్వయంగా గ్యాలరీలోకూర్చుని చూసి సంతోషంతో ఏడ్చేసింది. పాకిస్థాన్ న్యూజిలాండ్ జట్లమధ్యజరిగిన రెండోటెస్టులో మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్ సిరీస్‌లో అద్భుతంగారాణించాడు. నాలుగు ఇన్నింగ్స్‌లోమూడింట అర్థ సెంచరీ లతో ఆకట్టుకున్నాడు. ఇక కివీస్‌తోజరిగిన రెండో టెస్టు చివరి ఇన్నింగ్స్‌లో పాక్‌జట్టు కష్టాల్లో ఉండగా మైదానంలోకివచ్చాడు. బాబర్ విఫలమైనచోటే సర్ఫరాజ్ అద్భుతమైన ఆటతీరుచూపించాడు. 118 పరుగులుచేసి పాక్‌జట్టును దాదాపుగా గెలిపించాడు. ఆతడు సెంచరీచేసినపుడు సర్ఫరాజ్‌భార్య స్టేడియంలోనే ఉంది. స్వదేశంలో ఎనిమిదేళ్లతర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లోసెంచరీచేయడంచూసి ఆమె సంతోషంతో కన్నీటిపర్యంతం అయింది. ఇపుడు గ్లాస్‌డోర్ వెనకనుంచి ఆమె ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఈసిరీస్‌లో సర్ఫరాజ్ మొత్తం 335 పరుగులతోరాణించాడు. రెండోటెస్టులో జట్టును ఒంటిచేత్తో విజయానికి చేరువచేసాడు. ఆతడు ఔట్ అయ్యాకా మిగిలిన క్రికెటర్లు గ్రౌండ్‌లో ఎక్కువసేపు నిలవలేదు. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన సర్ఫరాజ్‌కు ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ దక్కినసంగతి తెలిసిందే.




## రిషబ్‌పంత్ మోకాలికి శస్త్రచికిత్స

**ముంబయి:** టీమిండియా వికెట్‌కీపర్‌బ్యాటర్ రిషబ్‌పంత్ ప్రమాదంలో గాయపడి ముంబయి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే డెహ్రాడూన్‌లోని మాక్స్ ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జరీచేసిన వైద్యులు ఇపుడు ముంబయి ఆసుపత్రిలో మోకాలికి శస్త్రచికిత్సచేసారు. ముంబయి లోని కోకిలాబెన్ ఆసుపత్రిలో పంత్ చికిత్సపొందుతున్నాడు. ఈక్రమంలోనే పంత్‌కు శస్త్రచికిత్సచేసారు. మోకాలి లిగమెంట్లకు సర్జరీచేయించినట్లు బిసిసిఐ వర్గాలు వెల్లడించాయి. పంత్ ఆరోగ్యం కుదుటపడ్డాక లండన్‌లో సర్జరీచేయించాలని తొలుత బిసిసిఐ భావించింది. కానీ ముంబయిలోనే చేయించారు. రిషబ్‌పంత్ మోకాలి లిగమెంట్లశస్త్రచికిత్స విజయవంతం అయింది. ప్రస్తుతం ఆతడు వైద్యులపరిశీలనలో ఉంచారు. తదుపరిగా ఏంచేయాలో పునరావాసానికి ఎప్పుడుపంపించాలో డాక్టర్ దిన్‌షా పారీధవాలా నేతృత్వంలోని వైద్యబృందం చెపుతుంది.

# వాణిజ్యం

## రూ.1500 కోట్ల హీరో విస్తరణ ప్రణాళిక

**ముంబై, జనవరి 7:** ఆటో కాంపోనెంట్స్ విభాగమైన హీరో మోటార్స్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అవసరమైన కాంపోనెంట్ల తయారీలో తన ఉనికిని విస్తరించాలని ప్లాన్ చేసింది. రానున్న మూడేళ్ల విస్తరణ ప్రణాళిక కోసం రూ.1,500 కోట్లను పెట్టుబడిగా పెట్టాలని యోచిస్తోంది. కంపెనీ ఇటీవలే ప్రైవేట్ ఈక్విటీ సంస్థ జిఐఎఫ్ కేపిటల్ పార్టనర్స్, దాని పరిమిత భాగస్వాముల నుంచి 10 శాతం ఈక్విటీ వాటాలను కేటాయించి మూలధనాన్ని సేకరించింది. ఇందుకోసం ఇండియా, థాయ్‌లాండ్‌లో కొత్త సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు సేకరించిన డబ్బును వినియోగించనుంది. ఈ ప్లాంట్లలో హై-ఎండ్ కార్ల కోసం ఫోర్జింగ్ సౌకర్యం, డిస్క్ బ్రేకల తయారీ ప్లాంట్, థాయ్‌లాండ్‌లో బిఎండబ్ల్యూ కోసం గేర్‌బాక్స్‌లను రోల్-అవుట్ చేయడానికి కొత్త సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రానిక్ వాహన రంగం కోసం ప్రత్యేకంగా కంపెనీ తన ఆర్అండ్‌డి సామర్థ్యాలను పెంచుకోవాలని కూడా యోచిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వినియోగించే గేర్‌బాక్స్‌ల మార్కెట్ యేడాదికి రెండు బిలియన్ డాలర్లుగా ఉంటుందని హెచ్ఎంసి చైర్మన్ పంకజ్ ముంజాల్ అంచనా వేశారు. కంపెనీ ఇప్పటికే బిఎం డబ్ల్యూ, ఎంసిలారెన్, ఎఎంజి వంటి ప్రధాన వాహన తయారీదారులకు గేర్‌బాక్స్‌లను సరఫరా చేయడం ప్రారంభించింది. ముఖ్యంగా పశ్చిమ ఐరోపా, ఉత్తరఅమెరికాలో ఇవి కాంపోనెంట్‌ల కోసం బలమైన డిమాండ్ అందిపుచ్చుకోవాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది. హెచ్ఎంసి గ్రూప్‌దాదాపు 60శాతం ఆదాయాన్ని ఈవీ విడిభాగాల నుంచి మిడ్-టర్మ్‌లో పొందాలని భావిస్తోంది. గ్రూప్ టర్నోవర్ మూడేళ్లలో రూ.5,500 కోట్ల నుంచి రెట్టింపుఅవుతుందని అంచనా. ఉత్పత్తి ఇంజినీరింగ్, ప్రాసెస్ ఇంజినీరింగ్‌లో సామర్థ్యాలను పొందడం ద్వారా కంపెనీ తన గేర్స్ అండ్ ట్రాన్స్‌మిషన్ వ్యాపారాన్ని ఎలక్ట్రిక్ వాహనాల వైపు చురుకుగా మారుస్తోంది.





## బెంగళూరులో శంకర్ మిశ్రా అరెస్ట్

**ముంబై, జనవరి 7:** ఎయిరిండియా విమానంలో వృద్ధ మహిళా ప్రయాణి కురాలిపై మూత్ర విసర్జన చేసిన ఘటన కేసులో శంకర్ మిశ్రాను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. బాధిత మహిళ ఫిర్యాదుతో కేసు విచారణ చేపట్టేందుకు బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ అధికారులు మిశ్రాను లుక్ అవుట్ నోటీసులు జారీచేసిన విషయం విదితమే. దీంతో రంగంలోకి దిగిన ఢిల్లీపోలీసులు అతని కోసం దేశవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే లుక్‌అవుట్ నోటీసులతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న మిశ్రా బెంగళూరులో ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు గురించారు. ప్రత్యేక బృందాల సాయంతో బెంగళూరుకు చెందిన ఓ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దేశ రాజధానికి తరలించారు. లుక్ అవుట్ నోటీసులతో బెంగళూరులో తలదాచుకున్న శంకర్ మిశ్రా పోలీసులకు దొరక్కుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. క్రెడిట్ కార్డులను వినియోగించుకున్నాడు. అయితే తన స్నేహితులతో కమ్యూనికేట్ అయ్యేందుకు సోషల్ మీడియాను వినియోగించడంతో అతనిఆచూకీ ఈజీగాలభ్యమైంది.సోషల్ మీడియా అకౌంట్స్ ఐపిఏ అడ్రస్‌లను ట్రేస్‌చేసిన పోలీసులు మిశ్రాను అరెస్ట్ చేశారు.



## కెనరా బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, జనవరి 7:** ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు కస్టమర్లకు ఝలక్ ఇచ్చింది. రుణ రేట్లు పెంచుతున్నట్లు వెల్లడించింది. దీంతో బ్యాంకు నుంచి లోన్ తీసుకున్న వారిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నెలవారీ లోన్ ఈఎంఐ పెరగనుంది. అలాగే కొత్తగా లోన్ తీసుకోవాలని అనుకునే వారికి అధిక రుణ రేట్లు చెల్లించుకోవాల్సి వస్తుంది. కెనరా బ్యాంకు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్) 15 నుంచి 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ రుణ రేట్ల పెంపు నిర్ణయం జనవరి 7 నుంచి అమల్లోకి వచ్చింది. రేట్ల పెంపు తర్వాత చూస్తే, ఓవర్ నైట్, నెల రోజుల ఎంసిఎల్ఆర్ రేటు 7.5శాతంగా ఉంది. మూడు నెలల ఎంసిఎల్ఆర్ 7.85శాతంగా ఉంది. ఆరు నెలల ఎంసిఎల్ఆర్ అయితే 8.2శాతంగా ఉంది. ఇక యేడాది ఎంసిఎల్ఆర్ 8.36శాతానికి చేరింది. ఈ కొత్త రేట్లు కొత్తగా తీసుకునే రుణాలకు వర్తిస్తాయని బ్యాంకు తెలిపింది. అలాగే రెన్యూవల్, రీసెట్ డేట్ తర్వాత కూడా ఈ కొత్త రుణ రేట్లు అమల్లోకి వస్తాయని పేర్కొంది. మళ్లీ బ్యాంకు తదుపరి సమీక్ష జరిపేంత వరకు ఈ రుణరేట్లే అమల్లో ఉంటాయని కెనరా బ్యాంకు వెల్లడించింది. బ్యాంకులు సాధారణంగా యేడాది ఎంసిఎల్ఆర్ రేటును రుణాలకు ప్రామాణికంగా తీసుకుంటాయి. రేటును రిస్క్ ప్రీమియం, మార్జిన్ వంటివి కలుపుకొని రుణ రేట్లను నిర్ణయిస్తాయి.




## వన్నె తగ్గుతున్న బులియన్ మార్కెట్

**ముంబై, జనవరి 7:** భారత దేశంలో ఏ చిన్న సందర్భమైన బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడానికి మక్కువ చూపిస్తారు. ఎంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేస్తే అంత గొప్ప అని ఫీల్ అయ్యే వాళ్లు కూడా ఉన్నారు. పసిడి ప్రియులు ప్రస్తుతం పెరుగుతున్న బంగారం ధరలతో కాసింత నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. అయితే కొద్దిరోజులుగా వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు శనివారం కాస్త శాంతించాయి. 22 క్యారెట్ల బంగారం ధర శనివారం రూ.400, 24 క్యారెట్ల బంగారంపై రూ.430 తగ్గింది. హైదరాబాద్‌లో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.50,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,680గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.50,900గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.5,530గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.50,900, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.50,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.51,900, 24 క్యారెట్లు రూ.56,620గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.55,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.50,950గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,580గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర 50,900 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 55,530 రూపాయలుగా నమోదైంది. అదే విధంగా వెండి కూడా శనివారం రూ.1000 తగ్గింది. కొత్త ధరలతో ప్రస్తుతం కిలో వెండి హైదరాబాద్‌లో 73,500 రూపాయలుగా నమోదైంది. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, కేరళ, బెంగళూరు తదితర నగరాల్లోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో కిలో వెండి 71వేల రూపాయలుగా నమోదైంది.



## ఫిన్‌టెక్ 'యాంట్'కు దూరం అవుతున్న జాక్‌మా



**చైనా, జనవరి 7:** బిలియనీర్ జాక్ మా ఇకపై చైనీస్ ఫిన్‌టెక్ దిగ్గజం యాంట్‌ను నియంత్రించలేరు. ఆయన తన ఓటింగ్ హక్కులను వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రూప్ శనివారం తెలిపింది. 2020 చివరలో యాంట్ 37 బిలియన్ల ఐపిఒని తీసుకురావడానికి ఇష్టపడలేదు. 'జాక్ మా స్థాపించిన యాంట్ నుంచి జాక్ మా నిష్క్రమణ, పెద్ద ప్రైవేట్ పెట్టుబడిదారుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. చైనా నాయకత్వం దృఢ సంకల్పాన్ని చూపిస్తుంది. ఈ ధోరణి చైనీస్ ఆర్థిక వ్యవస్థ అత్యంత ఉత్పాదక భాగాల కోతను కొనసాగిస్తుంది' అని ఓరియంట్ కేపిటల్ రీసెర్చ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆండ్రీ కొల్లియ్ తెలిపారు. యాంట్ ఆర్థిక వ్యవస్థకు తక్కువ ప్రమాదం కలిగించిందన్నారు. ఆర్థిక వృద్ధికి ప్రధాన డ్రైవర్లలో ఒకటైన చిన్న వ్యాపారాల కోసం రుణాలను ఏర్పాటు చేయడంలో ప్రభావవంతంగా ఉందని అన్నారు. అతను ఇకపై నియంత్రణలో ఉన్న వాటాదారు కానట్లయితే ఐపిఒకి మార్గం సుగమం చేస్తుంది అని బీజింగ్‌లోని ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ సంస్థ బిడిఎ ఛైర్మన్ డంకన్ క్లార్క్ అన్నారు.

## మైక్రోఫైనాన్స్‌పైనే ప్రధాన దృష్టి: అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, జనవరి 7:** వీధి వ్యాపారుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తీసుకొచ్చిన 'సూక్ష్మ రుణ పథకం'పై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించినట్లు కేంద్ర ఐటి, టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రధానంగా 2023లో వీధి వ్యాపారులకు డిజిటల్ టెక్నాలజీ ద్వారా రూ.3000-5000 మధ్య సూక్ష్మ రుణాలను అందించడంపై ప్రణాళిక ఉన్నట్లు ఆయన అన్నారు. డిజిటల్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, దేశంలోని ప్రతి పౌరుడిని డిజిటల్‌గా కనెక్ట్ చేయడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 4జి, 5జి సేవలను తీసుకు రావడానికి ప్రభుత్వం సుమారు 52వేల కోట్ల రూపాయలను కేటాయించిందని అన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ చిప్‌ల కొరత కొంత మేరకు తగ్గినప్పటికీ భవిష్యత్తు అవసరాలు, ఎగుమతుల దృష్ట్యా త్వరలో దేశంలో ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పిఎం స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి పథకం జూన్ 2020లో మైక్రో-క్రెడిట్ సదుపాయంగా ప్రారంభించారు. కరోనా మహమ్మారి కాలంలో వీధి వ్యాపారులకు ఏర్పడిన నష్టాలను పూడ్చడానికి వారికి ప్రోత్సాహకాలను అందించే లక్ష్యంగా ఇది ఏర్పడింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.